
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

29-2-80
75 పైసలు





మీరెంతో శ్రమపడి ముందుకు వచ్చారు. ఇప్పుడు మీకిది కావాలి.




జీవితంలో మీరు ఎంతో శ్రమపడి ప్రగతిని సాధించారు. ముందుకు వచ్చారు. మీరు ప్రత్యేకమైనది ఏదో ఒకదాన్ని అందుకుతీరాలి. ఒక మేలైన దానిని అందుకుతీరాలి.

అదే కొత్త బిఎస్ఎ డిలక్స్ సైకిల్. రోడ్డుయొక్క స్థితిగతులు ఎలా ఉన్నా సరే మేలైన తీరులో నడిచే సైకిల్. రోజంతా శ్రమపడి పనిచేసిన తర్వాత హాయిగా తొక్కుతూ ఇంటికి చేరడానికి సైకిల్.

హెర్క్యులిస్‌ను తయారుచేసేవారు సమర్పిస్తున్న కొత్త బిఎస్ఎ డిలక్స్ సైకిల్. కొత్త బిఎస్ఎ డిలక్స్ సైకిల్ అరుగుదలను నిరోధించేది, ఆకుపచ్చగా నిగనిగలాడేది. క్రోమియమ్ ప్లేటెడ్ స్పోక్‌లతో, ఉచితంగా రూ. 50 విలువచేసే తోలు స్యాడిల్‌తో లభిస్తుంది. నాణ్యతకు పేరెన్నికగన్న టిఐ వారి గ్యారంటీతో. దీని ధర రూ. 495/– మాత్రమే. (స్థానిక పన్నులు అదనం.)

కొత్త బిఎస్ఎ డీలక్స్



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938–1972]
శుక్రవారం : 29–2–'80
సిద్ధార్థినామ సం. ఫాల్గుణ శు. చతుర్దశి
సంపుటము 73 : సంచిక 27
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

గుర్తుంచుకోండి—!

తల్లి పాలు అన్నిటికన్నా ఉత్తమం

ప్రకృతి యిచ్చే యీ వరానికి బదులుగా మరొకటి లేదు.
అందుకే, వీలైనంత వరకూ పాపకు మీ పాలే
యివ్వండి. అయితే, నిరాశచ్చే చనుబాలు గనక
సరిపోకపోతే, అమూల్‌స్ప్రే యివ్వడం మొదలెట్టండి.

మొదటి నుంచీ అమూల్‌స్ప్రే యివ్వండి—అన్నిటికన్న జనాదరణ పొందిన శిశు ఆహారం

అమూల్‌స్ప్రేకి దానికే కాగల ప్రత్యేకతలు :


- ఖచ్చితంగా సంతులితమైనది • విటమినులతో నిండినది
- సులభంగా జీర్ణమౌతుంది • సులభంగా కరుగుతుంది





అమూల్‌స్ప్రేతో అభివృద్ధి మొదలౌతుంది దానిని బాల్‌అమూల్ పరిపూర్ణం చేస్తుంది





3వ నెల నుంచీ

బాల్‌అమూల్ కూడా యివ్వండి అత్యంత పుష్టికరమైన, పాలతో కలిసిన సిరియల్ ఆహారం

3వ నెలనుంచీ, పాప ఎంత వేగంగా పెరుగుతాదంటే, పాప బరువు పుట్టినప్పటికన్నా రెట్టింపు అవుతుంది, మరి 3 ఏళ్ళ కల్లా పాప మెదడు 80% దాకా వృద్ధి చెందుతుంది. అందుకే కేవలం పాలు మాత్రం యిస్తే చాలదు. పాపకు ప్రోటీను, విటమినులు, ఖనిజ పదార్థాలూ ఎక్కువగా, అదీ బాగా సంతులితమైన రూపంలో అందాలి. అవి కేవలం బాల్‌అమూల్‌లో నే అన్నిటికన్న ఉత్తమమైన రూపంలో లభిస్తాయి.

బాల్‌అమూల్ మన దేశంలోని శిశువుల కోసం ప్రత్యేకంగా తయారైంది.

బాల్‌అమూల్, సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌వారి సహాయంతో—వెల్లూరు క్రిస్టియన్ మెడికల్ కాలేజివారిచే పరీక్షింపబడినది.

బాల్‌అమూల్‌లో మరింత పోషణ గల విలువ.

- ప్రాంరు చేయబడిన యితర మన ఆహారం, సిరియల్ ఆహారాల కంటె కనీసం 25% హెచ్చు ప్రోటీను.
- మరింత హెచ్చు కాల్షియం, విటమిన్ ఎ మరియు సి.
- కొవ్వు పదార్థాలు, ఇనుము, మరియు విటమిన్ బి కాంప్లెక్స్‌తో యిది పటిష్టం చేయబడినది.
- ముందుగానే పాలతో వండబడినది, తేలికగా అరుగుతుంది, రుచిగలది. • పప్పు, పండ్ల గుజ్జు, పుడ్డింగ్ మొదలైన వాటితో సులభంగా కలుస్తుంది.

బాల్‌అమూల్‌తో మీరిచ్చే డబ్బుకు రెట్టింపు విలువ అందుతుంది.

ASP-AB-5/79

చిత్రం: సమాచారం గల అమూల్ బేబీ బుక్ మరియు బాల్ అమూల్ గ్రోత్ రికార్డ్ బుక్‌లెట్ ఇంగ్లీషులోనూ, అమూల్ బేబీ బుక్ హిందీ, తమిళం, తెలుగు మరియు మలయాళంలో కూడా దొరుకుతుంది. వాటి కోసం పోస్టు బాక్స్ నం. 10124, బొంబాయి 400 001 కి, మీ పూర్తి చిరునామాతో బాటు రూ. 1.00 పోస్టేజి స్టాంపులను పంపండి.

విక్రయదారులు : గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్, ఆనంద్.

"జై మాలినిని చూడలేకపోతున్నాం"

1—2—80 తేది ఆంధ్ర పత్రిక మాధురి ముఖ చిత్రముతో చూడముచ్చటగా ఉన్నది. కేవలం ఫొటో కోసము పైట చెంగు విడిచి పెట్టినట్టుగా ఉన్నది. కార్టూన్స్, కథలు బాగున్నవి. "సినిమా విశేషాలు"లో చాలా ఫొటోలతో చాలా విషయాలు తెలియజేస్తున్నందులకుమేమెంతో ఆనందిస్తున్నాము.

కాని జయమాలినిలాంటి అర్ధనగ్న ఫొటోలు చూడలేకపోతున్నాము. సౌదీ అరేబియాలో ఉన్నట్టి "సెన్సార్ వాళ్లు" ఆ చిత్రాలకి నల్లటి రంగు పూస్తారు. హీరో, హీరోయిన్ ముద్దులు పెట్టుకుంటున్నట్టు ఉంటే కూడా దానికి అంతా రంగు పూస్తారు. ఏ మాత్రము సెక్సీగా కన్పించినా అన్నిటికి ముఖచిత్రములతో సహా రంగు పూస్తారు. అయినా తెలుగువారం తెలుగు చదవాలిగాన అలాగే తప్పకుండా తీసుకుంటాము.

ఋంగజాన్ విక్టర్, సి. ఎస్. రావ్, పి. ఎస్. స్వామి, జి. ఎన్. సెట్టి బృందం [సౌదీ అరేబియా]


సీ రి య ల్

25—1—80 నాటి ఆంధ్ర సచిత్ర వార పత్రిక ముఖ చిత్రం చాలా ఆకర్షణీయంగా ఉంది. దిగిరాని స్వర్గాలు, స్వయంవరం సీరియల్స్ పత్రికకే హైలైట్. ఇకపోతే మూడు కథలు చాలా చక్కగా ఉన్నాయి. కార్టూన్స్, సినిమా విశేషాలు బాగున్నాయి.

కామేశ్వరి లలిత [అంబవరము]

• • •

మన ఆంధ్ర సచిత్ర వారపత్రిక స్టాండర్డ్ మొదటికన్నా చాలా బాగుంది. అన్ని శీర్షికలు ఆకర్షణీయంగా ఉన్నాయి. ప్రస్తుతం నడుస్తున్న రెండు సీరియల్స్, 'స్వయంవరం', 'దిగిరాని స్వర్గాలు' మలుపులు తిరుగుతూ, ముందు యేమి జరుగుతుందోనన్న ఆతృతను పెంచుతూ సాగిపోతు



న్నాయి. ధర్మపథంవలన తెలియని విషయాలు చాలా చదవగల్గుతున్నాము. ఫాలాక్షుని డైరీలో సాలెంలో జరిగేవిషయాలు ఎక్కువగాఉంటున్నాయి. 1.2.80 పత్రికలో పడిన 'ఖాళీ కుర్చీ' కథ చాల బాగుంది.

భానురేఖ [బృందావనం, ఉ. ప్ర]

* * *

'స్వయంవరం' శీర్షిక సీరియల్ చాలా రసవత్తరంగాను, ఉత్సాహకరంగాను సాగుతుందని చెప్పటం అతిశయోక్తి కానేరదు.

కాని8—2—80నాటి 8వసీరియల్‌లో[పాత్ర] అన్నపూర్ణమ్మ సంధ్య [పాత్ర]తో తన కుమారుని వివాహ విషయం మాట్లాడే సందర్భాన ఇలా ఉన్నది. "ఏ కిరస్తానిదాన్నో, ఏ తురకదాన్నో కొంప మీదికి తెచ్చి పరువు తీస్తాడేమోనని భయంగా ఉంది." అన్న ఈ వాక్యాలలో అర్థం యదార్థంగానే ఉంది. కాని డైరెక్టుగా వ్రేలుచూపినట్లు 'కిరస్తాన్, తురక' అనే పద ప్రయోగం ఏమీ బాగాలేదు.

గగన్ [ఖమ్మం]

క థ లు

1.2.80 వ తేదీనాటి మా అభిమాన పత్రికలో ప్రచురించిన మా అభిమాన నటి మాధురి ముఖ చిత్రం చాల బాగుంది. ఈవారం రెండేకథలు ప్రచరించారు. కార్టూన్లు కూడ ఎక్కువ ప్రచురించండి. ఈ సంచికలో ప్రచురించబడిన కథలన్నీ బాగున్నవి. ప్రశ్నావళి మరియు కార్టూన్లు కూడ బాగున్నవి. ఈవారం కొత్త నెత్తురున్న మంత్రి వర్గంతో ఇందిరమ్మ కొత్త పరిపాలన ఆరంభం గురించి తెలియపరిచినందున మీకు ధన్యవాదాలు.

వెంకుమహంతి రజేష్‌పట్నాయక్ [భీమారావుపేట]

• • •

నటి మాధురి ముఖచిత్రంతో వెలువడిన1.2.80 నాటి ఆంధ్రపత్రిక ముగ్ధ మనోహరంగా ఉంది. ఈ వారం ప్రచురించిన కథలలో యజ్ఞాని విరహం కథ చదివి చాలా ఆనందించాను. ఈ కథే నా చేత మళ్లీ మళ్లీ చదివించేలా చేసింది. జీవితంలో మరచిపోలేని మధురానుభూతులను కల్గిస్తూ వూహించని మలుపులతో సాగిపోతున్న స్వయంవరం సీరియల్ గురించి ఏమని వర్ణించను. ఎదనిండ మధురాన్ని నింపి మరువలేని కొత్త అభిరుచులను కల్గిస్తుంది. కందిగట్ల ప్రభాకర్ [జనగామ]

• • •

8—2—80నాటి ఆంధ్రసచిత్ర వారపత్రిక 'అందాలరాశి రతి' ముఖచిత్రం చాల బాగుంది. కథలు చిన్నవే అయినా చాల బాగున్నవి. 'ఆంధ్రా పెసరట్' కడుపుబ్బ నవ్వించింది. 'ఆంతర్యం' కథ సుపర్బ్. స్త్రీల మనస్తత్వానికి ఒక చక్కని రూప కల్పన.

ఎస్. ఇందుముఖి [సోమందేపల్లి]

• • •

8—2—80వ తేదీన రతి ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఆకర్షణీయంగా ఉంది. ఈ వారం కథల్లో ఆంధ్రా పెసరట్ కథ చాల బాగుంది. స్వయంవరం సీరియల్ చాలా ఇంటరెస్ట్‌గా ఉంది. ఈ వారం కార్టూన్స్ మమ్మల్ని బాగా నవ్వించాయి. కార్టూన్‌ల సంఖ్య ఇంకాస్త పెంచాలని మనవి. ఈ వారం రామలక్ష్మిగారి ప్రశ్నావళి లేనందువల్ల కొద్దిగా నిరాశచెందాము. డాక్టరు గారి సలహాలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి.

డి. చంద్రశేఖర్‌దేశాయ్ [అ దో ని]

• • •

1—2—80 పత్రికలో యజ్ఞాని విరహం కథ పట్టి అసందర్భపు అసహజ కథ. లండన్ నగర వర్ణన కోసం కల్పించిన కథలా ఉంది గాని ఏమాత్రం సహజంగాలేదు.

చామర్తి అనూరాధ. [కాకినాడ]

• • •


ఈవారం [15—2—80] ప్రచురించిన నటి శోభ ముఖచిత్రము ఏమీ బాగాలేదు. స్వయంవరం సీరియల్ చాలా బాగుంది. అద్దములేని మనుషులు కథ చాలా బాగుంది.


జి. ఎస్. ఖాదర్‌బేగం [గుంతకల్]


వ్యా సా లు

శోభ ముఖచిత్రంతో వెలువడిన పత్రికలో గ్రహణం పట్టినా సూర్యుడు సూర్యుడే! ఫొటోతో కూడిన చిన్న వ్యాసం బాగుంది. పత్రిక కథల సంఖ్య పెంచితే బాగుంటుంది.

మాదల శివరామప్రసాద్, హనుమంతరావు, రవి [విద్యానగర్, పొన్నూరు]







ఫాల్గుని డైరి

మోచెయ్యి బలి!

శివకాశికి చెందిన జోసవ్ అనే అన్నా డి. ఎం. కె. పార్టీకి చెందిన ఆయన వూళ్ళో తమ పార్టీ అభ్యర్థి నెగ్గితే మేరీమాతకు తన చెయ్యి కానుకగా ఇస్తానని మొక్కుకున్నాడట. ఆతని ప్రార్థన ప్రకారం ఆ వూళ్లో అన్నా డి. ఎం. కె. వ్యక్తి గెలిచేసరికి జోసవ్ తనమొక్కు తీర్చుకోడానికి చర్చికి వెళ్ళి కత్తితో ఎడమ చెయ్యి మణికట్టు వరకూ నరికేసుకుని, పోలీస్టేషనుకు వెళ్ళి విషయం చెప్పి స్పృహతప్పి పడిపోయాడట.

బల్లికి తాంబూలం మనిషి!

మనిషిని చప్పరించేసే భయంకరమయిన బల్లి గొయ్‌నాకు చెందిన దక్షిణ పాపువా ప్రాంతాలలో ఉన్నదని బ్రిటిష్ దళానికి చెంది జాన్ బ్లాష్ ఫోర్బ్స్నెల్ అన్నారట. ఈ బల్లి 18 అడుగుల పొడవు ఉంటుందట. ఈ బల్లిని ఆ ప్రదేశపు జనులు డ్రాగన్ అంటారనీ, కానీ ఇది బల్లి ఆకారంలోనే ఉంటుందని, బల్లివలెనే నాలుక జాపి ఆహారాన్ని టక్కున లాక్కుంటుందనీ ఆయనన్నారట. ఇంతేగాక ఆ ప్రదేశంలో తా నో కొత్త రకం పామును కూడా చూశానని ఆయ నన్నారట. ఆ పాముకు కళ్ళు లేవట. వంటిమీద వళ్లంతా చిన్న చిన్న కాయలున్నట్టుండటా పాముకు. ఈ పాము ఏ జాతిదో, దాని చరిత్ర ఏమిటో తామింకా చూడాల్సుంటుందన్నారటాయన.

మూఢనమ్మకానికి స్వస్తి!

తమిళనాడులోని ఒక వూర్లోని మల్లికార్జున స్వామి కోవెల లోపలకు ఆడవారు వెళ్ళరాదనీ, వెళితే వాళ్ళు రాళ్ళయిపోతారనీ నో నమ్మిక ఉందట. తెగించి ఏ ఆడ మనిషి ఈ గుడిలోకి ఇంతవరకు వెళ్ళలేదట. కర్ణాటక రాష్ట్రానికి చెందిన మైసూరులో కన్నడ లెక్చరరుగా పనిచేస్తున్న విజయ అనే ఆవిడ తనతోపాటు ధైర్యమయిన ఆడవారి నో డజనుమందిని పోగు చేసి తెగించి ఆ ఆలయంలోకి వెళ్ళి, శిలవకుండా తిరిగివచ్చేసిందిట. స్త్రీలకు ఆ గుడిలో ఇచ్చే సెకెండ్ గ్రేడ్ మర్యాదలకు, ఈ మూఢనమ్మకానికీ స్వస్తి చెప్పి తీర తానని, అన్నంతపనీ చేసిందటావిడ. ఈమాత్రానికింత ధైర్య మవసరంలేదు. మనిషి నిలువునా శిల అయి పోడాన్ని ఇంత పెరిగిన విజ్ఞాన జ్ఞానశాస్త్రమీనాడు సమ్మతించదు కదా!

అతను ఇతను కాడు!

ఉత్తంగరైకు చెందిన ఎళిమచ్చంపళ్ళి అనే వూళ్ళో చిన్నప్పగవుండరు భార్య రామక్క ఆదే వూరుకు చెందిన ఉండాన్ అనే అతనితో రహస్య ప్రేమాయణం పెట్టుకున్నదట. రాత్రి పూరు పూటు మణిగాక, చక్కని తినుబండారాలను చేసి, రామక్క అడవిలో ఒక చోట ప్రతి రాత్రీ తన ప్రియుణ్ణి అక్కడ కలుసుకుని అతనికా తినుబండారాలు పెట్టి, అతనితో గడిపి, నడురాత్రి ప్రాంతంలో తిరిగివస్తూండేదిట. మొన్న 26వ తేదీ రాత్రి ఆమె తన ప్రియుణ్ణి కలుసుకోడానికి వెళ్ళిన స్థలంలో ప్రియుని బదులు వేరే ఎవరో ఉన్నారట. ఆమె రాంగానే నోట్లో గుడ్డ కుక్కి చేతులు వెనక్కు విరిచికట్టి, ఆమె తెచ్చిన ఫలహారాలన్నీ ఆరగించి, ఆమెను బలాత్కరించి చక్కాపోయారట. తెల్లవారాక ఆ దారిపోయేవారు స్పృహతప్పి పడున్న రామక్కను చూసి, ఇల్లు చేర్చారట.

డజను మృదంగాలపై శివతాండవం!

హైదరాబాదు ఆకాశవాణి కేంద్రానికి చెందిన ఎల్లా వెంకట కోటేశ్వరరావు అనే ఆయన ఒకేసారి డజను మద్దెళ్ళు వాయించగలరట. పక్షుల, జంతువుల శబ్దాలను, అరుపులను యీాయన తన మృదంగం మీాద తెప్పించగలరట. మొన్నీ మధ్య శివతాండవం అనే వాద్యం డజను మద్దెళ్ళమీాదా వాయించి, శ్రోతలను సమ్మోహితులను చేసుకుని ఎనిమిది వేల రూపాయల బహుమతి పొందారట.

నగలకోసం దారుణ హత్య!

మద్రాసు కొత్వాల్ సావడి ప్రాంతంలో ఉన్న కమర్షియల్ టాక్సు ఆఫీసులో క్లర్కుగా పనిచేస్తున్న 33ఏళ్ల రామసుందరం భార్య 25 ఏళ్ళ వసంతి మొన్న 11వ తేదీన బహు దారుణంగా హత్య చేయబడినదట. మద్రాసు పట్టణప్పాకం అనే ప్రాంతంలోని ప్రభుత్వ క్వార్టర్సులో రామసుందరం ఎం. బ్లాకులో 20వ నెంబరు ఇంట్లో ఉంటున్నారట. ఇంటికి ఇద్దరూ చెరో తాళం చెవీ ఉంచుకొనేవారట. 11వ తేదీ ఆఫీసు నుంచి ఇంటికి వచ్చిన రామసుందరం ఇంటికి తాళం చూసి, తన భార్య ఏదయినా పనిమీద వెళ్ళి ఉండి ఉండవచ్చునుకొని, తన తాళం చెవితో తీసి, లోపలకు వెళ్ళేసరికి మంచం మీద భార్య శవం కనపడిందట. గుడ్డ కుక్కబడి ఉన్న ఆమె నోట్లోంచి రక్తం కారి ఉన్నదట. నైలాను తాడు మెడకు గట్టిగా కట్టబడి ఉన్నదట. చేతులు వెనక్కు విరిచి కట్టబడి ఉన్నాయట. ఆమె ఒంటి మీద నగలు మాయమయ్యాయట. ఎవరో దురాత్ములు నగలకోస మీా దారుణ హత్య చేసి ఉండాలని పోలీసు విశ్వసిస్తోందిట.

రాజ్ ప్రతిజ్ఞ!

శ్రీమతి గాంధి ప్రభుత్వం ఆరు, లేక తొమ్మిది నెలల కన్నా నిలువదనీ, మళ్ళీ ఎన్నికలు వస్తాయనీ తన అంతరాత్మ ఘోషిస్తోందనీ, కనుక తాను ఆమెను గద్దెమీాంచి దింపేవరకూ మళ్ళీ గడ్డంగీసుకునేది లేదని రాయబెరిలీ రాజనారాయన్ సంగమం [పవిత్ర గంగానదీ సంగమం] వద్ద తనంటే మోజూ, మక్కువపడే వారిముందు ప్రతిజ్ఞ చేశారట.

ఆవలిస్తే నష్టపరిహారం!

ఆస్ట్రేలియాకు చెందిన మెల్‌బోర్న్‌లో నో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న పనివార్లలో ఒక పనివాడు పెద్దావలించాడట. దాంతో అతని మెడ నరం పట్టి, తల తిప్ప వీల్లేక ఆసుపత్రిపాలయ్యాడట కొన్నాళ్ళు. తాను పనిచేస్తుండగా ఆవులింత వచ్చి ఇంత అవస్థలపాలయినందువల్ల కంపెనీ సొంతదారుడే బాధ్యుడని అతని వద్ద నష్టపరిహారాన్ని టకాయించి వసూలు చేశాడట.

సీ రి య ల్

దిగిరాని స్వర్గాలు

ఆకెళ్ళ వెంకట సూర్యనారాయణ * కెవిఎస్వీ

15

(గత సంచిక తరువాయి)

రామయ్యగారు రోజురోజుకీ కోలుకుంటున్నారు. రాత్రింబవళ్లూ ఆయన ఆరోగ్యం గురించిన ఆలోచనలతో అనుభవించిన అవిశ్రాంతి మెల్లమెల్లగా సడలిపోయింది రాధలో.

అండదండగా ఉండి ఎప్పటికప్పుడు ఆదుకుంటూ ఉన్న మూర్తి పట్ల ఎంతో కృతజ్ఞతా భావం ఉంది ఆమె మనసులో.

ఆ కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేయటం ఎలాగో మాత్రం తోచలేదామెకు.

రామయ్యగారిని హాస్పిటల్ నుంచి డిశ్చార్జి చేసేరోజున—డాక్టర్‌తో- పేషంటు గురించి తీసుకోవలసిన జాగ్రత్తలూ వాడవలసిన మందులూ వగైరా మాట్లాడుతున్నాడు మూర్తి.

రాధను వెదుక్కుంటూ సైకియాట్రీ వార్డులోకొచ్చింది గీత. ఆమెను హఠాత్తుగా చూసిన రాధ ఎంతో ఆశ్చర్యపోయింది.

"ఏ పార్కులోనో కలుసుకుని మాట్లాడుకోవలసింది- ఇక్కడ చెప్తున్నానే రాధా నీకు శుభవార్త- అన్నట్టు మీ నాన్నగారికెలా ఉంది?"

"పూర్తిగా కోలుకున్నారు. సాయంత్రం డిశ్చార్జి చేస్తున్నారు. శుభవార్త అన్నావేమిటి? అరె, అదేమిటోయ్ కొత్తసిగ్గు."

"పెళ్ళి."

"నీకే!"

"కోటీశ్వరయ్యగారి కొడుకు ప్రతాప్ గారి పెళ్ళి."

"ఎవరితో?"

"మీ ఫ్రెండ్ గీతతో."

"హౌ! రియల్లీ! వాట్ ఎ ప్లెజంట్ సర్‌ప్రయిజ్! మొత్తానికి అసాధ్యురాలివే గీతా మొత్తానికి సాధించావ్."

"నీకో నిజం చెప్పనా? ఆయనే నన్ను సాధించారు."

"రియలీ! దటీజ్ వండర్‌ఫుల్. నీలాంటి అందమైన అమ్మాయికి, అంతకన్నా కావలసిందేముంది. విష్ యు ఎ వెరీ బ్యూటిఫుల్ అండ్ లాంగ్ అండ్ హాపీ అండ్ ప్రోస్పరస్ మారీడ్ లైఫ్."

"థేంక్యూ! కాని అంతటితో సరిపెట్టకు. ఇప్పటికి సరిగా నాలుగు రోజులకి మ్యారేజ్. శుక్రవారం ఇరవై ఏడో తారీఖు. ఇదిగో ఇన్విటేషన్. ముందురోజు రాత్రే వచ్చి కంపెనీ ఇవ్వాలి."

"ఆ తర్వాతిరోజు రాత్రినుంచి ఎలాగూ మా కంపెనీ అవసరముండదు కదూ?"

"చాలా మాట్లాడుకోవాలనుందే రాధా- అయినా టైములేదు. ఇంకా కుసుమను కూడా పిలవలేదు. వెళ్ళిరానా మరి."

"నీతో రావాలనే ఉందిగాని- ఇక్కడ నాన్నతో ఉండాలి- భోజనం వేళయింది కూడాను."

"మీ నాన్నగార్ని చూడనేలేదే నేనూ."

పడకమీదే ఉన్న రామయ్యను కూడా కలిసి పెళ్ళికి పిలిచింది గీత.

గీత వెళ్ళిపోయాక ఏదో ఒంటరితనం లాంటి ఫీలింగు కలిగింది రాధకి.

నిట్టూర్పు విడిచి తండ్రి దగ్గరికి నడిచింది మళ్ళీ.

వస్తానని చెప్పిందేగాని, గీత పెళ్ళికి వెళ్ళగలనో లేదో అని సందేహంగానే ఉంది రాధకి.

ఇంటికి తండ్రిని తీసుకొచ్చేక, మరి ఇల్లు కదలటానికి వీలులేకపోతోంది.

రోజూ సాయంత్రం వచ్చి పరామర్శించి, అవసరమైన సాయం చేసి వెడుతున్నాడు మూర్తి.

"గీత గారి పెళ్ళి రేపు ఉదయం అనుకుంటాను- మీరు వెళ్ళటంలేదా?" అన్నాడు మూర్తి.

"వెళ్ళాలనే ఉంది — కాని — నాన్ననిలా వదిలేసి ఎలా? వెళ్తే- మధ్యాహ్నమైనా అవుతుంది తిరిగి రావటానికి. అసలది నన్ను ఇవాళ రాత్రికే రమ్మంది."

"పోనీ — వెళ్ళిరండి రేపుదయమైనా— అంత దగ్గరివాళ్ళు అంత ఆత్మీయంగా పిలిచినప్పుడు వెళ్ళకుంటే బాగుండదు- రేపు ఉదయం నుంచి మధ్యాహ్నం దాకా, మీనాన్నగారిని నేను చూసుకుంటాను."

"ఇప్పటికే మీకు చాలా శ్రమ ఇచ్చాను."

"అలాగేం అనుకోకండి- నేను ప్రాక్టికల్ మైండెడ్ మనిషినే. అయినా స్నేహాలకూ, అంతరంగికాలకూ తప్పనిసరిగా చోటుండాలి. లేకుంటే జీవితానికి సార్థకత ఏముంది?"

"థేంక్యూ. అయితే, రేపుదయం వినిమిదిన్నరకి నేను గీత పెళ్ళికి వెళ్తున్నాను."

కోటీశ్వరయ్యగారి హోదాకూ పరపతికీ తగినట్టుగానే ధూమధాముగా జరిగాయి పెళ్ళి ఏర్పాటన్నీ.

ఊళ్ళోని డబ్బూ, డాబూ, దర్పమూ, సోఫిస్టికేషనూ అంతా తరలి పెళ్ళి పందిట్లోకి వచ్చేసినట్టుంది ఆ ఉదయం.

జరిగినకథ-6 : రాధ, కుసుమ, గీత, ప్రాణ స్నేహితులు. రాధతండ్రి రామయ్య కూతురు పెండ్లి చేయలేని స్థితిలో వుంటాడు. కుసుమ సంపన్నురాలయినా తాను ఒక మనసున్న, సామాన్యమైన మనిషిని చేసుకుంటాననంటుంది. గీత ఒక లక్షాధికారిని చేసుకోవాలనుకుంటుంది. సహాయం చేసే స్థితిలో వున్నా, చేయలేనని ఉత్తరం వ్రాస్తాడు రాధ అన్న రామం. బలవంతం చేయబోయిన గీత అన్న బాబ్జి బారి నుండి బయట పడుతుంది రాధ. గీతను ప్రేమిస్తున్నానని ఆమె వెంట పడుతుంటాడు ప్రతాప్. రాధ పెండ్లి ఆగిపోతుంది. ప్రతాప్ తల్లిదండ్రులు కుసుమను చూసుకోవటానికివస్తున్నారని చెప్తాడు లక్ష్మీపతి. ప్రతాప్‌తో గీత పెళ్ళి నిశ్చయమవుతుంది. రామారావును పెళ్ళి చేసుకొంటానని తన తండ్రితో చెబుతుంది కుసుమ. చావు బ్రతుకుల మధ్య వున్న రామయ్యను ఆదుకొంటాడు మూర్తి.



రాధను చూడగానే గోముగానూ, విషాదంగానూ ముఖం పెట్టింది గీత—

"ఇప్పుడా రాధా రావటం?"

"సారీ గీతా. పరిస్థితి తెలుసుగా. అన్నట్టు కుసుమ రాలేదా?"

"వస్నడుగుతావా? బాగుంది."

మాటల్లోనే వచ్చింది కుసుమ కూడా. రాజుమీద అలిగి ఇటీవలే రాజీకి వచ్చిన రాజకుమారి ఎలా వుంటుందో అలాగేవుంది కుసుమ.

"సారీ గీతా! లేటైపోయాను."

"పోనీ, లేటుగా అయినా వచ్చావు."

"విష్ యు ఏ వెరీ మెర్రీ హాపీ బ్యూటిఫుల్ అండ్ మార్వెలెస్ మారీడ్ లైఫ్" అంటూ అప్పుడే డ్రైవర్ తెచ్చి అందించిన పెద్ద ప్యాకెట్టు గీత చేతుల్లో పెట్టింది కుసుమ.

"విప్పి చూడొచ్చా."

"విప్పటం, చూడటం రాత్రికే."

"నాటీ."

హడావుడిగా వచ్చి కూతురుతో అసంబద్ధంగా ఏదో మాట్లాడి అంత హడావిడిగానూ వెళ్ళిపోయాడు రంగారావు.

తల్లి సుందరమ్మ, కూతురు అదృష్టానికి మురిసిపోతూ పెళ్ళి ఏర్పాట్లతో సతమతమౌతూ ఉంది.

పెళ్ళి పందిట్లో ఆహూతులు అప్పుడప్పుడూ వాచీలు చూసుకుంటూ ఉండగానే కళ్యాణ ఘడియ తోసుకొచ్చేసింది.

కుసుమా, రాధా పడిపించుకుని తీసుకురాగా వెళ్ళి పీటలమీద కూచుంది గీత.

"మంచి సెలక్షనే రాధా. గీత లక్కీ గర్ల్" అంటూ రాధ చెవిలో గొణిగింది కుసుమ.

పురోహితుడు తొందర పడుతూ వధూవరులచేత లిక్కర్సుయిజాల్లాంటి 'విధు'లు చేయించాడు. పెద్దలు తలలూపారు. ఫ్లాష్ బల్బులు మెరుపుల్లా మెరిశాయి. మంగళ వాయిద్యాల హోరులో అక్షింతల వానల్లో గీత మెడలో మంగళసూత్రం ముడి వేశాడు ప్రతాప్...

టిఫినూ కాఫీ యెక్కువబడిగా అయిందంటే అయిందనిపించి ఇంటికి వెళ్లాలంటూ బైలుదేరింది కుసుమ.

"అప్పుడేనా?" అంది రాధ.

"వెళ్లాలే—పనుంది" అంది కుసుమ.

"చెప్తాలే" అంది కుసుమ సన్నగ నవ్వుతూ.

"అయితే నేనూ వచ్చేస్తున్నా, నాన్నగారు ఎలా ఉన్నారో."

"గీత చెప్పింది...సారీ—నేను హాస్పిటల్‌కి రాలేకపోయాను."

అంతలో అటుగా వచ్చిన సుందరమ్మగారి దగ్గర ఇద్దరూ సెలవు తీసుకున్నారు.

"గీత పెళ్ళి శుభ సందర్భంలో నైనా నువ్వు మా కారెక్కకూడదూ?"

"కూడదు—నీకు రౌండెబవుట్ అవుతుంది. అదీగాక, ఇక్కణ్ణుంచి షార్ట్‌కట్ ఉందిగా—నడిచేవెళ్తాను. ఏమిటో విశేషమున్నావు. ఏమిటి?"

"ఇవాళ ఇంటికి ఇంపార్టెంట్ గెస్ట్స్ వస్తున్నారు."

"ఎవరో?"

"లక్ష్మణరావుగారు, విశాఖమంది."

"విశాఖ అంటే..."

"యు ఆర్ రైట్ ... రామారావుగారి ఫాదర్ గార్."

"దట్ మీన్స్."

"యువర్ డౌట్ ఈజ్ రైట్. పెళ్ళి మాటలు."

సంతోషంతో వెలిగింది రాధ ముఖం. "అయితే నువ్వూ తొందరలో తూతూ

అనిపిస్తోందన్నమాట. విష్ యు ఆల్ ది బెస్ట్."

"రియలీ థేంక్స్" కారెక్కుతూ అంది కుసుమ. "రేపో ఎల్లుండో కాస్త వీలు చేసుకు వొస్తా మీ యింటికి."

"వెడ్డింగ్‌తో."

"ఐథింక్ సో."

కార్లో మెత్తని సీటుకి చేరగిలబడుతూ 'ఈ రాధ పట్టి తిక్కమనిషి' అనుకుంది కుసుమ.

కారు దిగి ఇంట్లోకి వెళ్తూండగా ఎదురైంది మాణిక్యాంబ హాల్లోనే. "వచ్చావా రమ్మా? విశాఖ నుంచి ఆయన— డాడీ గదిలో ఇద్దరూ మాట్లాడుతున్నారు. ఏదో ఇంపార్టెంట్ మాటర్ట."

లక్ష్మణరావుతో డాడీ అప్పుడే అంత కాన్ఫిడెన్షియల్‌గా ఏం మాట్లాడతాడో అర్థం కాలేదు కుసుమకు.

"రమారావు మాత్రం నాకు దక్కాలి" అని కోరుకుంది, మేడమెట్లెక్కుతూ.

16

శోభనం రాత్రికి తనను ముస్తాబు చేసే వేళ స్నేహితురాళ్ళు కుసుమా, రాధా ఉండి ఉంటే ఎంతో బాగుండేది. వాళ్ళు లేని లోటు లోటుగానే ఉంది.

పెళ్ళిలో కూడా వాళ్ళు చాలా సేపు ఉండకుండా వెళ్ళిపోయారనీ, వేరే పనులు ఏవో ఉన్నాయని చెప్పారనీ, సుందరమ్మ చెప్పింది

అమ్మలక్కలూ, ముత్తయిదువులైన పెద్దలూ, బంధువర్గంలోని సమవయస్కులైన యువతులూ గీత అలంకరణ పూర్తి చేసి మెల్లగా నడిపించుకుంటూ వెళ్ళారు శోభనం గదికి.

గీత మనస్సు పరిపరి విధాల తొందరలతో స్పష్టాస్పష్టమైన ఊహల దొంతరలతో పరిమళించి పోతోంది.

నవ్వుల్ని నేపథ్యంలోకి నెట్టేస్తూ తలుపులు మూతబడి అవతల గడియపడేసరికి ఇవతల గీత గుండె గుబగుబలాడింది.

"ఊహూ!..." అన్న సన్నటి నవ్వూ, ఆ తర్వాత "రా గీతా!" అన్న పలకరింపూ వినిపించాయి.

వెళ్దామనే అనిపించినా, అక్కడే నిలుచుంది గీత

"నువ్వు చదువుకున్న నవల్లోనూ, సినిమాల్లోనూ, పెళ్ళికూతురు గుమ్మం దగ్గిరే నిలబడిపోయి ఉంటుంది.

దిగిరాని స్వర్గాలు

వెరీగుడ్, మనమూ అలాగే చెయ్యాలి కదూ" దగ్గిరికొచ్చి భుజంమీద చెయ్యేసి నడిపించుకుపోయాడు.

ఒక్క క్షణం గీత వొళ్ళు జల్లుమంది.

తొలిసారిగా కుసుమ కార్లోంచి తను ఫుట్‌పాత్ మీదున్న ప్రతాప్‌ను చూసిన దృశ్యం గుర్తొచ్చింది.

ఎదురు చూడనివి ఎదురు చూడనట్టు జరిగి కల నిజమైనప్పుడు సంభ్రమంతో ఆమె తనువంతా పులకించి పోయింది.

ప్రార్థన

జీవితంలో మొదటి [illegible]
జీవించాలనే ఆశతో నేను
జనులందరికోసం నీముందు
స్వార్థాన్ని వెనక్కినెట్టి విన్నవించుకున్నాను;
బలిచక్రవర్తి కాకపోయినా
గౌతమ బుద్ధుణ్ణి అసలు కాకున్నా
పూర్తిగా గాంధీ కాలేకపోయినా,
బ్రతకడానికి ఆస్కారం చూపిస్తే చాలు.
గారెలు బూరెలు చేసుకోకపోయినా,
'తరవాణి' అన్నంలోకి చెంచాడు నూనె చాలువుంటే
దీపాల తోరణాలు కాకపోయినా,
బుడ్డిదీపంలోకి కిరసనాయిలు వుంటేచాలు
వంటినిండా బట్ట లేకపోయినా
జానెడు గోచి గుడ్డవుంటే మేలు
కుక్కలా కాకుండా కనీసం మనిషిలా
బ్రతకనిచ్చే నాధుడు కానరాడెయో; ప్రభూ!
స్వార్థిఅయినారవ్వంత నిస్వార్థంవుంటేచాలు
సింహాసనంకోసం ముందు చేసిన బాసలు
సగమైనా జ్ఞాపకముండే నేతను,
ఒక్కమారైనా ప్రసాదించు స్వామీ!

— అవధానుల అరవింద

ఎన్నెన్నో చెప్పాలనుంది ఆమెకు. కాని, ప్రతాప్ ఆమెకేసి అణువణువూ పరిశీలనగా ఆకలిగొన్న వాడిలా చూస్తున్నాడు.

ఆ చూపులు తట్టుకోలేక తల దించుకుంది గీత.

బలంగా వాటేసుకున్నాడు— "మరీ విలువైన రాత్రి మాటల్తో వృధా చెయ్యటం ఇష్టంలేదు" అన్నాడు.

ఆ కౌగిలిలో ప్రేమ కన్నా పశుబలమే ఎక్కువగా అనిపించటంతో దుర్భరంగా తోచింది గీతకు.

బలవంతాన గింజుకుని కౌగిలి విడిపించుకుంది గీత.

"ఏం—"

"నాకు...ఏదోగా ఉంది...ఈ రాత్రంతా ఇలాగే, ఎదురెదురుగా కూర్చుని మాట్లాడుతూ గడపాలని ఉంది."

"ఇంకా నయం. ఇంత తంతూ చేసింది మాట్లాడుకోవడానికా? అందుకు టైమూ స్పేసూ ముందు ముందు చాలా చాలా ఉన్నాయి. కమాన్ మై యంగ్ బ్యూటీ."

ఈసారి గీత పెనుగులాడినా లాభంలేకపోయింది. కోరుకున్నదే అయినా కోరుకోని రీతిలో జరుగుతున్నట్టు అనిపించింది. ఆమె మనసులో ఇన్ని దినాలుగా కట్టుకుంటూ ఉన్న పిచ్చుక గూడు ఏ రాక్షసి పాదం కిందో ఒక్కసారి ధ్వంసమైనట్టు తోచింది.

"యు ఆర్ ఫెంటాస్టిక్... బట్.." అన్నాడు అలసటగా సొలిపోతూ ప్రతాప్.

పెద్ద అపశ్రుతిలా అనిపించిందా మాట.

మరో పావుగంటకి ఇంకో పెద్ద షాక్ ఎదుర్కోవలసి వస్తుందనుకోలేదు గీత.


మగతగా ఏదో కొత్త మత్తుగా ఉండి, శబ్దమైతే తలతిప్పి చూపింది— ఆశ్చర్యపోయింది. షెల్ఫ్ లోపలి అరనుంచి జానెడు 'రంగుసీసా' గ్లాసూ బైటకి తీశాడు ప్రతాప్.

బాటిల్ మూతని పంటితో తీసి, ద్రవాన్ని గ్లాసులో పోసుకుని 'నీట్' గానే కొట్టేశాడు.

"హో— గీతా— మై డియర్ డియర్ వైఫ్" అంటూ పకపకా నవ్వాడు.

"ఏమండీ—"

"మండీ!" అంటూ కళ్ళెగరేసి, గీతవేపు చూశాడు. "యామండీ గీతాదేవిగారూ! పిల్చారా! నిద్రపట్టలేదా? మీరూ హో రౌండేసుకుంటారా? అఫ్‌కోర్స్ నీట్ మీకు అలవాటుందో లేదో. సొస్సారీ సోడా గీడా దొరకదిప్పుడు. మంచినీళ్ళే గతి. లేదు సోడాయే కావాలని పరి కులరైతే నాకేనాక ఐడియా వుంది. మీరు అర్జెంటుగా మూర్ఛపొండి. నేనో కేకేసి మావాళ్ళనో సోడా తెమ్మంటాము—"


ఛాంపియన్ డిటర్జంట్ కేక్ !
1అప్
మరింత
తెల్లదనంతో
మీకు
విజయం!
మీకు
డబ్బులో
మరింత
ఆదా!
1UP
అధిక తీవ్రంగా పని
చేసే నురుగ, అధికంగా
తెలుపుచేసే పదార్థాలతో
శక్తి. దాంతోపాటే శుభ్రతతో
పాటు తెల్లదనాన్ని
యిస్తుంది మీకు వన్-అప్-!
దాంతో తెల్లవాటికి మరింత
తెలుపు, రంగువాటికి
మరింత మెరుపూ వస్తుంది.
వన్-అప్, మరే యితర
డిటర్జంట్ కేక్ కన్నా
ఎక్కువకాలం మన్ను
తుంది. ఎందుకంటే,
(వాడగానే తొందరగా అరి
పోతుంది గనక. అంటే
ఉతికే ప్రతిసారీ మీరు
డబ్బును ఆదా
చేస్తున్నారన్నమాటే!
POWER PLUS
1UP
THE CHAMPION DETERGENT CAKE
తెల్లదనానికి మీ పాలిట ఛాంపియన్!
ASP/WL-IUP 2R
విట్కో లిమిటెడ్, కాలోల్ 389 330 గుజరాత్

దిగిరాని స్వర్గాలు

"అయితే- మీకీ అలవాటు చాలా రోజులుగా ఉందన్నమాట—"

"తప్పు తప్పు రోజులుగా కాదు. సంవత్సరాలుగా."

"ఏంత మోసం!"

"షటప్! ఏంటి మోసం."

"ఇలాంటి తాగుబోతు-"

"హ్హా. తాగుబోతు, వదరుబోతు, తిరుగుబోతు. బ్రతికిపోతున్న ప్రతివాడూ ఏదో ఒక పోతే. వింత పెద్ద బ్రతుకైతే అంత పెద్ద పోతన్నమాట. ఏం నువ్వు మాత్రం వొక పోతువి కాదూ?"

"నేనా?"

"యస్! నువ్వే! నువ్వూ ఒక పెద్ద పోతువి! ఆశపోతువి! వయసులో ఉన్నావ్. ఒప్పుకున్నాం. అందంగా వున్నావ్— అదీ వొప్పుకున్నాం. కాని చూడు, ఆ రెండూ తప్ప నీకింకేమున్నాయ్? ఏమ్లేవు. అయినా నా లాంటి డబ్బూ, అందమూ, సరసతీ, ప్రెస్టేజీ అన్నీ ఉన్న హైక్లాస్ మనిషికోసం గ్రురులు సాచావు. నువ్వు పెద్ద ఆశపోతువి! నువ్వూ వొప్పుకో."

"అన్యాయం! నా మీద ఇలా అభాండాలు..."

"షటపగైన్! నేను మాట్లాడమన్నప్పుడే నువ్వు మాట్లాడాలి. వొద్దన్నప్పుడు ఆపెయ్యాలి! అంతే! కట్నంపోసి కొనుక్కోలా నువ్వునన్ను- నేనే నిన్ను కొనుక్కున్నాను. నీ అందాన్ని, నిన్నూ, నీ మనసుని, అంతటినీ నా డబ్బుతో కొని పారేశాను. నా ఇంట్లో నీ స్థానం ఏమిటో తెలుసా? యు ఆర్ ది రెస్పెక్టబుల్ వైఫ్ ఆఫ్ ప్రతాప్ ది గ్రేట్ సన్ ఆఫ్ కోటీశ్వరయ్య ది గ్రేట్- అర్థమయిందా?"

"ఏమండీ- మీరేదో జోక్ చేస్తున్నారు. చెప్పండి, ఈ మాటలన్నీ అబద్ధమని చెప్పండి. పైకి ఇంత మంచివారుగా కనిపించే మీలో అంత కుసంస్కారం లేదని చెప్పండి. ఇదేమిటి- కోరి నన్ను చేసుకున్న మీరు, ఇలా మాట్లాడుతున్నారా? ముందా గ్లాసులోది అవతల పారబొయ్యండి."

పకపకా నవ్వుతూ సీసాలో మిగిలింది కూడా గ్లాసులో వొంపుకున్నాడు ప్రతాప్.

"వెరీ వెరీ సారీ! ఇది నా అలవాటు.

ప్రయివేట్ ప్రాక్టీస్! కావలిస్తే నువ్వా పని చేసుకోవచ్చు. ఐ లైక్ డేవ్స్ డ్రింకింగ్. బెడ్డుకూ బుడ్డికి మంచి కాంబినేషన్.''

''ఛీ.''

''మదిర పుచ్చుకున్న మగువకన్నుల్లో—''

''ప్లీజ్—అలా మాట్లాడకండి.''

గ్లాసు పూర్తిగా ఖాళీ చేసేశాడు.

''అలాగే మాట్లాడతాం— ఐయాం వెరీ గ్లాడ్ టునైట్... అలా కాపోతే నువ్వూ హాయిగానే ఉండేదానివి. రేపే హోటల్ రంభాలో మూన్‌లైట్ డిన్నర్ ఏర్పాటు చేస్తాను...అప్సరసలాంటి భార్యతో మనం అక్కడ ఓ వెలుగు వెలగటం ఖాయం ... మై డియర్ వైఫ్— భార్యాభర్తలు కష్టసుఖాలు సమానంగా పంచుకోవాలి. మన కేసులో ఆ సూత్రాన్ని కొంచెం మార్చేద్దాం. కష్టాలన్నీ నువ్వు భరించెయ్—సుఖాలన్నీ మనం కొట్టేస్తాం— ముందస్తుగా నీ బ్యూటీఫుల్ ఫిగరు ఎంత సుఖం ఇస్తుందో అంతా తీసేసుకుంటాను—కమాన్—''

మాట్లాడాలని ప్రయత్నించింది గీత. మాట్లాడనివ్వలేదతను.

భూమి చీలి తనకువికి మాసిపోతునట్టు తనేదో అగాధంలోకి పడిపోతున్నట్టు అనిపించిందామెకు. ఆమె కళ్ళనుండి ధారగా స్రవించిన కన్నీరు, దిండు గలేబు మీద ''స్వీట్ డ్రీమ్స్'' అని ఉన్న ఎంబ్రాయిడరీ అక్షరాల్ని తడిపేశాయి.

17

రామయ్యకు పూర్తిగా నయమైపోయింది. రోజురోజుకీ కోలుకుంటున్న తండ్రిని చూసి బరువు తీరినట్టుగా నిట్టూర్చింది రాధ.

ఆపత్సమయంలో తనకూ రాధకూ మూర్తి చేసిన ఉపకారం తెలుసుకుని రామయ్య మనసు అతని పట్ల కృతజ్ఞతతో నిండిపోయింది.

హాస్పిటల్ నుంచి డిశ్చార్జి చేసి ఇంటికి తీసుకొచ్చినా, డాక్టర్ల సలహా మీద రామయ్యను వారంరోజులకోసారి సైకియాట్రిక్ స్పెషలిస్టు దగ్గిరికి తీసుకెళ్ళి చూపెట్టాడు మూర్తి.

''ఇంక తీసుకు రానవసరంలేదు— నెల రోజుల పాటు ఈ టానిక్కూ, నిద్ర పట్టనప్పుడు ఈ ట్రాంక్విలైజర్సూ వాడండి'' అన్నాడు సైకియాట్రిస్టు ప్రిస్క్రిప్షన్ రాసిస్తూ.

రిక్షాలో రామయ్యను ఇంటికి తీసుకొచ్చి రాధకు విషయం చెప్పాడు మూర్తి.

ప్రిస్క్రిప్షన్‌లో ఉన్న టానిక్కూ, టాబ్లెట్లూ తనే కొనితెచ్చాడు.

''నేనూ, రాధా నీకెంత ఋణపడుతున్నామయ్యా మూర్తీ!'' అన్నాడు రామయ్య.

''ఇప్పుడు ఆ మాటలెందుకండీ—ఏలాగో మీరు కోలుకున్నారు—అంతేచాలు ... మంచి తనమున్నవారికి జీవితంలో కాస్త ఆలస్యంగా అయినా మంచే జరుగుతుందండీ మేష్టారూ!''

''కాఫీ'' అంటూ గ్లాసు అందించింది రాధ, మూర్తికి.

మొహమాటం లేకుండా అందిపుచ్చుకున్నాడు మూర్తి.

కాఫీ తాగుతున్న మూర్తి చేతికేసి చూసి ఉలిక్కిపడ్డాడు రామయ్య—''అన్నట్టు— నీ చేతి ఉంగరం ఏదయ్యా మూర్తీ?''

తనూ ఉలిక్కిపడి, అంతలో సర్దుకున్నాడు మూర్తి— ''అదా— అదాండి ... ఇంట్లో ఉందండి— పెట్టుకోవటం మరిచిపోయాను...''

మూర్తి గొంతులోని తడబాటుకి కారణం గ్రహించాడు రామయ్య. బరువుగా నిట్టూర్చాడు.

''నీ గుణం నాకు తెలియనిదా మూర్తీ! నీకు వస్తురూపేణా మిగిలింది ఆ ఉంగరమే అని నువ్వు అనటం నాకు గుర్తుంది ... ఇప్పుడు మాకోసం దాన్ని కుదువ పెట్టేశావన్నమాట...లేక—అమ్మేశావా?...''

''ఇప్పుడా మాట ఎందుకులెండి మేష్టారూ...మీ పరిస్థితి బాగుపడినప్పుడు మీకోసం నేను పెట్టిన ఖర్చంతా లెక్క చెప్పి మరీ వసూలు చేస్తాను లెండి.'' నవ్వుతూ అన్నాడు మూర్తి.

''చూశావా రాధా, మనకోసం మూర్తి...'' ఏదో చెప్పబోయాడు రామయ్య.

ఇంతలో ఇంటిముందు కారు ఆగిన శబ్దమయింది.

పెద్దకారు తలుపులు దబాదబా మూతబడ్డాయి.


కుసుమా ఆ వెంటనే లక్షింపతిగారూ గబగబా ప్రవేశించారు.

''రా కుసుం...రావే...''

''లక్షింపతిగారా!... అయ్యా... దయ చెయ్యండి...''

''ఆఁ ఆఁ ... పెద్దలు ...మీరలాగే కూచోండి — నేనిలా కూచుంటాను — ఈ అబ్బాయెవరు?''

''మూర్తి...నాకు ... కావలసినవాడు.



గులాబి పువ్వులు

కావలసిన సామాన్లు :– వరిపిండి – 4 గ్లాసులు, మైదాపిండి – 1 గ్లాసు, పంచదార – 1½ గ్లాసులు, కొబ్బరికాయ – 1, యాలకులు – 10, అరటిపండ్లు – 4.

తయారుచేయు విధానము :– బియ్యము నానబెట్టి దంచవలెను. అది మెత్తటి జల్లెడతో జల్లించి, పైన చెప్పిన కొలతల ప్రకారము మైదాపిండి, వరిపిండి కలపవలెను. కొబ్బరికాయ కొట్టి పాలు తీయవలెను. ఆ పాలలో ముందుగా పంచదార కలపవలెను. పంచదార కరిగిన తరువాత వరిపిండి, మైదా కలిపిన మిశ్రమాన్ని ఆ పాలలో కలపవలెను. అరటిపండ్లు బాగుగా పండినవి తీసుకొని పై తొక్క ఒలిచి మెత్తగా ఆ పిండిలో పిసకవలెను యాలకులు మెత్తగా నూరి అది కూడ ఆ పిండిలో కలపవలెను. ఆ పిండి అరిసెల పిండికన్నా కొంచెము చిక్కగా గట్టిగ కలుపవలెను మరీ పల్చగా కలుపరాదు. పిండి కలుపుటలో చాలా శ్రద్ధగా కలుపవలెను. ఉండలు కట్టకుండా చాలసేపు కలపవలెను. కొబ్బరి పాలు చాలని పక్షములో కొంచెము నీరు కలుప వచ్చును. పిండి అంతయు సిద్ధము చేసుకొని గులాబిపువ్వులు చేసుకొనే అచ్చును తీసుకుని ముందుగా నూనెలో బాగుగా కాలనివ్వాలి. నూనె మరిగిన తరువాత ఆ అచ్చుతీసి పిండిలో ముంచి మళీ నూనెలో ముంచవలెను. నూనెలో ముంచిన తరువాత గులాబి అచ్చు నూనెలో విడిపోవును. అవి ఎర్రగా కాలిన తరువాత తీయవలెను. అచ్చు బాగుగా కాలకపోతే పిండి అచ్చుకు అంటుకొనదు. అచ్చుకు అంటుకొని గులాబిపువ్వు నూనెలో పడకపోతే కొంచెము పుల్లతో గుచ్చి విడదీయ వలెను. ఇట్లా అన్నీ చేయవలెను. పంచదార చాలనివారు యింకొంచెము వేసుకొనవచ్చును. ఎక్కువయితే తగ్గించవచ్చును. ఇవి రెండు అచ్చులతో చేసుకుంటే త్వరగా పని అగును.

— మాగంటి ఉమాభారతి

ఇటీవల నేను జబ్బుపడిన కష్టకాలంలో మమ్మల్ని చాలా ఆదుకున్నాడు."

"ఐ సీ... మీ జబ్బు విషయం కుసుం చెప్పిందనుకోండి. నేనుగాని, కుసుంగాని రాలేక పోయాం. సో సారీ... కుసుం– చెప్పమ్మా మీ ఫ్రెండ్‌కి."

స్నేహితురాలిని సాదరంగా దగ్గర కూచోబెట్టుకుని అడిగింది రాధ– "సెటిల్డా కుసుం?"

"ఔను రాధా."

"అయాం గ్లాడ్."

"ఇదిగో వెడ్డింగ్."

లక్షింపతి కూడా మరో ఇన్విటేషన్ తీసి రామయ్య కిచ్చేడు. క్షణం ఆలోచించి మరోటి తీసి మూర్తికిచ్చాడు. "తప్పకుండా రావాలి" అన్నాడు. "రామయ్యగారూ! ఐ వో యు ఆల్ ది డెలివరెన్స్ అఫ్ మై డాటర్. పెళ్ళికి మీరు తప్పకుండా రావాలి. వొంట్లో బాగులేదు మీకు– నాకు తెలుసు. ముహూర్తం వేళకయినా రండి. మీరేం ఇదవకండి. కారు పంపుతాను. ఓ కె?..."

కాఫీ ప్రయత్నాలు చెయ్యబోయిన రాధను కుసుమ వారించింది.

"థేంక్యూ రాధా! కాని మేమిప్పటికే రెండు మూడు గ్యాలన్ల లిక్విడ్ స్టఫ్‌తో ఉన్నాం పొక్కొక్కరమూ. లాటాఫ్ థాంక్స్. కుసుంకి నువ్వు చాలా దగ్గరిదానివి. పెళ్ళికి ముందు నుంచే నువ్వు మా బంగ్లాలో వుండాలి. లేకుంటే కుసుం బెంగెట్టేసుకుంటుంది. కదూ కుసుం..."

దిగిరాని స్వర్గాలు

"ఔను రాధా. నువ్వు దగ్గర లేకుంటే నాకేం తోచదు. చిరాకుతో డాడీని కంగారెత్తించేస్తాను."

"ఔనమ్మా రాధా. అసలు ఈ కుసుం ఉండేది... వీళ్ళ మమ్మీ డాల్‌లేక్‌లో... ఓ అయామ్ సారీ. అదిక్కడ కాదనుకుంటాము..." కట్ చేసేసి నాలిక్కరుచుకున్నాడు. "మనం వెళ్దామా కుసుం."

సెలవు తీసుకుని వెళ్ళిపోయారు లక్షింపతీ, కుసుమా.

"కుసుమ చాలా మంచి అమ్మాయమ్మా. లక్షింపతి ఎంత గారాబంగా చూసుకుంటూ రామ్మాయుని" అన్నాడు రామయ్య.

"మరే– నాన్నా– కుసుమ చాలా మంచమ్మాయి" అంది రాధ

గమ్మునే కూచునివున్న మూర్తి 'డబ్బు' అని గొణుక్కోవటం ఆ తండ్రీ కూతుళ్ళకి వినిపించలేదు.

* * *

"మీరు డబ్బున్న వాళ్ళయితే కావచ్చు– కాని, మేమే మగపెళ్ళివాళ్ళం. ఆ సంగతి మరచిపోకండి– ఆఁ!" అంటూ రంకెలు వేశాడు లక్ష్మణరావు.

"ఇప్పుడు మీకేం లోపం జరిగిందండీ" అలవాటు లేని సహనాన్ని అరువు తెచ్చుకుని ప్రవర్తిస్తున్నాడు లక్షింపతి.

"మమ్మల్ని మరీ అంత పల్లెటూరి బైతుల్లాగ తీసిపారేస్తున్నారు మీ వాళ్ళు. నా సంగతి మీకు తెలీదు... నేను సర్వీస్‌లో ఉన్న రోజుల్లో మా డిపార్ట్‌మెంటంతటికీ నేనంటే హడల్.. చెప్పండి, ముందుగా పెద్దలంతా భోంచెయ్యకుండా మీ తరపువ పిల్లలూ ఆడవాళ్ళూ భోంచేసెయ్యటం ఏంమర్యాద."

"ఇది సిటీ అండీ లక్ష్మణరావు బావగారూ... ఇక్కడ ఆ మర్యాద లన్నిటినీ పెద్దగా కేర్ చెయ్యరు."

"కాని ఇది నా కొడుకు పెళ్ళి – నేను కేర్ చేస్తాను."

"సారీ-వెరీసారీ–"

"వూర్కో సారీ అంటే సరిపోతుందా?"

"మరేం చెయ్యమంటారు, తిన్నదంతా వామిట్ చేసుకోమంటారా నా గెస్టుల్ని."

"అదిగో మీరలా వెటకారంగా మాట్లాట్టం ఏమీ బాగులేదు – మమ్మల్ని గురించి ఏమనుకుంటున్నారు మీరసలు."


"మేమేమనుకుంటున్నారని మీరనుకుంటున్నారు–ఐవాంటునో..."

మధ్యలో మాణిక్యాంబగారొచ్చి కల్పించుకుని ఏదో సర్దిచెప్పింది.

స్పర్ధలకు ఇది సమయం కాదని లక్షింపతి తగ్గి మాట్లాడాడు. చివరకి, సంప్రతింపులకై లక్ష్మణరావుని తన గదిలోకి లాక్కుపోయారు

లక్ష్మణరావు ధోరణి గురించి పరోక్షంగా విన్నది, ప్రత్యక్షంగా చూస్తూ విస్తుపోయింది కుసుమ.

అయినా, రామారావు మీదున్న అభి



దిగిరాని స్వర్గాలు

మానం వేరే ఏతను గానాటకూ, భయానికూ ఆమె మనసులో చోటివ్వలేదు.

రాత్రి ముహూర్తం అయినా జనం బాగా వచ్చారు. లక్ష్మీపతి గారింటి పెళ్ళంటే– చెప్పేదేముంది ?

అన్నమాట ప్రకారం రామయ్యగారికోసం కారు పంపి మరీ ఆయన్ని రప్పించారు లక్ష్మీపతి.

రాధకూడా మధ్యాహ్నం నుంచీ కుసుమకి కంపెనీ ఇస్తోంది.

ముహూర్తానికి గంట ముందుగా మాత్రం వచ్చింది గీత.

"గీత ముఖంలో మునుపటి ఉత్సాహం లేదుకదే" అంది రాధ.

'ఔను. ఏంవే గీతా. ఏదో ఫీలవుతున్నట్టున్నావ్?" అంది కుసుమ.

"అబ్బే. ఏం లేదు. ఆయన కాంప్ కెళ్ళారు మధ్యాహ్నం. ఆ ఏర్పాట్లూ అవీ చూట్టంతో అలిసిపోయాను."

"కార్యేషు దాసీ కరణేషు మంత్రీ" అంది రాధ నవ్వుతూ.

"శయనేషు రంభా కూడా కదూ" అంది కుసుమ.

"అవున్లే. ఇవ్వాళ రాత్రి మంచి నువ్వాను" అంది రాధ చిగతాలి పట్టిస్తూ.

అతి వైభవంగా అలంకరించిన కళ్యాణ మంటపంలో, కన్నులపండువుగా జరిగిపోయింది మంగళ సూత్ర ధారణం.

మధ్య మధ్య లక్ష్మణరావు చెలరేగబోయినా, ప్రక్కనే ఉండి సర్దుకొచ్చాడు లక్ష్మీపతి.

అగ్నిహోత్రం చుట్టూ ఏడడుగులు నడుస్తున్న కూతుర్నీ, అల్లుణ్ణీ చూస్తూ బరువు తీరినట్టు నిట్టూర్చింది మాణిక్యాంబ.

తెల్లారేదాకా ఉండలేక, వెళ్ళిపోవటానికి బయలుదేరారు రాధా, గీత– కుసుమ దగ్గిర్నుంచి సెలవు తీసుకుంటూ.

"అన్నట్టు త్వరలో మేము గుంటూరు వెళ్ళిపోతున్నాం" అంది గీత.

"మేమంటే."

"మావారూ నేనూ. గుంటూరు బ్రాంచ్‌లో ఏవో అవకతవకగా ఉందట. అక్కడ పర్సనల్ సూపర్విజన్ 'ఉండా'లన్నారు మామగారు. మావారికి గుంటూరే ఇష్టంట."

"సో ఐ విల్ బి లూసింగ్ యూ" అంది కుసుమ.

"తప్పదు మరి" అంది రాధ బరువుగా. ఆమె గొంతులో భరించలేని ఒంటరితనం ధ్వనించింది.

కుసుమకు బెస్ట్ విషెస్ చెప్పి అక్కణ్ణుంచి వచ్చేస్తూ– "నీ వాలకం వెనుక ఏదో ఉందే గీతా– నువ్వు చెప్పటంలేదు" అంది రాధ.

"సమయమొస్తే నీకే చెప్తాను" అంది గీత–

[ఇంకా వుంది]

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

సన్నిధానం వారికి సన్మానం :

సుప్రసిద్ధ సంస్కృతాంధ్ర కవి పండితులు శ్రీ సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రిగారిని ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి జనవరి 29వ తేదీన తమ నివాసంలో ఘనంగా సన్మానించారు. ముఖ్యమంత్రి శ్రీ శాస్త్రిగారిని తమ నివాసానికి కారులో పిలిపించి కర్పూర తాంబూలంతో రెండువేల రూపాయలు సమర్పించారు. ఈ సమావేశంలో శ్రీమతి సావిత్రీ చెన్నారెడ్డి, కీర్తిశేషులు శ్రీ కొండా వెంకటరంగారెడ్డి కుమార్తె శ్రీమతి సుమిత్ర, ఆమె భర్త డాక్టర్ వెంకటరెడ్డి మున్నగు సన్నిహిత బంధువులు దాదాపు 25 మంది పాల్గొన్నారు. శ్రీ శాస్త్రిగారు రెండు తరాలుగా సాహిత్య సేవ చేస్తున్నారు. ప్రబంధ కవితా వైభవాన్ని గీర్వాణవాణి ద్వారా ఆంధ్రేతరులకు అందజేసిన విద్వత్కవి శేఖరులు. వారికి ప్రెసిడెంట్ అవార్డు రావాలి. పద్మవిభూషణాది బిరుదులూ రావాలి. అలాటి శుభ దినం కోసం ఎదురు చూచి, వచ్చిన తర్వాత గర్విద్దామనుకుంటున్నాను.

గోల్కొండ కోట అభివృద్ధి :

రిపబ్లిక్ దినోత్సవం నుండి ఫిబ్రవరి 8వ తేదీవరకు జరిగిన పర్యాటకోత్సవాలు నగరవాసులను విశేషంగా ఆకర్షించాయి. ఈ ఉత్సవాలు రాష్ట్రమంతటా జరిగాయి. హిందూ ముస్లిం సమైక్యం కోసం కృషి చేసిన కుతుబ్‌షాహీల సమాధులవద్ద గొప్ప మేళా జరిగింది. ముఖ్యమంత్రి ఫిబ్రవరి 2వ తేదీన ప్రారంభిస్తూ విశ్వ విఖ్యాతమైన గోల్కొండఖిల్లాను అభివృద్ధి చేస్తామని, రాష్ట్రంలోని చారిత్రాత్మక ప్రదేశాలనుబాగుచేసి, ప్రజలను ఆకర్షించడమే యాత్రోత్సవం లక్ష్యమని అన్నారు. ఆయన గాలిపటాలుఎగుర వేశారు. ఈ సందర్భంలో జనవరి 26న పెరేడ్ గ్రౌండ్సునుండి కింగ్‌కోఠి ప్యాలెస్ వరకు జరిగిన గొప్ప వూరేగింపులో తెలుగు వారి సాంస్కృతిని తెలిపే పెక్కుమంచె లున్నవి. గాలిపటాల పోటీ, కవాలీలు, జానపద నృత్యాలు, తోలు బొమ్మలాటలు, బాణ సంచా కాల్పులు, పాత కార్ల పోటీ, లంగరు ఖానావిందులు జరిగాయి.

కాళిదాస జయంతి :

ఉజ్జయినిలో కాళిదాస జయంతి శరదృతువులో జరుపుతారు. 'ఆషాఢస్య ప్రథమ దివసే' చేయడంకూడ కొన్ని చోట్ల ఉంది. కాని, నగరంలోని కాంచన్‌బాగ్ ప్రాంతంలో ఇటీవల నెలకొన్న సమదర్శిని సాహిత్య సమాఖ్య మాత్రం గత రిపబ్లిక్ దినోత్సవంనాడు, ఆ మరునాడు కాళిదాస జయంత్యుత్సవాలు ముచ్చటగా నిర్వహించింది. కవిగా, భావుకుడుగా కాళిదాసుకు అతిసన్నిహితులైన సుప్రసిద్ధ విద్వత్కవి శ్రీమల్లంపల్లి శరభయ్యశర్మ ప్రధాన వక్త. ఋతు సంహారంలో మొగ్గతొడిగిన కాళిదాసు ప్రతిభ ఆయన కావ్య నాటకాలలో ఎలా ఉన్మీలితమై ప్రకాశించిందో శ్రీ శరభయ్యశర్మ సాధికారికంగా, సోదాహరణంగా వివరించారు. రఘువంశ శాకుంతలాలలో అతని ప్రతిభ పరాకాష్ఠ నందుకొన్నదన్నారు. మాళవిక, ఊర్వశి, శాకుంతలా పాత్రను ప్రవేశపెట్టడంలో కాళిదాసు శిల్పవైభవం ఎలా క్రమవికాసంపొందిందో శ్రీమతి పుల్లమాంబ వివరిస్తూ, కాళిదాసు దృక్పథంలో వచ్చిన మార్పు తెలిపారు. కాంచన్‌బాగ్ పబ్లిక్ స్కూలు ప్రిన్సిపాల్, సమదర్శిని సాహిత్య సమాఖ్య అధ్యక్షులు శ్రీ పాదలి మందేశ్వరరావు తమ సంస్థ ఆశయాలను తెలిపారు. ప్రతినెలా ఒక సమావేశం జరుపుతున్నామని, సంస్థ పేరుకు తగినట్లు ప్రపంచ సాహిత్యంలోని అపూర్వ విషయాలను సమదృష్టితో అందిస్తుందని అన్నారు. సమావేశం శ్రీ మద్దూరి నరసింహం ఘనపాటి వేదోక్తాశీర్వాదాలతో ప్రారంభమయి, శ్రీ ప్రతాపరెడ్డి ధన్యవాదాలతో సమాప్తమయింది. ఇదిమూడవ సమావేశమయినా, శ్రోతల స్థాయి, సంఖ్య చూడగా సంస్థ సాహిత్య అభిరుచిని బాగా కలిగించిందని, మున్ముందు ఇంకా ఎక్కువగా సహృదయుల మనస్సును చూరగొనగలదని భావించవచ్చు.

విద్యార్థుల తాళాలు :

ఉస్మానియా విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ విద్యార్థులు ఫిబ్రవరి 2వ తేదీ ఉదయం విచిత్రమైన పని చేశారు. తమ కోరికలు చాలా కాలంగా తీరనందుకు నిరసనగా కళాశాల తలుపు లన్నీ తాళాలు వేశారు. ఎవరూ లోపలికి ప్రవేశించడానికిఅవకాశం కలుగలేదు. మెథడాలజీ పాఠ్యాంశంగా ఉన్న బి.ఎ. ఎడ్యుకేషన్ డిగ్రీ బి.ఇడి. డిగ్రీతో సమానంగా పరిగణించాలని, విశ్వవిద్యాలయం డిగ్రీ కళాశాలలో ఎడ్యుకేషన్ కోర్సు ప్రవేశపెట్టాలని, బి.ఇడి., ఎం.ఇడి. కోర్సులను తీసివేసి ఎడ్యుకేషన్ కోర్సులను ప్రవేశపెట్టాలని విద్యార్థులు కోరారు. కళాశాల అధికారి శ్రీ ఎం. మల్లారెడ్డి, విద్యార్థి సంఘం నాయకుడు శ్రీ ఎం. రంగారెడ్డితో సంప్రతించిన పిదప తాళాలు పగలగొట్టి కళాశాలలో ప్రవేశించడం సంభవించింది. మూడు రోజులలోగా కోర్కెలు తీరకపోతే విద్యార్థులు నిరాహారదీక్ష కుపూనుకొంటారని శ్రీ రంగారెడ్డి తెలిపారు.

ఇటీవల కొత్తఢిల్లీలో సరస నవరస వార్షికోత్సవం సందర్భంగా ప్రదర్శించిన 'సమాజం చావనివ్వదు' నాటికలో ఒక దృశ్యం.(ఎడమనుంచి కుడికి) శ్రీమతి భారతీ రావ్, శ్రీయుతులు నాగరాజు, ప్రేమరాజు, ఎడిద గోపాలరావు.



హైదరాబాద్ నోట్‌బుక్

డాక్టర్ల సమ్మె సమాప్తి :

రాష్ట్రంలో 71 రోజులుగా జరుగుతున్న ప్రభుత్వ సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సమ్మె ఫిబ్రవరి ఒకటవ తేదీనసమాప్తమయింది. 80 రోజులుగా జరుగుతున్న జూనియర్ డాక్టర్ల సమ్మె కూడ ముగిసింది. డాక్టర్ల కోర్కెలను సానుభూతితో చూస్తామని ముఖ్య మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, ఆరోగ్యశాఖామంత్రి శ్రీ మదన్‌మోహన్ హామీ యిచ్చినందువల్ల సమ్మె విరమించినట్లుగా నాయకులు ప్రకటించారు.

సి. పి. ఎం. విజయోత్సవం :

భారత దేశం నిజమైన ప్రజాస్వామ్యమని కేరళ ఎన్నికలు నిరూపించాయి. తమిళనాడులో సరేసరి. కేంద్ర ప్రభుత్వానికి భిన్నమైన ప్రభుత్వం రెండు దశాబ్దాలుగా ఉంది. కేరళలో ఇటీవల జరిగిన విధాన సభ ఎన్నికలలో వామపక్ష ప్రజాస్వామ్య సంఘటన విజయం సాధించినందుకు హర్షసూచకంగా మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నగరశాఖ జనవరి 23 సాయంకాలం వూరేగింపు జరిపింది. వూరేగింపు ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ నుంచి ప్రారంభమై కోటీచమన్‌లో ముగిసింది. అక్కడ జరిగిన బహిరంగ సభలో నగర శాఖా కార్యదర్శి శ్రీ ఎన్. వి. భాస్కరరావు ప్రసంగిస్తూ కేరళలో వామపక్ష ప్రజాస్వామ్య సంఘటన విజయం దేశంలోని ప్రజాస్వామ్య, మత ప్రసక్తిరహిత శక్తులకు అపూర్వ ఉత్సాహం కలిగించిందన్నారు.

ప్రతిపక్షాల దిగ్భ్రాంతి :

ఏడవ లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ [ఐ] ఘన విజయం సాధించడంతో రాష్ట్రంలో ప్రతిపక్షాలు దిగ్భ్రాంతి చెంది ఉన్నవి. ఈ దిగ్భ్రాంతి స్థానిక సంస్థల ఎన్నికల విషయంలోను ప్రసరిస్తున్నది. రాష్ట్రంలో ఎక్కువ నష్టపడింది కాంగ్రెస్ అర్స్ పార్టీ. అది జాతీయపార్టీగాను స్థానం కోల్పోయింది. జనతా పార్టీ రాష్ట్ర విధాన సభలో పెద్ద వర్గం ఉంది. జాతీయపార్టీగా స్థానం కోల్పోలేదు. స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికలలో ప్రతిపక్షంగా నిలిచే అవకాశం ఉంది. కొత్తగా పుట్టిన లోక్‌దళ్ కూడా సందిగ్ధావస్థలో ఉంది. పాలక పక్షంలో లీనమన్నా కావాలి, లేక జనతాలోనన్నా చేరాలి. పాలక పక్షమయిన కాంగ్రెస్ [ఐ] అవకాశాలను గురించి చెప్పనక్కరలేదు.

ఉపశ్రుతి :

ఏమిసార్ ! రెండు, మూడు జాబితాలలోను మీ పేరు కనిపించలేదే?— అన్నాను ఒక పరిచిత నాయకునితో. అబ్బబ్బా ! ఈ పత్రికల వారితో ఇదే గోలయ్యా ! అన్నిటికీ తొందర! మంత్రిత్వం లేకపోతే యేమో! ఆ హోదాతో ఏ సంఘాధ్యక్ష పదవో వస్తుంది— అన్నారు ఆయన. ●

పెద్ద కథ



(గత సంచిక తరువాయి)

కంపెనీ ఆవరణలో క్రొత్తగా నిర్మించాలనుకున్న సర్వీసింగ్ పిట్స్ కోసం కాంట్రాక్టర్లు వేసిన టెండర్లను, కంపెనీ వర్క్సు ఇన్స్పెక్టరు ఇచ్చిన ఎస్టిమేట్సునూ పరిశీలిస్తున్నాను.

ఇంతలో స్ప్రింగ్ డోర్సును దఢాలున తోసుకుని ఎవరో గది లోపలికి వచ్చారు. అంత అసభ్యంగా అడవిమనిషిలా లోపలికి వచ్చింది ఎవరా అని విసుగ్గా తల పైకెత్తాను.

ఎదురుగా మధుమూర్తి నిలబడివున్నాడు మహాకోపంగా.

"ఓరి నువ్వట్రా, కూర్చో, కూర్చో" అన్నాను.

మధుమూర్తి కూర్చోలేదు.

"శేఖర్, శ్రీప్రియ ఇంట్లో నీవు అంత అమర్యాదగా ప్రవర్తించడానికీ, మాట్లాడడానికీ కారణం ఏమిటి?" అని అడిగాడు కోపంగానే.

"ఐసీ. నీవు నన్ను సంజాయిషీ అడగడాన్కి వచ్చావన్నమాట. సరే సంజాయిషీ తరువాత ఇస్తాను. ముందు కూర్చో" అన్నాను ఆఫీసు బాయ్‌కి రెండు కూల్‌డ్రింక్స్ తెమ్మని సైగ చేస్తూ.

"నేను కూర్చోవడాన్కి, నిన్ను సంజాయిషీ అడగడాన్కి రాలేదు. మన స్నేహం నాలుగు కాలాలపాటు వుండాలని అనుకుంటే శ్రీప్రియ విషయంలో ఇక జోక్యం కలిగించుకోవద్దని చెప్పి పోవడాన్కి వచ్చాను. నీవు శ్రీప్రియను చంపేస్తానని అన్నావట. శ్రీప్రియను నీవు చంపడమే జరిగితే నిన్ను నేను చిత్రవధ చేస్తాను తెలుసా?" అని అరిచాడు మధుమూర్తి.

స్టెనో హెలన్ తన సీట్లోంచి లేచి వెలుపలికి వెళ్ళిపోయింది మాకు ఏకాంతం ఇవ్వడంకోసం.

నేను నవ్వాను. "నన్ను చిత్రవధ చేసేంత బలం నీకెక్కడుందీ? అయినా ఆమెను చంపేశాక నేను నీ చేతులమధ్య ఎక్కడుంటానూ, హాయిగా పోలీసుల ఆతిథ్యంలో వుంటాను" అన్నాను నవ్వుతూనే.

ఇంతలో బాయ్ కూల్‌డ్రింకులు తీసుకువచ్చి ఒకటి నాముందు వుంచి, మరొకటి మధుమూర్తి చేతికి అందించి వెళ్ళిపోయాడు.

మధుమూర్తి కూల్‌డ్రింక్ గ్లాసును గది మూలకు విసరికొట్టి,

"నీకేమిటి సంబంధం? నా ఆంతరంగిక వ్యవహారాలలో నీవు ఎందుకు తలదూరుస్తావు? అసలు నువ్వెవరు?" అన్నాడు నిప్పులుక్రక్కుతూ.

నేను సావధానంగా కూల్‌డ్రింక్‌ను త్రాగేశాను. మధుమూర్తి తన డ్రింకును గది మూలకు విసిరెయ్యకుండా టేబిల్‌మీద పెట్టేసి వుంటే దాన్నికూడా త్రాగేసి వుండేవాన్ని. అందుకే కాబోలు అన్నారు పెద్దలు 'ధానే ధానే పర్ లిక్కా హువాహై ఖానేవాలేకీ నామ్!' అని.

ఖర్చీఫుతో పెదవులు తుడుచుకుని "నేను నీ ప్రాణమిత్రుడ్ని" అన్నాను తాపీగా.

"అయినా ఓ హద్దు అంటూ వుండాలి."

"ఏమిట్రా మరీ పేట్రేగిపోతున్నావు. దేనికి హద్దు కావాల్సినది, స్నేహానికా? ఇడియట్‌లా మాట్లాడక! నీవు ఏ హద్దులు పాటించి బజార్నపడి నాశనం అయిపోతూండిన నన్ను నీ ఇంటికి లాక్కువెళ్ళావాడివి? ఏ హద్దులు పాటించి పశువులా బ్రతుకుతూండిన నన్ను మనిషిని చేశావు? ఏ హద్దులు పాటించి స్పృహలోలేని నాకు ఎన్నో పర్యాయాలు నీవూ, నీ భార్యా ఉపచారాలు చేశారు? ఏ హద్దులు పాటించి నీ భార్య నాకు కన్నతల్లిలా, స్వంత సోదరిలా

కష్టం తీవిపించి ఆదుకుంది...? చెప్పరా వెధవా" అన్నాను నేను కొద్దిగా కోపం తెచ్చుకుని.

"అదంతా నామీద జాలితో చేశాను నేను."

"నేనూ ఆ జాలితోనే నిన్ను సరయిన దారిలోకి లాగడాన్కి ప్రయత్నిస్తున్నాను."

"కానీ నాకు ఇష్టంఅయిన ఆనందాన్ని నన్ను అనుభవించకుండా అడ్డు తగులుతున్నావు."

"ఏడిచావు. మనం మనుషులం పశువులం కాము. మనకు సమాజం, సంస్కృతి, సంస్కారం మొదలైనవి వున్నాయి. ఇష్టం వచ్చిందని యెవరినో అడిషనల్ గా కట్టుకునేయడం, కట్టుకున్న అసలు భార్యకు ద్రోహం చెయ్యడం వగైరాలు చెయ్యడానికి మనం అనాగరిక మానవులం కాము."

"నా యిష్టం వచ్చినట్టు చేస్తాను. అడ్డు వచ్చిన వాళ్ళందరినీ నేనూ ఏమైనా చెయ్యడాన్కి వెనుకాడను జాగ్రత్త!" అని అరుస్తూ గదిలోంచి సుడిగాలిలా వెలుపలికి వెళ్ళిపోయాడు మధుమూర్తి.

అర నిముషం ఆలోచించి నేనూ నా సీట్లోంచి చప్పున లేచాను నా కారు తాళాలు అందుకుని. గబగబా నడచి అంబాసిడర్ కార్లో కూర్చున్నాను.

కారుని వేగంగా నడిపి రెండు మూడు నిముషాలలోనే మధుమూర్తి స్కూటర్ను

తెగిపోయిన గాలిపటాలు

ఓవర్ టేక్ చేసి అతని దారికి అడ్డుగా నా కారు ఆపి కారు దిగాను.

"ఒరేయి ఒక పని చెయ్యరా" అన్నాను.

"ఏమిటి ?" అన్నాడు మధుమూర్తి ముఖం అంతా చిట్లించి.

—"నీ జీవితంలో మరో స్త్రీ భాగస్వామి కావడం సుజాత భరించలేదు. నీవేమో శ్రీప్రియను వదలలేనంటున్నావు అందువల్ల నేను ఒక విధానం చెపుతాను. అలా చెయ్యడం అందరికీ శ్రేయస్కరం కావచ్చు.

శ్రీప్రియను దూరంగా ఉన్న ఏదయినా మరో ఊరిలో ఉంచెయ్యి ఆమెను వదులుకున్నట్టు సుజాతను నమ్మించు. నేనుకూడా సుజాతను నమ్మిస్తాను... ఆత్మద్రోహం చేసుకుని... నీవు బుద్ధిమంతుడు అయ్యావని అప్పుడప్పుడు నీవు బిజినెస్ క్యాంపులు వెళ్ళినట్టు వెళ్ళి శ్రీప్రియను కలుసుకుంటూ ఉండు." అని వివరించాను ఓపికగా

"అలా దొంగబ్రతుకు బ్రతకాల్సిన అవసరం నాకు లేదు." అన్నాడు మధుమూర్తి ఖచ్చితంగా

"కానీ ఎంగిలి బ్రతుకును అనుభవించే మనిషి కాదు సుజాత. ఆమె ఏదయినా అఘాయిత్యం చేస్తే ?" అని అడిగాను.

"వచ్చేవాళ్ళను ఎవరాపగలరు ?" అం స్కూటర్ను కిక్ చేసి స్టార్టు చేసుకుంటూ అన్నాడు మధుమూర్తి.

చాచి చెంపకాయ కొట్టాలనిపించింది. కానీ ఓపిక తెచ్చుకుని ఉద్రేకాన్ని తగ్గించుకుని,

"చంపేవాళ్ళని కూడా ఎవరూ ఆపలే పోవచ్చు బహుశా." అంటూ వెళ్ళి నా కార్లో కూర్చున్నాను.

మధుమూర్తి స్కూటర్ బజాజ్ చేతక్ దూసుకుపోయింది నా ప్రక్కనుండి


* * *

రోజులు గడచిపోతున్నాయి.

ప్రతిరోజూ మధుమూర్తి ఇంటికి వెళ్ళి సుజాతకు స్వాంతన వచనాలూ, ధైర్య వచనాలూ చెప్పి వస్తున్నాను. కానీ అవి ఆమెకు ఊరట కల్గించడంలేదు

ఈ ఆడవారు మరీ సున్నిత హృదయులు వీరు కొన్ని విషయాలను మాత్రం ఏమాత్రమూ సహించరు.

ఒక్కటి మాత్రం నిజం అని నేన నిర్ణయించుకునేశాను. ఇంకో నెల రోజులలోగ మధు శ్రీప్రియను వదులుకోలేకపోతే సుజాత ఆత్మహత్య చేసుకోవడం మాత్రం ఖాయం



బొమ్మల కొలువు

ఆం.ప్ర. "క్రోక్విల్ క్లబ్" ఆధ్వర్యాన ఫిబ్రవరి 3 న, హైదరాబాద్ లో—ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణగారి అధ్యక్షతన శ్రీ బాపూ గారి 'బొమ్మలకొలువు' పుస్తకావిష్కరణ సభ, చిత్రప్రదర్శన ప్రారంభోత్సవం ఘనంగా జరిగాయి. మొదటి చిత్రంలో బొమ్మల కొలువు నావిష్కరిస్తున్న శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు, ప్రక్కన సభాధ్యక్షులు శ్రీ రాధాకృష్ణగారు, రెండో చిత్రంలో శ్రీ అక్కినేని, ఎడమ ప్రక్కన శ్రీ శంకుగారు, కుడివైపున శ్రీ సి. నా. రె. గారు, ఆప్రక్కన శ్రీ సత్యమూర్తిగారు వున్నారు.




Nestlé
NESCAFÉ
నవరక్తిని, నవశక్తిని కలిగించే
నెస్‌కాఫే®
ప్రపంచంలోకల్లా
అత్యధికంగా
అమ్ముడుపోయే
ఇన్‌స్టెంట్ కాఫీ
నూటికి నూరుపాళ్లు స్వచ్ఛ మైన కాఫీతో
తయార య్యే ఒకే ఒక ఇన్‌స్టెంట్ కాఫీ
NS/CAS-2/78 TEL

అటువంటి పరిస్థితి దగ్గరకు వస్తే నేనేం చెయ్యాలి ? అనేదే నాకు అంతుపట్టడంలేదు.

భయపెట్టడానికికానీ, ఉద్రేకంతో కానీ ఆనాడు శ్రీప్రియను 'చంపేస్తాను' అని అన్న మాటను నిజం చేస్తే తప్ప ఈ సమస్య విడిపోయేలా లేదు.

కానీ నా జీవితం ? ఇప్పుడిప్పుడే నా చీకటి జీవితంలోకి వెన్నెల వెలుగులా చొచ్చుకురావడానికి ప్రయత్నిస్తున్న అమాయకురాలు, ఈ ప్రపంచంలో ఒక అభాగ్యురాలు అయిన చంద్రిక జీవితం ?

నా ఇంటికి నాలుగు ఇండ్ల అవతల ఉన్న ఓ చిన్న పెంకుటింటిలో ఉన్న పరంధామయ్య మేష్టారిగారి అమ్మాయి చంద్రిక. ఆయనకు ఆమె, ఆమెకు ఆయనా తప్ప ఈ ప్రపంచంలో వారికి మరెవరూ లేరు.

ఏదో స్కూలులో టీచరుగా పనిచేస్తూ వృద్ధాప్యంలో మంచానపడివున్న తన తండ్రిని ఆమె పోషించుకుంటూ ఉంది.

వెయ్యి మాటలతో తెలియచెప్పలేనటువంటి విషయాన్ని ఒక్క చూపుతో చెప్పవచ్చు. చూపులకు ఉన్న శక్తి, కళ్ళకున్న నేర్పు ఈ ప్రపంచంలో మరిదేనికీలేదు. అందువలననే నాకూ చంద్రికకూ మధ్య సుఖపరిచయం మాత్రమే ఉన్నా ఆమె నన్ను ప్రేమిస్తోందని నేను గ్రహించగలిగాను. నా స్టేటస్ చూసి ఆమె ఆ విషయాన్ని తన హృదయంలోనే దాచేసుకుందని కూడా నేను తెలుసుకోగలిగాను. కానీ ప్రేమించగల హృదయాల తాలూకు ఆకర్షణ ఎటువంటి పరిస్థితులలోనూ దాగదని ఆమెకు తెలియదు.

నన్ను గూర్చి చంద్రికకు ఎంత తెలుసునో, ఎంత తెలియదో నాకు తెలియదు. కానీ చంద్రికను గూర్చి ప్రతి విషయం నాకు తెలుసు ఆమె వ్యక్తిత్వం, ఆమె సంస్కారం నాకు నచ్చాయి. ఆమెను నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను ఇప్పుడు. నేను పెళ్ళి చేసుకుంటే ఆమె జీవితం ప్రశాంతంగా నడచిపోతుంది. నా జీవితానికీ ఒక అర్థం కనిపిస్తుంది.

సుజాత కాపురం బాగవడం కోసం శ్రీప్రియను హత్యచేసి జైలుకు వెళ్ళాలా ? ఎంతో కష్టపడి సంపాదించుకున్న నా ఈ పొజిషన్ అంతా వదులుకోవాలా ? ? లేక చంద్రిక ప్రేమను అందుకుని ఆమెతో జీవితాంతం ఆనందంలో తేలిపోవాలా ? నేనేది చెయ్యాలి ?

చాలా చెడ్డ రోజులలో నాకు అన్నం పెట్టిన సుజాత చేతులు ఒకవైపు, ప్రేమతో చేతులు చాస్తున్న చంద్రిక చేతులు మరోవైపు నన్ను విపరీతమైన సంఘర్షణకు లోను చేస్తున్నాయి. ఈ సంఘర్షణలోనే రోజులు గడచిపోతున్నాయి.

* * *

ఉదయం ఎనిమిది గంటలైంది.

నిన్న మధ్యాహ్నం సుజాత అన్న మాటలు నా చెవులలో గింగురుమంటున్నాయి.

"అన్నయ్యా, రేపు ఆఖరి పర్యాయం ఆయనను అడగదలచుకున్నాను. ఆయన నా మాట వినని పక్షంలో రేపే నా జీవితానికి ఆఖరి రోజు... పిల్లల్ని మీరు మా అన్నయ్య వద్దకు..."

తెగిపోయిన గాలిపటాలు

రాత్రంతా నిద్ర లేనందువల్ల నా కండ్లు మండుతున్నాయి.

చివరికి నా ఆలోచనలు తెగిపోయి ఒక నిశ్చయం ఏర్పడింది నా మనసులో. ఇక ఆలోచించి ప్రయోజనంలేదు అని అనుకుంటూ లేచి డ్రెస్ వేసుకున్నాను.

మధు ఏం జవాబిస్తాడో నాకు తెలుసు.

సుజాత చేతులు గెలిచాయి నా మనసులో.

బీరువాలోంచి విస్కీ బాటిలు తీసి రెండు పెగ్గులు గబగబా త్రాగేశాను గ్లాసులో పోసుకుని

డ్రింక్ అలా బాటం సిప్‌గా తీసుకోవడంవల్ల తలనొప్పి తగ్గిపోయి ఉత్సాహం వచ్చేసింది క్షణాల మీద.

మరో చిన్న సైజు బాటిల్‌లో విస్కీ నింపుకుని జేబులో వుంచుకుని బయల్దేరాను.

అంబాసిడర్‌లో కూర్చుని తలుపు మూశాను

క్రొత్తగాలి

కిటికి రెక్కల్ని తెరువ్—
గదిలోకి క్రొత్త గాలి వీస్తుంది
పీల్చి వదిలిన గాలిని
మళ్ళీ మళ్ళీ పీల్చుకొని
ఇంతవరకు ఏ విధంగానో బ్రతికినావ్

కానీ—అది ఇప్పుడు విషగాలి సుమా !
సులువుగా ప్రాణాల్ని తినేస్తుంది.
సువాసనలో దుర్గంధాన్ని కప్పిపుచ్చలేవ్

అందుకే—త్వరగా కిటికి రెక్కల్ని తెరువ్—
క్రొత్త గాలితోపాటు
క్రొత్త వెల్తురు అడుగువెడుతుంది గదిలోకి—

గదిలోంచి పాత గాలితో
పాత చీకట్లు గూడా పారిపోతాయ్ !

— **మహమూద్ పాషా**

హఠాత్తుగా నా కళ్ళలో నీళ్ళు సుడులు తిరిగాయి.

కారు స్టార్టుచేసి బాణంలా దూకించి చంద్రిక ఇంటి ముందు బ్రేకువేసి ఆపి హారను వాయించాను.

స్కూలుకు వెళ్ళడానికి తయారవుతోంది కాబోలు రెండు చేతులతో మొహానికి పౌడరు రాసుకుంటూ అలాగే గుమ్మంలోకి వచ్చి తొంగిచూసింది చంద్రిక.

ఆమెన్ని దగ్గరగా రమ్మని సైగచేస్తూ చెయ్యి ఊపాను.

ఆమె ఖంగారుగా, ఒకరకం ఆనందంగా, నెమ్మదిగా నడచివచ్చింది నా కారు దగ్గరగా.

ఆలోగా క్లచ్చి నొక్కి ఫస్ట్ గేర్ వేసుకున్నాను.

"చంద్రికా నన్ను క్షమించు ... గుడ్‌బై"

అంటూ ఆక్సిలేటరును త్రొక్కి క్లచ్చి వదిలాను. కారు ఒక్క ఉరుకులో ముందుకు సాగింది తెల్లబోతున్న చంద్రికను దాటుకుని.

ఎడంచేత్తోనే స్టీరింగ్ త్రిప్పుతూ, గేర్లు మారుస్తూ కుడిచేత్తో కన్నీరు తుడుచుకుంటూ 'చంద్రిక'తో నేను మాట్లాడిన మొదటిమాటా, ఆఖరిమాటా ఇదే కావచ్చు నా జీవితంలో అనుకున్నాను.

* * *

శ్రీప్రియ ఇల్లు తాళంపెట్టి వుంది.

చేతిగడియారం చూసుకున్నాను విసుగ్గా. ఎనిమిదీ ముప్పయి దాటుతోంది. నేను ఆలస్యాన్ని కాస్త సహించలేకుండా వున్నాను. ఆలస్యం అయేకొద్దీ నాలో శ్రీప్రియను చంపివేయగల స్థైర్యం, ఆత్మధైర్యం తగ్గిపోవచ్చు.

'కొంపదీసి ఆఫీసుగ్గానీ వెళ్ళిపోయిందా ?' అనుకుని మొదట భయపడ్డాను. కానీ ఆమె ఆమధ్య ఉద్యోగం మానేసిన విషయం జ్ఞాపకానికి వచ్చి, కొద్దిదూరంలో వున్న ఓ చెట్టు క్రింద కారు ఆపి నడచివచ్చి శ్రీప్రియ ఇంటి వరండాలో ప్రవేశించాను.

రెడ్‌విల్స్ సిగరెట్ వెలిగించుకుని వరండాలో అటూ ఇటూ పచార్లు చేస్తున్న నాకు కిటికీ దగ్గర ఓ మడుకు లాంటి ప్రదేశం కన్పించింది. 'సహజంగా ఇంట్లోంచి వెళ్ళేప్పుడు తాళంచెవులు అలాంటిచోట పెట్టి వెళ్ళే అలవాటు చాలమందికి వుంటుంది' అనుకుంటూ అప్రయత్నంగా ఆ మడుకులో చెయ్యిపెట్టి వెదికాను. నా ఊహ కరక్టు. అందులో తాళంచెవులు వున్నాయి.

అందుకుని తాళంతీసి ఇంట్లో ప్రవేశించాను. నిస్సంకోచంగా వంటగదిలోకి వెళ్ళి ఒక గాజు గ్లాసు, జగ్గుతో నీళ్ళు, కొన్ని బిస్కట్లూ పట్టుకుని హాల్లోకి వచ్చాను. కిటికీలన్నీ మూసి లైట్లు వెలిగించాను.

తరువాత నేను తెచ్చుకున్న విస్కీని కొద్దికొద్దిగా గ్లాసులో పోసుకుని నీళ్ళు కలుపుకుని త్రాగుతూ బిస్కట్లు తింటూ కూర్చున్నా.

నిముష నిముషానికీ నాలో సహనం తగ్గిపోతోంది. శ్రీప్రియ 'ఎంతకూ రాదేం ?' అనుకున్నాను.

సమయం ఎవరికోసమూ, ఎందుకోసమూ, ఎటువంటి పరిస్థితులలోనూ ఆగదు. నా వాచీలోని సెంటర్ సెకండ్ పరుగులుతీస్తోంది. నిముషాల ముల్లు కదులుతోంది నెమ్మదిగా.

* * *

పదిగంటలు దాటుతోండగా శ్రీప్రియ వచ్చింది యింట్లోకి.

"ఓ, మై సుధా ! ఏమిటింత తెల్లవారే మళ్ళీ వచ్చేశావు? ఐయాం వెరీ హేపీ" అంటూ.

గ్లాసులో మిగిలివున్న విస్కీని గొంతుకలో పోసుకుని ఠీవిగా లేచి నిలబడ్డాను.

"మీ...మీ...రా ?" అంది ఆమె.

"అవును నేనే" అన్నాను. నా కంఠస్వరం నాకే క్రొత్తగా విన్పించింది.

"ఎందుకు వచ్చారు ?" అని అడిగింది ఆమె చేతిలోని కాయగూరల ప్లాస్టిక్ బుట్టను ప్రక్కనే వున్న బల్లమీద వుంచుతూ.

"నిన్ను చంపెయ్యడానికి" అన్నాను. నా రక్తం ఉరకలువేస్తోంది. నా బుర్రమీద విస్కీ

ప్రభావం చాలాకు వేడి కూడా [illegible] చేస్తోంది

“ఒంపదలచుకున్న వాళ్ళను ఒద్దని వేసుకోవడం అవివేకం అనుకుంటాను” అంటూ హాలు మూలకు వెళ్ళి చెప్పుల షెల్ఫు దగ్గర చెప్పులు వదిలి ఇవతలకి వచ్చింది ఆమె.

ఈమె ఒక ప్రత్యేకమైన మనసు కలిగిన స్త్రీ. చావంటే సర్వసాధారణ విషయంగా భావిస్తోంది.

తెగిపోయిన గాలిపటాలు

రెండంగల్లో వెళ్లి ఆమెను సమీపించి రెండు చేతులతో ఆమె నున్నటి మెడను పట్టుకున్నాను.

నా కళ్ళల్లోకి చూస్తోంది ఆమె నిర్వికారంగా. ఆమె కళ్ళలో నదురూ బెదురూ లేదు.

“నేను మీకు ఎలాంటి అపకారమూ చెయ్యలేదు. నన్ను చంపి మీరేదో బావుకోవాలని అనుకుంటే భగవంతుడు మిమ్మల్ని ఎన్నటికీ క్షమించడు” అంది ఆమె

నా మనసులో మళ్ళీ సంఘర్షణ మొదలయింది. స్త్రీప్రియను హత్యచెయ్యడం ధర్మం కాదేమో ? అని కానీ మరుక్షణం తల విదిలించాను. కొన్ని విషయాలలో కఠినత్వం వహించి అధర్మంగా ప్రవర్తించక తప్పదు అనుకున్నాను. అదే క్షణాలలో నా చేతులు

బిగుసుకున్నాయి. నా బొటనవ్రేళ్ళు ఆమె పీకను కసిగా నొక్కేశాయి. రెండే రెండు నిముషాలలో ఆమె ప్రాణం గాలిలో కలిసిపోయింది.

అందమైన శ్రీప్రియ ముఖం ఇప్పుడు వెళ్ళుకువచ్చిన కనుగ్రుడ్లు, నాలికలతో భయంకరంగా వుంది. కోమలమైన, అందమైన ఆమె శరీరం ప్రేతకళతో తివాచీ మీద నిర్జీవంగా పడి వుంది.

కొద్ది క్షణాలు నాకు ఏదో మైకం కమ్మినట్లయింది. అయిపోయింది ... నా జీవితం ఇక యెంత భయంకరంగా వుంటుందో ఏమో? ఈ నిముషం నుండీ నేను ఒక హంతకుడ్ని.

శ్రీప్రియ నిర్జీవ ప్రతిమను చూస్తుంటే యెందుకో విపరీతమైన దుఃఖం, పశ్చాత్తాపం పుట్టుకువస్తున్నాయి నాలో.

మొహాన్ని చేతులతో కప్పుకుని ఐదు నిముషాల పాటు కరువుతీరా ఏడ్చేశాను.

"శ్రీప్రియా నన్ను క్షమించండి! నన్ను క్షమించండి; వచ్చే జన్మ అంటూ ఉంటే నేను చచ్చిపోయాక వచ్చే జన్మలో మీ తమ్ముడుగానో, మీ కొడుకుగానో పుడతాను" అంటూ శ్రీప్రియ పాదాలు పట్టుకుని కళ్ళకద్దుకున్నాను పదే పదే

టయిం చూసుకుని ఉలిక్కిపడ్డాను. వెంటనే వెళ్ళి సుజాతకు ధైర్యం చెప్పాలి. "మీరు ఇకపై హాయిగా ఉండవచ్చు." అని సుజాతకు చెప్పాలి మొదట అనుకుంటూ బయల్దేరాను.

రోడ్లమీద ఉన్న మనుషులను భయభ్రాంతులను చేస్తూ డెబ్బయి – తొంభయి కిలోమీటర్ల మధ్య వేగంతో నా కారు మధుమూర్తి ఇంటివైపు దూసుకువెళ్ళింది.

నేను కారు దిగి తలుపు మూసి రెడ్‌విల్స్ నోట్లో పెట్టుకుని సిగార్ లైటర్ కోసం పాకెట్లలో వెతుకుతున్నాను. ఇంతలో మధుమూర్తి పిల్లలు ముగ్గురూ పరిగెత్తుకువచ్చారు.

"బాబాయ్. బాబాయ్! ఉదయం నాన్నారు అమ్మను కేకలేసి వెళ్ళిపోయారు బాబాయ్. అమ్మ ఏమో దేవుడి గదిలోకి వెళ్ళి తలుపు వేసుకుంది. ఎంత పిలిచినా తలుపులు తీయడంలేదు" అని కలగా పులగంగా చెప్పసాగారు.

అదిరిపోయాను. కొంపదీసి నేను ఆలస్యం చేశానా? అని అన్పించింది. నా మెడమీది రోమాలు నిక్కబొడుచుకున్నాయి. సిక్త్‌సెన్సు ఏదో హెచ్చరిక చేస్తోంది.

పరుగుతీశాను ఇంట్లోకి.

"ముందు తలుపు తీయండి. నేను అన్నీ సరిజేసి వచ్చేశాను. ఇక మధుమూర్తీ, మీరూ హాయిగా ఉండవచ్చు." అని అరుస్తూ తలుపులు బాదసాగాను.

ఐదు నిముషాలు గడచినా తలుపులు తెరచుకోలేదు.

పనిమనిషీ, ప్రక్క ఇంట్లో ఉండే ముసలాయనా వచ్చి చేరారు నా దగ్గరకు. పిల్లలు బిక్కమొహాలు వేసుకుని చూస్తున్నారు.

బూటు కాళ్ళతో పిచ్చిపిచ్చిగా తన్ని తన్ని తలుపులు విరగ్గొట్టి తెరిచాను.

అవతలి దృశ్యం చూడగానే నా మెదడులో బాంబులు బ్రద్దలయ్యాయి. నా గుండెల్లో రైలు ఇంజన్లు ఢీకొన్నాయి. కండ్లు చీకట్లు కమ్మాయి.

పై కప్పులో సీలింగ్ ఫాన్ బిగించుకోవడాన్కి వేసి ఉంచిన 'యూ' క్లాంపుకు కట్టిన త్రాటికి వ్రేలాడుతూ ఉంది సుజాత శవం భయంకరంగా. ఆమె నాలికా, కనుగ్రుడ్లూ వెళ్ళుకువచ్చాయి. నాకు అన్నం పెట్టిన ఆ సుకుమారమైన చేతులు వాడిపోయిన తోటకూర కాడల్లా వ్రేలాడుతున్నాయి నిస్సారంగా.

"భగవంతుడు మిమ్మల్ని ఎప్పటికీ క్షమించడు." శ్రీప్రియ కంఠస్వరం నా చెవులలో ప్రతిధ్వనిస్తోంది.

భయంతో వణికిపోతున్న పిల్లల్ని ప్రక్కింటి ముసలాయనా, పనిమనిషీ అవతలికి లాక్కుపోయారు.

నేను గదిలోకి అడుగుపెట్టాను. ప్రక్కని గూట్లో కాగితం రెపరెపలాడుతోంది. అందులో ఇలా వుంది.

నా మరణానికి ఎవరూ కారకులు కారు. చాలకాలంగా వున్న భరించరాని కడుపునొప్పి మందులకు లొంగకపోవడం వలన ఆత్మహత్య చేసుకుంటున్నాను.

— సుజాతాదేవి.

"మీ కాపురం బాగవడంకోసం నేను నా జీవితాన్నే సర్వనాశనం చేసుకున్నాను. అయితే కొద్దిపాటి ఆలస్యానికి మీరెంత శిక్ష విధించారు? యెంత పని చేశారు?!" అని అడిగాను ఆమె శవాన్ని కన్నీటితో.

శవాలు యెక్కడ జవాబులు చెప్పగలవు?

నాకు కర్తవ్యం గుర్తుకువచ్చింది. సుజాత శవాన్ని ఆఖరిసారిగా చూసి, కన్నీరు తుడచుకుని గుండెదిటవు చేసుకో ప్రయత్నిస్తూ బయల్దేరాను.

ప్రక్క ఇంట్లోంచి పోలీసులకు ఫోన్ చేసి సుజాత ఆత్మహత్య విషయమూ, శ్రీప్రియ హత్య విషయమూ తెలియచేసి, "శ్రీప్రియ హంతకుడు మరో అర్ధగంటలో మీకు లొంగిపోతాడు" అని చెప్పి ఫోన్ పెట్టేశాను.

వైర్లెస్ కాల్ బుక్‌చేసి సుజాత అన్నను పిలిపించమని ప్రక్కింటి ముసలాయనకు చెప్పి అతని చేతికి రెండువందల రూపాయలు ఇచ్చాను. సుజాత అన్నగారి అడ్రసు ఆయనకు ఇచ్చి, గుండెలవిసేలా ఏడుస్తున్న మధుమూర్తి పిల్లల్ని సముదాయించి ఆఖరిసారి ముద్దుపెట్టుకుని, వెళ్ళి కార్లో కూర్చున్నాను.

అతివేగంగా కారును నడిపి నాలుగు నిముషాలలో విజయభారత్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ చేరుకున్నాను.

కారు తాళపుచెవులూ, నా రాజీనామా ఉత్తరమూ నా అసిస్టెంటు రాంసింగ్ చేతికి అందించి ప్రొప్రయిటరుకు ఫోనుచేసి చెప్పాను నేను రిజైన్ చేస్తున్నట్లు.

"నో ... మీరు రిజైన్ చెయ్యడాన్కి వీలులేదు. మీలాంటి సిన్సియర్ అండ్ హానెస్ట్ మేనేజరు మాకు వెంటనే దొరక్కపోవచ్చు. మీ రిజిగ్నేషను నేను కాన్సిల్ చేస్తున్నాను" అన్నాడు ఆయన.

నేను నవ్వాను.

"క్షమించాలి సార్. మీలాంటి సహృదయుల వద్ద పని చేసే అదృష్టం నాకు లేదు. ఇంకో గంట సమయం గడచిపోతే మీరే నన్ను రిజైన్ చెయ్యమని చెప్పవచ్చు. నా పరిస్థితులు అలాంటివి. అందుకే నేనే రిజైన్ చేస్తున్నాను ... ఎప్పటికీ మీ దృష్టిలో హానెస్ట్‌గా వుండిపోవాలనే ఆశతో!" అన్నాను.

"ఓ గాడ్. అంతటి విషమ పరిస్థితులలో వున్నారా? నావలన ఎలాంటి సహాయం కావాల్సి వచ్చినా తీసుకోండి. తప్పక చేస్తాను. సాయంకాలము గ్రాండుగా ఫేర్‌వెల్ పార్టీ అరేంజ్ చేస్తాను. అప్పుడు మీ రిజైన్..." అంటూ ఇంకా ఏదో అంటున్నారు ఆయన.

"థవుజండ్ అపాలజీస్ సర్! నేను దేన్నీ అందుకునే పరిస్థితులలో లేను. ఐయాం వెరీసారీ." అంటూ ఫోన్ పెట్టేసి కన్నీరు తుడుచుకున్నాను.

ఎంతో ఆనందాన్నీ, ప్రశాంతినీ, గౌరవాన్నీ, హోదానూ ఇచ్చిన ఈ కంపెనీతో నాకు ఋణం తీరిపోయింది.

అసలు ఈ ఊరితో, ఈ లోకంతో కూడా ఋణం తీరిపోవచ్చు నాకు యావజ్జీవ కారాగార శిక్షగానీ, ఉరిశిక్షగానీ పడితే.

బొమ్మల్లా నిలబడి విచిత్రంగా నన్నే చూస్తున్న ఆఫీస్ స్టాఫ్ కందరికీ గుడ్‌బై చెప్పి నా స్వంత మోటారు సైకిలు ఎక్కాను.

క్రమం పోలీసు స్టేషనువైపు సాగిపోతున్న నాకు మధుమూర్తి ఎదురయ్యాడు తన స్కూటరు మీద. అతన్ని చూడగానే నేను మోటారుబైకును ఆపాను. అతనూ నా దగ్గరగా వచ్చి ఆగాడు.

"శేఖర్, చివరికి ఓ నిర్ణయానికి వచ్చాను ఈ అశాంతినీ, ఈ సంఘర్షణనూ భరించలేక. నీవే గెలిచావురా మొత్తానికి. శ్రీప్రియ జీవితానికి ఏదయినా ఒక దారిని చూపించి ఆమెను వదులుకో దలచుకున్నాను. ఈ విషయం చెప్పడానికే సుజాత దగ్గరకు, ఇంటికి వెళ్తున్నాను" అన్నాడు.

నవ్వాలో ఏడవాలో తెలియని పరిస్థితి అంటే ఇదే కాబోలు అన్పించింది.

బ్రేకుమీద ఉన్న కుడికాలును నేలమీద ఉంచి ఎడం కాలితో ఫస్టుగేరు వేసుకున్నాను.

"మధూ! పిల్లల్ని నీ కంటి పాపలుగా చూసుకో, గుడ్‌బై" అంటూ కుడిచేత్తో ఆక్సిలేటర్ని త్రిప్పి, ఎడంచేత్తో క్లచ్చి లివరును వదిలాను.

"శేఖర్, శేఖర్" అని అరుస్తున్న మధుమూర్తిని దాటుకుని వేగంగా పరుగులు తీసింది జావా పోలీస్టేషనుకేసి.

నాకు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మాత్రమే పడుతుందనీ, శిక్ష అనుభవించడాన్కి వెళ్ళే నన్ను చంద్రిక కలుసుకుని "మీకోసం, ఎన్ని సంవత్సరాలయినా, ఎంత కాలమైనా ఎదురు చూస్తాను." అని నాతో చెపుతుందనీ అప్పట్లో నాకు తెలియదు.

(అయిపోయింది)





శ్రీమతి యిందిరాగాంధీ ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే అభినందన పరంపర అందుకుంటున్న దృశ్యాలు మొదటి చిత్రంలో ప్రధానమంత్రి ప్రక్కన శ్రీమతి నాగరత్నమ్మగారు, రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డిగారు రెండవచిత్రంలో శ్రీమతి గాంధీని అభినందిస్తున్న ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖామంత్రి శ్రీ సరోజిని పుల్లారెడ్డిగారిని చూడవచ్చును. (ఫొటోలు : శ్రీధర్)

"రాహువు-కేతువు"లో పల్లీయులను పీక్కుతినే పరమదుర్మార్గులు

తిన్నెమీద డాక్టర్, నాయుడు, పూజారి కూర్చొని వున్నారు. ఎదురుగా ఆడ—మగ కూలీలు కొందరు నిలుచొని ఉన్నారు. పూజారి శాస్త్రి లెక్కలు చూసి, "వీరయ్య... వీడికీ, వీడి కొడుక్కీ కలిపి మొత్తం పది రోజులకుగామా నూట ఇరవై రూపాయలొస్తుంది," అన్నాడు.

"డాక్టర్‌గారూ! మీ లెక్క చెప్పండి," అన్నాడు నాయుడు.

డాక్టరు ఏదో పుస్తకం తిరగేసి, "1979 డిసెంబర్ 12వ తేదీ నుండి 15వ తేదీ లోపు వీడి భార్య మూడుసార్లు తలనొప్పి మందు తీసుకెళ్లింది. వీడి కొడుక్కి కాలు దెబ్బ తగిలి నప్పుడు ఆరుసార్లు కట్లు కట్టడం జరిగింది మొత్తం అరవై మూడురూపాయలండి," అన్నాడు

"శాస్త్రిగారూ! మీ లెక్క చెప్పండి," అని నాయుడు అనేసరికి "అమ్మవారి దీపారాధన ఖర్చు—రెండు. అర్చన ఖర్చు—ఐదు. నైవేద్యం తాంబూలాలకు — రెండు ఉత్సవాలకుగాను — పది.. వెరసి పందొమ్మిది రూపాయలండి," అన్నాడు శాస్త్రి.

"వడ్డీ లెక్క చెప్పండి," అన్నాడు నాయుడు మళ్ళీ.

శాస్త్రి మరో పుస్తకం తీసి చూసి, "ముప్ఫై రూపాయలండి," అన్నాడు.

వీరయ్యకు రావలసిన 120 రూపాయల కూలీలో 112 రూపాయలు పోను ఎనిమిది రూపాయలు తీసి, వీరయ్య చేతిలో పెట్టాడు నాయుడు.

వీరయ్య కిక్కురుమనకుండా ఆ డబ్బుతో వెళ్లిపోక తప్పిందికాదు. అలాగే రామయ్య అనే వ్యక్తి కూలీని పందొమ్మిది రూపాయలు ఆలయం ఖర్చుకింద ఇవ్వాలంటే అతనికి కోపం ఆగింది కాదు. "ఎందుకియ్యాలంటా?" అన్నాడు.

"ఆ మాటంటారనే కొలువలు కాంట్రాక్టు తీసుకొని, మీచే పని చేయించి, మూతపడిన ఆలయాన్ని తెరిపించి, పూజా పునస్కారాలు చేయిస్తున్నాను. ఎందుకు? గ్రామ క్షేమం కోసం. రామయ్యా, దేవతకు కోపం వస్తే..." అంటూ నాయుడు వాక్యం పూర్తిచేసేలోగా "దేవతైతే మాత్రం — కూకుంటే కూడు పెట్టుద్దా? కష్టం చేసేవాళ్ళ కండల్లోనే దేవుడుండాడు, బాబూ! పూజలూ వద్దు, పెసాదాలూ వద్దు. మా డబ్బు మాకు పడెయ్యండి," అన్నాడు రామయ్య


"ఎన్నికలప్పుడు మన అపోజిట్ జెండా ఊరేగించింది వీడేనా శాస్త్రీ? —ఆ ప్రభావం," అంటూ రామయ్య చేతికి డబ్బిచ్చి, "అవసరం వచ్చినప్పుడు నువ్వే వస్తావ్ 'గుడికి,'" అని పంపించేశాక నాయుడు "శాస్త్రీ! శేషుడికి ఎన్ని పడగలు?" అన్నాడు.

"వెయ్యి... పాపం — ఆ విషయం వాడికి తెలియదు," అన్నాడు శాస్త్రి.

"తెలియజెప్దాం," అంటూ పళ్ళు పటపట లాడించాడు నాయుడు

రావు గోపాలరావు (నాయుడు), అల్లు రామలింగయ్య (పూజారి శాస్త్రి), నూతన్‌ప్రసాద్ (డాక్టర్)గా పాల్గొన్న పింజల సుబ్బారావు సమర్పించే బాలాజీ ఆర్ట్స్ "రాహువు—కేతువు" వర్ణాల చిత్రంలో నరసింహరాజు, జ్యోతి, హలం, ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి (హరిజన్) ఇతర ముఖ్య పాత్రధారులు. పి బాలాజీ నిర్మాత. సత్యం సంగీత దర్శకుడు. పి యస్. ప్రకాష్ ఛాయాగ్రాహకుడు. రచన, దర్శకత్వం · పేరాల.

'కక్ష'లో శోభన్‌బాబు, శ్రీదేవి



లక్ష్మిలో

ఆడదంటే అదిరే అంజనేయులు

తాపీగా చుట్ట తాగుతూ కూర్చొన్న హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు (అల్లు రామలింగయ్య) "తిరుపాలూ! నీకు పెళ్ళయిందటోయ్?" అని అడిగాడు అక్కడికొచ్చిన ఓ కానిస్టేబుల్‌ని

"చేసుకుందామనుకున్నాను, సార్! కాని, తీరా ముహూర్తం పెట్టిన మూడోనాటికే ఆ అమ్మాయి చచ్చిపోయింది, సారూ" అన్నాడు తిరుపాల్.

"అందుకే నువ్వు బతికున్నావు లేకపోతే నువ్వు వెళ్ళిపోయేవాడివి. భగవంతుడు నీ నుదుటి మీద కానిస్టేబుల్ కావాలని మాత్రమే రాయలేదు. హాయిగా హోటలు భోజనం చేస్తూ దొంగల్ని కాపలా కాస్తూ బతకమని రాశాడు," అన్నాడు ఆంజనేయులు

"ఏం బతుకులే, సారూ. ఆ రెండో నెంబరు ఆడ ఖైదీ మనల్ని బతకనిచ్చేలా లేదు. ఒకటే అల్లరి. ఆవిడకు కడుపు నొప్పంటుంది, సార్! నాకేం తెలీదు సార్! మీరు వచ్చి చూడకపోతే సిక్‌లీవ్ పెట్టి ఇంటికెళ్ళిపోతాను"

"ఒరేయ్, ఒరేయ్! అందరూ కలిసి నన్ను ఆడదానికి బలి చేస్తున్నారు కదా.. సరే పద!"

ఇద్దరూ ఓ సెల్ దగ్గరికి వెళ్ళేసరికి అక్కడ ఖైదీగా ఉన్న లక్ష్మి (జయచిత్ర) బాధగా మూల్గసాగింది. ఆంజనేయులు ఆమె ముఖంలోకి చూడకుండా నేలకేసి చూస్తూ, "ఏంటమ్మా, ఏదో కడుపునొప్పి అన్నావట?" అడిగాడు.

"కడుపు నొప్పి అక్కడ కాదండి. ఇక్కడ."

"అంతకంటే పైదికి చూడలేను"

"ఈ గదిలో దోమలు కరిచేస్తున్నాయండి. నా మొహం ఎలా కుట్టినాయో చూడండి... అబ్బబ్బ! ఈ చేతులనిండా నల్లులు కుట్టేశాయండి దద్దుర్లెక్కిపోయాయి చూడండి.. ఈ గదంతా చీమలండి పడుకుంటే మెడంతా కుట్టేశాయండి. నా మెడ చూడండి... ఈ గదిలో కిచకిచ – ఒకటే ఎలుకలు..." అంది లక్ష్మి పెంకెగా.

"బతికి బాగుంది, నాకు పెద్ద పదవి వస్తే జైలు గదుల్ని ఎయిర్‌కండిషన్ చేయించి, ఊదొత్తులు వెలిగించి పెడతాను. చాలా?" అని ఆంజనేయులు విసుక్కొని, ఆమె ముఖం చూడకుండానే జారుకున్నాడు.

లక్ష్మి విస్తుపోతూ అక్కడే ఉన్న తిరుపాలుతో "ఏమిటయ్యా, మీ ఆంజనేయులు బొత్తిగా మడి కట్టుకున్నట్టున్నారు?" అంది.

"ఆయన పెద్ద వీరాంజనేయ భక్తుడండి. ఆడదాన్ని చూస్తే ఆ రోజులు ఉపవాసం చేస్తాడు. పెద్ద బయస్థుడు," అంటూ తిరుపాలు వెళ్ళిపోయాడు.

లక్ష్మి సాలోచనగా "ఆహా! అదా సంగతి? ఇతని సంగతి నేను చూస్తాను," అంటూ తల పంకించింది.

బి. వి. ప్రసాద్ దర్శకత్వంలో లక్ష్మణ్‌ప్రసాద్



'కాళి'లో సీమా, రజనీకాంత్

నిర్మించిన అశ్వినీ చిత్రవారి "లక్ష్మి" చిత్రానికి గొల్లపూడి, చక్రవర్తి, ఆర్. రామారావు, కందస్వామి, దేవినేని బ్రహ్మానందరావు తెరవెనుక కృషి చేశారు ఎ. నాగేశ్వరరావు సహనిర్మాత

ఎ. ఎన్. ఆర్. సమర్పించే మూడు భారీ వన్నెల చిత్రాలు

ఏటా మూడు చిత్రాలను రూపొందించడానికి నిశ్చయించారు ఎ. ఎన్. ఆర్.

దాసరి చిత్రీకరణలో ఎ. ఎ. కంబైన్స్ "బుచ్చిబాబు" వన్నెల చిత్రం మార్చి 14 న విడుదలవుతుంది ఎ. ఎన్. ఆర్., జయప్రద, గుమ్మడి, ?లం, మోహన్‌బాబు, రావికొండలరావు, గీత, రాంబాబు, నిర్మల, సూర్యకాంతం పాల్గొన్న సంపూర్ణ హాస్యభరిత చిత్రమిది.

ఫిబ్రవరి 25 నుంచి సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో అన్నపూర్ణ స్టూడియోస్ ప్రారంభించే వన్నెల చిత్రంలో ఎ. ఎన్. ఆర్. ద్విపాత్రాభినయం విశేషాకర్షణ. జయసుధ, మోహన్‌బాబు, ప్రభాకరరెడ్డి, ధూళిపాళ, దీప, నిర్మల ప్రధాన తారాగణం. జంధ్యాల, చక్రవర్తి, సెల్వరాజ్ వగైరా సాంకేతికవర్గం.

ఎ. ఎన్. ఆర్. జన్మదినోత్సవ సందర్భాన సెప్టెంబర్ 20 న దాసరి చిత్రీకరణలో ప్రారంభమయ్యే అన్నపూర్ణా స్టూడియోస్ వన్నెల చిత్రంలో ఎ. ఎన్. ఆర్. సరసన శ్రీదేవి నాయిక.

"డాక్టర్ మాలతి"

''మార్చి 2 నుంచి కాకినాడకు 8 మైళ్ళ దూరంలో వున్న వేళంగి వద్ద ఒకే షెడ్యూల్‌లో పూర్తవుతుంది,'' అన్నారు శ్రీ గురురాజా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ పతాకంలో ఫై వన్నెల చిత్రాన్ని నిర్మించే బి. ఆర్. కె. రావు, వి. ఎస్. ఆర్. చౌదరి. చలనచిత్ర పరిశ్రమలో చిరకాలంగా వివిధ శాఖలలో క్షుణ్ణంగా అనుభవం గడించిన అట్లూరి మధుసూదనరావు ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు రాసి దర్శకత్వం నిర్వహిస్తున్నారు. మద్దిపట్ల సూరి స్క్రిప్ట్‌ను సూపర్‌వైజ్ చేస్తున్నారు. లక్ష్మీకిరణ్ సంగీత దర్శకుడు. తొలి గీతం ఫిబ్రవరి 1 న దర్శక నిర్మాత బి. విఠలాచార్య ఆశీస్సులతో రికార్డ్ చేయబడింది. శ్రీధర్, నారాయణరావు, సాక్షిరంగారావు, పొట్టిప్రసాద్, పవన్‌కుమార్, సువర్ణ, ఝాన్సి, మణిశ్రీ, పుష్పకుమారి, సావిత్రి, కల్పనారాయ్, బేబీ సరస్వతి వగైరా నటవర్గం. ఎస్ వెంకటరత్నం పర్యవేక్షణలో ప్రభాకర్ ఛాయాగ్రాహకుడు. కె. ఎ నాగేశ్వరరావు సంకలనకర్త. పి. రాజగోపాల్ చీఫ్ ప్రొడక్షన్ కంట్రోలర్.



'ఇదే నా సవాల్'లో లక్ష్మిశ్రీ


సినిమా

"మరో మాయాబజార్"

''ఫిబ్రవరి 10 నుంచి మార్చి 15 వరకు హైద్రాబాద్‌లో ఒకే షెడ్యూల్‌లో పూర్తవుతుంది,'' అన్నారు యునైటెడ్ ఆర్ట్స్ మూవీస్ వారి ఫై చిత్రానికి దర్శకత్వం నెఱపే సి. ఎస్. రావు. ఇందులో రూప, గోకిన రామారావు, మాడా, పి. జె శర్మ, పి. ఎల్. నారాయణ, ఎం. సుజాత, కృష్ణవేణి ఇంతవరకు ఎన్నికయ్యారు. ఆదివిష్ణు రచయిత. సత్యం స్వరకల్పనలో పంచనాదం గీతాలు రాశారు. ఆర్. రామారావు ఛాయ, హనుమంతరావు కూర్పు, జయదేవ్ సహకార దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

ఎ. ఎన్. ఆర్., కృష్ణ కలిసి నటించే చిత్రం

''హేమాహేమీలు'' తర్వాత ఎ. ఎన్. ఆర్., కృష్ణ కలిసి నటించే వన్నెల చిత్రాన్ని లోగడ ''ఎదురులేని మనిషి, యుగపురుషుడు'' చిత్రాలను నిర్మించిన వైజయంతీ మూవీస్ అశ్వనీదత్ నిర్మిస్తారు. జంధ్యాల రచయిత. మహదేవన్ సంగీత దర్శకుడు. ''సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకు షూటింగ్ జరుగుతుంది,'' అన్నారు దర్శకత్వం నెఱపే కె. బాపయ్య.



మహిళాలోకానికి మరో
ఆణిముత్యం!
శ్రీకుమారస్వామి ఫిలింస్
మహాలక్ష్మి
నిర్మాత:
జ్యోతి కుమారస్వామి
ఈస్ట్మన్ కలర్
కథ-స్క్రీన్ ప్లే
దర్శకత్వం:
రాజాచంద్ర
నిర్వహణ: పుష్పదంత్
SREE PUBS
విడుదల:
వీనస్ మూవీస్
లక్ష్మీచిత్ర శ్రీలక్ష్మీచిత్ర

1979 లో హిందీ చిత్ర రంగ విశేషాలు !

1. నటుడు దిలీప్‌కుమార్ ఒకేసారి మూడు చిత్రాల్లో (క్రాంతీ, శక్తి, నసమ్) పనిచెయ్యడం అపూర్వ విశేషంగా పేర్కొనవచ్చు.

2 మిథున్, రంజీతాలు జంటగా సుమారు ఆరవై చిత్రాలకు ఎన్నికైనారు.

3 కర్తవ్య, అమర్‌దీప్ చిత్రాల ద్వారా ధర్మేంద్ర, రాజేష్‌ఖన్నాల పునర్దర్శనం. అగ్రనటీమణులుగా ఒకనాడు వెలిగిన నూతన్, వహీదా, ఆశాపరేఖ్, మాలాసిన్హాలకు మళ్ళీ పని దొరికింది

4 "ప్రభాత్ ఫిలిం కంపెనీ" స్వర్ణోత్సవం వి. శాంతారాం అధ్యక్షతన జరిగింది. 9–2–79 న కీర్తిశేషుడైన రాజాపరంజిపేని ఈ ఉత్సవంలో సంస్మరించారు.

5. హిందీ చిత్రరంగంలో మృత్యువాతబడ్డ ప్రముఖులలో కుందన్‌కుమార్, నిర్మలాసురేష్, మన్‌మోహన్, కరన్‌దివాన్, ఎ కె నడియాడ్ వాలా, నక్రూ మొదలగువారున్నారు.

6. అభినేత్రి జహీరా హిందీ చిత్రాలకి సెలవ్‌కొట్టి లండన్‌లో వివాహ మేర్పరచుకుంటున్నట్లు ప్రకటించింది.

7. ఇచల్ కరంజీఫాయ్ ఫౌండేషన్ వారు లతామంగేష్కర్‌కి "రాష్ట్రభూషణ్" అవార్డు యిచ్చారు. లతామంగేష్కర్ 50 వ జన్మదినోత్సవం సెప్టెంబరు 28 న జరిగింది.

8. ఋషికపూర్ – నీతూసింగ్, కుమార్ గౌరవ్ – రీమారాజ్‌కపూర్‌ల వివాహ నిశ్చితార్థాలు జరిగాయి. (ఈ ఏడాది రిషి, నీతూల పెళ్ళి జరిగింది).

9. హమ్ కిసీసే కమ్ నహీ, ముకద్దర్‌కా సికందర్ చిత్రాల పాటల రికార్డులు విరివిగా అమ్ముడైనందుకు ఆ చిత్రాల నిర్మాతలకీ, సంగీత దర్శకులకీ హెచ్. ఎం. వి. కంపెనీవారు బంగారు ధ్వనిముద్రికలు ప్రదానం చేశారు. లతామంగేష్కర్ అవిరళకృషికి ప్రతిఫలంగా ఆమెకి ప్లాటినమ్ ధ్వనిముద్రిక ప్రదానం జరిగింది.



'గురు'లో ప్రభాకరరెడ్డి

10. దర్శక నిర్మాత టి. పి రాల్మాన్ ఇంగ్లీషు – హిందీ భాషల్లో బారీయెత్తున "అశోకా ది గ్రేట్" చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

11. భారతదేశపు ప్రథమ అంతర్జాతీయ బాలల చిత్రోత్సవం 7–12–79 న బొంబాయిలో జరిగింది.

12. మృణాల్ సేన్ బెంగాలీ చిత్రం 'పరశురామ్'కి మాస్కో అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో రజత పతకం లభించింది.

13. 1979 లో 'నట్‌వర్‌లాల్' చిత్రంలో అమితాబ్ బాలల గురించి పాడిన పాట రికార్డు ఎక్కువగా అమ్ముడుపోయింది. కసమేవాదే, జుర్మానా, నట్‌వర్‌లాల్ చిత్రాలు విజయాన్ని సాధించాయి. గ్రేట్ గాంబ్లర్, ఎనిమిదేళ్ళుగా పడివున్న మంజిల్, కాలాపత్తర్ చిత్రాలు అపజయాన్ని ఎదుర్కొన్నాయి


14. దక్షిణాది తారలు శ్రీదేవి, జయప్రద హిందీ చిత్రాలలో నాయిక పాత్రలని పోషించారు. ఇద్దరు కెనడియన్ తారలు సేలీహోమిక్, పావులా లిండ్సేలు లవ్ ఇన్ కెనడా, గోధూళి చిత్రాలలో కన్పించారు

15. 7 వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం ఢిల్లీలో జరిగింది.

– మాస్టర్ రచ్చభూమేశ్వర్ ★

(గత సంచిక తరువాయి)

14



కాఫీ త్రాగి, బజార్లో కొచ్చిన హరికృష్ణకు, మనస్సు వెనక్కు లాగుతుంటే, కాళ్ళు ముందుకు లాక్కెళుతున్నాయి.

అయితే బ్యూటీయే సంధ్యారాణియా? సంధ్యారాణి అని తన చెల్లి చెబుతుంటే, ఇంకా ఎవరో అనుకున్నాడు తను. హఠాత్తుగా సంధ్యారాణి అన్న పేరు ఎంత మధురంగా తోస్తున్నది? సంధ్యారాణి! బ్యూటిఫుల్ నేమ్, టు ఏ బ్యూటిఫుల్ డేమ్!

ఎంత చిత్రం ?! తను విజయవాడ పెండ్లి చూపులకు వెళ్తుంటే రైలులో కనబడింది. తలవంచుకుని పుస్తకం చదువుకుంటున్నది. తను సంధ్యారాణిని పెండ్లికుమార్తెగా ఊహించుకున్నాడు పెండ్లికుమార్తెగూడా, సంధ్యారాణివలె ఉంటుందన్న ఆశ వెర్రిగా తన మనస్సును పట్టుకుంది. తీరా ఆ స్వరూపను చూశాక, సంధ్యారాణిని చూసిన కండ్లు నెప్పిపుట్టాయి. అప్పటినుండే ఈ సంధ్యారాణి రూపం, అందానికి ఒక ప్రతీకవలె, తన మనస్సులో నిలిచిపోయింది. ఆ తరువాత రెండు మూడుసార్లు బజార్లో ఎదురుపడి తన ఆశలకు ఊపిరి పోసింది. ఈ రోజున ఇంట్లోనే ప్రత్యక్షం అయింది. ఎంత లక్? ఎంత కోఇన్సిడెన్స్?

కానీ... కానీ... ఆ పుండరీకాక్షయ్య సైంధవుడిలాగా అడ్డు తగులుతున్నాడు. వాడు అమ్మకు చెప్పిన అబద్ధం, అమ్మ వాడి పక్షం అయిపోయింది. తను ఈ పెండ్లి చేసుకోకుంటే మల్లికకు పెండ్లి కావటం అసంభవం! తనకింకా నాలుగైదేండ్లదాకా మల్లికకు పెండ్లి చేయగల స్తోమత ఉండదు! అంతదాకా ఆగాలంటే అమ్మ ఒప్పుకోదు

సంధ్యారాణి అక్కడ ఉండగనే అమ్మ ఈ పెండ్లిసంబంధం విషయం ఎత్తింది. ఆ అమ్మాయి ఏమనుకుందో? అయినా నచ్చలేదని చెప్పానుగదా? ఆ మాటలు సంధ్యారాణి విని యుండదా? వింటే? ఏమనుకుని వుంటుంది?

అసలు ఈ సంధ్యారాణి, ఆ స్వరూపరాణి అందగత్తె అని ఎలా చెప్పింది? స్నేహితురాలి మేలును కోరి అలా అన్నదా? ఏమైనా సంధ్యారాణి మంచిపిల్ల! తన నోటితో సాటి స్త్రీని గురించి మంచిగా మాట్లాడింది. ఆ మాటలు పట్టుకుని, అమ్మ తనను సతాయిస్తున్నది. అమ్మనూ, చెల్లెని ఓసారి విజయవాడ వెళ్లి స్వరూపరాణిని చూసి రమ్మంటే? కట్నం మోజులో, చెల్లి భవిష్యత్తును మనస్సులో పెట్టుకుని స్వరూపరాణిని తనకు అంటకడుతుందా? కాదు! అమ్మకు నచ్చచెప్పాలి! 'అమ్మా! మీ అన్నాచెల్లెళ్లది ఒకటే బుద్ధి! మీ అన్న మూగికొడుకును మల్లికకు కట్టబెట్టాలని చూస్తున్నాడు. నీవు చెల్లి భవిష్యత్తుకోసం నన్ను అన్యాయం చేస్తున్నావు—' అని అంటే? అమ్మ నట్టుదలలోని అన్యాయం ఆమె అర్థం చేసుకోలేదా?

అమ్మకు నచ్చచెప్పాలి! చేసుకుంటే మంచి పెండ్లిండ్లే చేసుకోవాలి! లేకుంటే, ఇలా అవివాహితులుగా ఉండిపోవడమే మంచిది!

ఇలా రకరకాలుగా ఆలోచించుకుని, తిరిగి తిరిగి ఇంటికి ఇల్లు చేరాడు హరికృష్ణ. ఆరుబయట మంచాలు వేరుబడి వున్నాయి. ఒకదాని మీద మల్లిక, భ్రమరాంబ కూర్చునివున్నారు. రెండో మంచం మీద హరికృష్ణ కూర్చున్నాడు. పంచలో లైట్ మందంగా వెలుగుతున్నది.

"ఒరే! హరీ! ఇది విన్నావట్రా?"

"ఏంటమ్మా?"

"ఆ పుండరీకాక్షయ్య పరమ పుండాకోర్ టట!"

హరికృష్ణ ఉలిక్కిపడి, "ఏంటమ్మా! నీవనేది?!"

"అవునా! ఆ పుండరీకాక్షయ్య టక్కరి! సరే! ఈ సంగతి చెప్పు? లెక్చరర్ ఎక్కువా? బ్యాంక్ అసిస్టెంటు ఎక్కువా?"

"లెక్చరరే! ఎం. ఎ. చేయాలి, లెక్చరర్ ఉద్యోగం రావాలంటే!"

"అయితే పుండరీకాక్షయ్య తన కూతుర్ని నీకిచ్చి పెండ్లిచేసి, మల్లికకు లెక్చరర్‌ను తెస్తాడా?"

"తెస్తాడని నీవే చెప్పావుకదమ్మా! ఆయన మనసున్న మనిషంటివి! మన కష్టగాథలు విని కరిగిపోయాడంటివి. ఆయన ఆపదుద్ధారకుడంటివి. ఇండియాలో అలాంటి మనిషి లేడంటివి! నేను నిజమేకామాలు అని అనుకున్నాను."

"బ్యాంకు ఉద్యోగం మంచిది మంచిది అంటే నేను ఏమోననుకున్నాను... కానీ, లెక్చరర్ ఉద్యోగం కంటే చిన్నది అనుకోలేదురా! ఆ పుండరీకాక్షయ్య టక్కరివాడని ఎడమర్చి ఆ సంధ్యారాణి చెబుతుంటే, అరిటిపండు వలిచి చేతిలో పెట్టినట్లు అర్థం అయింది."

"అంతేలే అమ్మా! మొన్నటికి మొన్న ఆ పుండరీకాక్షయ్య చెప్పాడని, దుంపతెంచితివి. నిన్నటికి నిన్న సంధ్యారాణి, స్వరూపరాణి అందగత్తె అని చెప్పిందని చంపుకుతింటివి. మళ్లీ ఈరోజు ఆ సంధ్యారాణి చెప్పిందని, ఆ పుండరీకాక్షయ్యను ఆడిపోసుకుంటుంటివి. ఇలా ఊళ్లో వాళ్ల మాటలు విని, మా మాటలను నీవు ఖాతరు చేయకుండ ఉంటివి! నీకు ఇంట్లోవాళ్లకంటే వెలుపలివాళ్లే అప్తులులే!"

భ్రమరాంబ బాధగా అన్నది. "నిజమేరా! మీకు పెండ్లిండ్లు త్వరగా చేయాలని ఆత్రత పడుతున్నాను. నా బాధలు నీకు తెలియవు. మీ మామయ్య సింహస్వప్నంలాగా నన్ను భయపెడుతున్నాడు. ఈ కాపురాన్ని ఎక్కడ ముక్కలు చెక్కలు చేస్తాడోనని భయపడుతున్నాను!"

"అమ్మా! నీవు దిగులుపడకు! మామయ్య మనలను ఏమీ చెయ్యలేడు!"

"లేదు నాయనా లేదు! వాడు దుర్మార్గుడు. వాడు..."

"ఏం భయపడకమ్మా! ఏదో పర్మనెంటు ఉద్యోగం వచ్చింది. కొంతకాలం హాయిగా బ్రతుకుదాం! అయిననాటికి పెండ్లిండ్లు అవుతాయి! త్వరపడి తెలియని కష్టాలను ఎందుకు నెత్తిన వేసుకోవాలి?"

"నీకు తెలియదు నాయనా నా ఆరాటం! మీకు పెండ్లిండ్లు కాకుంటే ..."

"అమ్మా! ఆరాటపడకు. నిదానంగా, అన్నీ జరుగుతాయి!"

"ఊఁ!" అంటూ మూలిగింది భ్రమరాంబ, అయిష్టంగా.

జరిగిన కథ – 9 : సంధ్య, స్వరూపరాణి స్నేహితురాండ్రు. సంధ్య గుంటూరులో టైపిస్టుగా పనిచేస్తోంది. ఆరోజు స్వరూపరాణి పెండ్లిచూపులు అవటంవలన రోజాకంటే ముందుగా విజయవాడకు వస్తున్న సంధ్య ట్రయిన్‌లో పెండ్లికొడుకు హరికృష్ణను చూసి, అతను స్వరూపరాణికి తగడను కొంటుంది. అతన్ని తన ప్రక్కన ఊహించుకొని ఆనందిస్తుంది. హరికృష్ణ విషయంలో ఎటూ తేల్చి చెప్పలేకపోతుంది స్వరూపరాణి. సంధ్య హరికృష్ణ ఇంటికి వెళ్ళి అతని తల్లి భ్రమరాంబను, చెల్లి మల్లికనీ తన వాక్చాతుర్యంతో ఆకట్టుకొంటుంది. గిరిజ తన జీవితంలో జరిగిన మరుపురాని సంఘటనను ఒక కథగా వ్రాసి చదవమని సంధ్యకిస్తుంది. ఆ కథను చదివిన సంధ్య బాధపడి, దాని ఆఖరు పేరాను కొంచెము మార్చి వారపత్రికకు పంపిస్తుంది. హరికృష్ణ, స్వరూపరాణిని పెండ్లి చేసుకోవటానికి ఇష్టపడడు. అతను సంధ్యకు పెండ్లి అయిందో లేదో తెలుసుకోవటానికి అనేక ప్రయత్నాలు చేస్తుంటాడు. హరికృష్ణను తనవాడిగా చేసుకోవటానికి కృషి చేస్తూంటుంది సంధ్యారాణి. ఆదర్శభావాలు గల యువకుడు గిరిబాబు. కట్నం లేకుండా ప్రేమించి పెండ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు.

కొద్ది క్షణాలు, అంతా మౌనంగా ఉన్నారు.

"ఏ మాటకామాటే చెప్పుకోవాలిరా! ఆ సంధ్యారాణి చాకులాంటి పిల్ల!"

హరికృష్ణ మౌనంగా ఉంటే, మల్లిక అందుకుంది. "కాదు. నట్స్ లాజు! బుర్ర తక్కువ! దృష్టి లోపం! జడ్జిమెంటు పవర్ తక్కువ – కదూ అన్నయ్యా?"

"ఏయ్ మల్లికా!" బెదిరిస్తున్నట్లుగా అన్నాడు హరికృష్ణ.

"ఏమండీ అన్నయ్యగారూ! మీరు, మీ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి, సంధ్యారాణికి ఆ ఉద్యోగం ఇప్పించండి! లేకుంటే బ్యాంకులు దివాలా తీస్తాయి. దేశ ఆర్థికవ్యవస్థ కుంటుపడుతుంది."

"ఏయ్, మల్లికా! ఆపు నీ వెటకారాలు. నాకింకా అనుమానమే! ఆ సంధ్యారాణి ఎవరో మాయలమారిలాగా ఉంది. మత్తుమందు చల్లుతుందనుకుంటాను మీ అమ్మా కూతుళ్ల నిద్దర్నీ, ఇష్టం వచ్చినట్లు ఆడిస్తున్నది."

"కాదురా! ఆ అమ్మాయి చాలా మంచిపిల్ల, తెలివిగలది. ఆ పిల్లే గనుక ..." అంటూ చప్పున ఆగిపోయింది, భ్రమరాంబ.

"ఊఁ! ఆ పిల్లే గనుక ...?" ప్రశ్నించింది మల్లిక.

"ఏం లేదులే! నీవు పోయి చదువుకో! నేను వెళ్లి, వంట ప్రారంభిస్తాను." అంటూ భ్రమరాంబ ఇంట్లోకి వెళ్లిపోయింది.

"మల్లికా!" చాలా సౌమ్యంగా, మెత్తగా పిలిచాడు హరికృష్ణ.

"ఆఁ!"

"సంధ్యారాణి నిజంగా అంతమంచి అమ్మాయా?"

"అవునన్నయ్యా! నాకు డియరెస్టు ఫ్రెండ్ అయిపోయింది, అప్పుడే!"

"అప్పుడే?"

"ఆఁ!"

"రోజూ రైల్లో వచ్చి, వెళ్తుందటనా? విజయవాడనుండి?"

"అవును!"

"ఉద్యోగం ఎక్కడ?"

"ఏదో పొగాకు కంపెనీలో."

"ఏ కంపెనీ?"

"తెలీదు!"

"............"

"తెలుసుకోమంటావా?"

"అహఁ ... హఁ! ... అవుసరం లేదు!"

"సంధ్యారాణి అదృష్టవంతురాలు!"


"ఎందుకట?"

"సంధ్యారాణి పెండ్లి నిశ్చయం అయిపోయిందట!"

"వ్వాట్?"

"అవునన్నయ్యా! వాళ్ల బంధువుల కుర్రాడు ఎవరో ఎం.యస్.సి. చేసి, రిసెర్చి చేస్తున్నాడట! అతనికి సంధ్యారాణిని, ఇద్దాం అని బంధువులంతా నిర్ణయించారట!"

"............"



"అన్నయ్యా!"

"ఆఁ!"

"వింటున్నావా?"

"ఊఁ!"

"అతడు రిసెర్చి ముగించుకొనివచ్చి, వివాహం చేసుకుంటాడట!"

"............"

"అతడికి రిసెర్చి అయ్యేప్పటికీ, ఏడాదిపైనే పడుతుందట!"

"............"

"సంధ్యారాణి అదృష్టవంతురాలే కదూ?"

"............"

"డాక్టరేట్ పుచ్చుకున్నవాడు భర్త కాబోతుంటే, సంధ్యారాణి సంతోషంగా ఉంటుంది కదూ?"

"............"

"కానీ, అన్నయ్యా! నీ కింకో మంచి సంగతి చెప్పనా?"

"............"

"చెప్పమంటేనే, చెబుతాను!"

"............"

"ఏం చెప్పమంటావా? వద్దా?"

"...... ......"

"సంధ్యారాణికి, ఆ అబ్బాయి అంటే పెద్ద ఇష్టంలేదట!"

హరికృష్ణే ఉలిక్కిపడి, అన్నాడు. "వ్వాట్?! ఇష్టంలేదటనా? నిజంగానా? ఎందుకని? అతడు వల్లగా ఉంటాడా? పర్సనాల్టీ లేదటనా? నిజంగా, అతడంటే ఆమెకు ఇష్టంలేదటనా?"

"ఏమో నాకు తెలీదు! నేను అడుగలేదు!" అంటూ గలాగలా, నవ్వింది మల్లిక.

"ఏంటా పిచ్చి నవ్వు?"

ఇంకా పెద్దగా నవ్వింది మల్లిక.

"ఛో! పోయి చదువుకో! పరీక్షలు దగ్గర

స్వయంవరం

కొస్తున్నాయి! పిచ్చి నవ్వులు నవ్వుకుంటూ, టైం వేస్టు చేసుకోకు" అని, కసురుకున్నాడు హరికృష్ణ.

మల్లిక నవ్వుతూనే, ఇంట్లో కెళ్లిపోయింది.

15

మర్నాడు సంధ్య ఆఫీసులో కాలుపెట్టేప్పటికి, పెద్ద టేబుల్ వెనుక ఎవరో క్రొత్త వ్యక్తి కూర్చుని ఉన్నాడు. సంధ్య అతనెవరా? అని రామయ్య వంక చూడబోతుంటే, ఆ వ్యక్తి నెత్తిన ఉన్న ఫర్ కాప్‌ను సవరించుకుంటూ, సాభిప్రాయంగా సంధ్య వంక చూశాడు.

సంధ్య చటుక్కున ఆ వ్యక్తిని గుర్తుపట్టింది. అతడు అన్నయ్య! గుర్తుపట్టి చిరునవ్వుతో అతని వంక చూచింది. ఆ వ్యక్తి ఫర్ 'కాప్'ను తీసి, నున్నగా క్షౌరం చేయబడిన తన తలను ప్రదర్శిస్తున్నట్లుగా, తలవంచాడు.

సంధ్య ఆశ్చర్యంగా గిరిబాబును చూస్తూ వెళ్ళి, అతని వద్ద కూర్చుంది.

"అన్నయ్యా! నిన్నంతా కనిపించలేదు. పదకొండింటికి వెళ్లావు. సాయంకాలం ఐదింటి దాకా చూశాను. ఎక్కడికెళ్లావు? ఇంట్లో గూడా లేవు!"

"ఓ! అదా! నిన్నంతా, సెలూన్ ముందరే గడిపాను!"

"అదేంటి?" ఆశ్చర్యంలో తలమున్కలు కాగా అడిగింది సంధ్య.

"సంధ్యా! ఏదో ఓ సలహా అంటూ పారేశావు గాని, నీ సలహా బరువు ఎంత ఉందో ఏమన్నా ఊహించావా?"

"లేదనుకుంటాను! అయినా చెప్పు."

"స్పెషల్ ట్రిమ్మింగులు వేయించుకుని, స్ప్రింగులు పెట్టుకుని, హాట్ ఎయిర్ డ్రయ్యర్‌తో పదిహేను రోజులకోసారి కర్లింగులు త్రిప్పుకుని,



రోజా కాస్టింగ క్రీములను పట్టించి, పన్నెండేళ్ల పాటు ఆప్యాయంగా పెంచిన క్రాపు, అంటే ఏమను కున్నావు ? ప్చ్ ! అలా అంటే నీకు బాగా అర్థం కాదు నవమాసాలు మోసి, కని పెంచిన బిడ్డను ఎవరికన్నా ఇవ్వాలంటే ఎంత కష్టమో ఊహించ గలవా ?''

''మైగాడ్ ! ఆ సుబురు క్రాపును, అంత అభిమానంగా పెంచారూ ?''

''అవును సంధ్యా! అందువల్ల పదకొండింటికి సెలూన్‌కు వెళ్లినా, సాయంకాలం ఐదింటికిగాని, డిసైడ్ చేసుకోలేకపోయాను. ఆ తరువాత ... అయిపోయింది.''

''వెరి సారీ, అన్నయ్యా ! నీవు అంత బాధ పడతావనుకోలేదు. అయినా, దానివల్ల ఉప యోగం ఉంటే అంత శ్రమను, బాధను అనుభ వించి, ఆ క్రాపును ఉంచుకోవచ్చు. మరి దాని వల్ల నీ పర్సనాలిటీ దెబ్బతిన్నదే ?''

''నిన్న నీవు చెప్పేదాకా నాకు అలా అనిపించ లేదు !''

సంధ్య గొంతు తగ్గించి, ''ఇహ చూస్కో ! అమ్మాయిలు నీ వంక ధైర్యంగా చూడగలరు !'' అన్నది రహస్యంగా, రామయ్యకు వినబడకుండా.

''రామయ్యా ! రామయ్యా !' రామయ్యను, పిలిచాడు గిరిబాబు.

''ఏంటండీ ! బాబుగారూ ?''

''ఈ డబ్బును బ్యాంక్‌లో రెమిట్ చేసిరా !'' అంటూ ఒక నోట్ల కట్టను, టేబుల్ మీద పెట్టాడు గిరిబాబు.

రామయ్య తన సీట్లోనుండి లేచి, గిరిబాబు దగ్గరకు వచ్చి, నోట్లకట్టను తీసుకుని, ''బాబూ! ఇది ఏ బాపతు పైకం ?'' అని అడిగాడు.

''దీన్ని నా పర్సనల్ ఎకౌంట్‌లో వెయ్యి !'' అన్నాడు గిరిబాబు.

''చిత్తం !'' అనుకుంటూ, వెళ్లిపోయాడు రామయ్య.

''ఆఁ! ఇహ చెప్పు సంధ్యా ! ఈ బోడిగుండు అగ్లీగా లేదంటావా ?''

''ఫర్ కాప్ ఉంది గదా ? కొద్దిరోజుల వరకూ పర్లేదు. ఆ తరువాత పెరుగుతుంది గదా జుత్తు !''

''నిజమే ! అసలు సంగతి చెప్పనా ? నేను చేసిన లౌ ఎటెంప్ట్స్ అన్నీ, ఫెయిలయ్యాయి. ఒకటి రెండు బెడిసి కొట్టాయి ! నవ్వకుండా ఉంటానంటే, చెబుతాను !''

''ఓ. కే !''

''మరీ నా మనస్సును బాధపెట్టిన, ఒక సంఘటనను చెబుతాను !''

''చెప్పు !''

''ఒకసారి, ఒక అందమైన అమ్మాయి కన్పిం చింది. ఆమె వెంట చాలా దూరం నడిచాను! అలా అలా ఆమె ఓ సినిమాలోకి దారితీసి, రిజర్వుడుకు వెళ్లింది. నేనూ వెళ్లాను. ఒకటి రెండుసార్లు హాల్లో నన్ను చూసింది. సినిమా కాగానే, జాగ్రత్తగా ఆమెను గుర్తించుకుని వెంబడించాను. నిర్మానుష్యంగా ఉన్న, ఒక సందులోకి దారితీసి ఆగింది. నేను మెల్లగా దగ్గరికెళ్లాను. ఆమె ఏమందో తెలుసా ?''

''చెప్పు !''

''ఒక్క రాత్రికి ఫిఫ్టీ రుపీస్ !'' అన్నది.

సంధ్య తలవంచుకుని, ఫక్కున నవ్వింది !

''ఇదుగో సంధ్యా ! నవ్వనంటివే !''

''సారీ! ఆ తరువాత ఏం జరిగింది ?''

''ఆ మాట విని, నేను వెనక్కు తిరిగి పరుగు లంకించుకున్నాను. అయినా వెనుకనుండి, 'ఫార్టీ చాలు ! థర్టీ చాలు, అని వినబడుతూనే ఉంది.''

సంధ్య బలవంతంమీద నవ్వును ఆపుకుంది.

''ఇంకో సారి ఇంకోటి జరిగింది.''

''చెప్పు !''

''లేడీస్ కాలేజీ ముందు నిలబడ్డాను.''

''చాలా ధైర్యం చేశావన్న మాట !''

''కాలేజీ నుండి వెలుపలికొచ్చే అమ్మాయిల నందర్నీ చూశాను. ఒక అమ్మాయి బాగానచ్చింది. ఆమె వెంట బడ్డాను.''

''ఆమె గమనించిందా ?''

''కొంతదూరం పోయేదాకా గమనించలేదు. ఆ తరువాత ఒకసారి వెనక్కు తిరిగి చూసింది. నాకు చాలా సంతోషం వేసింది. అలాగా అరండల్ పేటలో ఒక సందులోకి ఆ అమ్మాయి తిరిగింది. నేను ఆ అమ్మాయికి దగ్గరగా వెళ్లాను. ఆమె వెనక్కు తిరిగి నా వంక భయంగా చూసింది. వెంటనే అక్కడో రిక్షా ఉంటే, రిక్షాను పిలిచి, సర్రున ఎక్కి వెళ్లిపోయింది.''

''మరి - నీవూ, ఆ రిక్షా వెంట వెళ్లిపోక పోయావా ?''

''లేదు సంధ్యా ! ఆ అమ్మాయి అన్నిసార్లు చూసి, సడన్‌గా ఎందుకు భయపడిందో, నాకు అర్థం కాలేదు. నేను వస్తున్నా అలా పారిపోవడం నాకు ఇన్‌సల్ట్ అనిపించింది.''

''అన్నయ్యా ! నీవు మంచివాడివి. మంచి అభిప్రాయలతో ఉన్నావు – అని, నీకు తెలుసు ! కానీ, ఆ అమ్మాయికి తెలీదుగదా ! ఐనా ఎవరో రౌడీ అనుకుని ఆమె భయపడి ఉండొచ్చుగా ?''

''అందుకే సంధ్యా ! ఈ దేశంలో లౌ మేరేజీలు జరుగవు, అని అనిపిస్తున్నది. పట్ట పగలు ఏ ఆడపిల్ల వంకన్నా చూస్తే, ఇకవాడు రౌడీ కిందనే లెక్కా ?''

''అంతే మరి !''

''ఏం ? అలా చూసేవారిలో బుద్ధిమంతు లుంటారని, పెండ్లి చేసుకునే వారుంటారని, వీళ్ల బుర్రల కెందుకు తట్టదు ?''

''ఎందుకంటే, బజార్లో చూసి ఆడపిల్ల వెంటపడిన వాడెవ్వడూ, పెళ్లి చేసుకోవడం ఎవ్వరికీ తెలియదు. బజార్లో, ఆడపిల్లలను అల్లరి పెట్టేవాళ్ళు ఎక్కువ. సందుదొరికితే, ఏకార్లోనో ఎక్కించుకుని పోయేవాళ్ల చాలామంది. బజార్లో ఆడపిల్లల పరిచయం చేసుకుందామనుకునే మగ వాళ్లలో, ఎక్కువమంది, అసభ్యమైన భావాలు గల వారు. అందువల్ల, ఆడపిల్లలు బజార్లలో, ప్రాణాలు చేతబట్టుకుని పోతుంటారు.''

''కానీ సంధ్యా ! ఆరోజు అర్థాంతరంగా, ఆ అమ్మాయి నన్నుచూసి, భయపడి, రిక్షాలో పారిపోవడం, నాకు చాలా బాధ అనిపించింది. ఆపిల్ల అలాఎందుకు చేసిందా అన్నది, నాకు శేష ప్రశ్నవలె మిగిలిపోయింది. నిన్న నీవు అన్నమాట లతో, నాకు సమాధానం స్ఫురించినట్లైంది.

నాక్రాపు చాలా అందంగాఉందని, నా భావన. ఆక్రాపును చూసి, భయపడేవాళ్ళున్నారని, నీవం టుంటే, నిజమేనేమోననిపించింది.''

''సరే ! బాగుంది. క్రాపు తీయించావు ! ఇంకో ముఖ్యవిషయంగూడా ఉంది.''

''ఏంటది?''

''అసలు, మీవాళ్ల తెచ్చిన సంబంధాలు గూడా, చూడవచ్చుగదా?''

''నాకది ఇష్టంలేదు. నాప్రేయసిని, నేనుగా ఎన్నుకోవాలి!''

''అదే, నీ దృఢమైన నిర్ణయం అవుతే, బజార్ల వెంటపడకు ! పరిచయాలుపెంచుకో ! గృహవాతావరణంలోని, ఆడపిల్లల పరిచయాలు చేసుకో !''

''అది సాధ్యమనిపించడంలేదు ! నా సంగతు లన్నీ పూర్తిగా తెలిసినవాళ్ల నాకు అవుసరంలేదు! వాళ్లదృష్టి నా ఆస్తిమీదే ! నాగురించి ఏమీ తెలి యక, వ్యక్తిగా నన్ను గౌరవించేవారు, నాకు కావాలి ! వాళ్ల నిజంగా నన్ను ప్రేమిస్తున్నారని, నాకుతోచినప్పుడుగాని, నాపూర్తి వివరాలు బయట పెట్టను''

''సరే ఓపనిచెయ్ ! నన్ను ప్రయత్నించ మంటావా ?''

''ఏం ప్రయత్నిస్తావ్ ?''

''నా దృష్టిలో మంచిపిల్ల, అని తోచిన నా స్నేహితురాళ్లతో సినిమాకు, వెళ్తుంటాను. ఆ టైమ్స్ నీకు చెబుతాను. నీవు దూరంగా

మమ్మల్ని చూడు. నీకు నా ప్రక్కన ఉన్న పిల్ల నచ్చితే, మా దగ్గరకొచ్చి, 'హల్లో సంధ్యా!' అను. నేనా పిల్లను నీకు పరిచయం చేస్తాను. ఆ తరువాత కథ నీవు నడుపుకో.''

గిరిబాబుకు, సంధ్యచెప్పిన పథకం, అద్భుతంగానచ్చింది. సంధ్యవంక కృతజ్ఞతగా చూస్తూ ''సంధ్యా! నీవు నాకాసాయం చేయగలవా?''

''చేస్తాను! కానీ ఓ షరతు!''

''ఏంటి?''

''నీవు పర్ఫెక్టు జంటిల్‌మన్‌గా, బిహేవ్ చేయాలి?''

''ఐ ప్రామిస్!''


''నీవు కొంతకాలం ఆమెను పరిచయం చేసుకొని, ఆఖరుకు ఆమె గుండెలు బద్దలు కొట్టగూడదు!''

''అలాగే!''

''నేను నిన్ను నమ్మవచ్చునా?''

''ఓ. యస్!''

[ఇంకా వుంది]



పగిలిన మంచు

పిశుపాటి ఉమామహేశ్వరం

కూర్చుంటూనే కూరుకుపోయేడు సోఫాలో.

ఒక్క క్షణం అగాధంలోకి జారిపోతూన్న భావన కలిగినా, సర్దుకున్నాక ప్రాణాని కెంతో హాయనిపించింది శివరావుకి.

అంత మెత్తదనాన్ని, ఆ మెత్తదనంలోని సుఖాన్ని అనుభవించడం జీవితంలో అదే మొదటిసారి.

సోఫాలో కూర్చున్న మరుక్షణాన గొప్పవారి బ్రతుకులెంత సుఖంగా, హాయిగా, ఉంటాయో అనుభవంలో కొచ్చింది శివరావుకి.

ఓసారి డ్రాయింగ్ రూం అంతా కలయ జూసేడు.

గోడలకేసిన రంగుల మొదలూ, కాళ్ళ కింద నలుగుతూన్న తివాసీ వరకూ ప్రతీ అంగుళమూ ఖరీదైందే.

సినిమాల్లో తప్ప నిజ జీవితంలో అటువంటి భవంతిని చూసెరగని శివరావుకి తన రూపం గిప్పిబొమ్మలా అగుపడింది ఎదురుగా ఉన్న అద్దంలో.

కొద్దిసేపు హాలునీ, హాలులోని అలంకరణల్ని, కిటికీ అవతల ఉన్న పూదోటనీ, కర్టెన్స్ డిజైనుల్ని, తివాసి నాణ్యతనీ పరిశీలించేక టీ పాయ్ మీది న్యూస్‌పేపర్ తీసి చూడసాగేడు.

చేతులు యాంత్రికంగా పేజీలు తిప్పుతున్నా బుర్ర మాత్రం ఎటో ఉంది.

శేఖరం ఎంతో ఆశగా ఉన్నాడీ ఉద్యోగం గురించి. వాడి కోర్కె ఫలిస్తుందా? తన ఫ్రెండ్ తండ్రికి తెల్సినంత మాత్రాన ఈవిడ వాడి ఉద్యోగానికి రికమెండ్ చేస్తుందా? ఇటువంటి రికమెండేషన్ల కోసం ఇంకెంత మంది వస్తారో ఈవిడ దగ్గిరికి. ఉద్యోగం దగ్గిర అభ్యర్థుల తొక్కిసలాట ఎంతగా ఉంటుందో ఇటువంటివాళ్ళ రికమెండేషన్ల రద్దీ కూడా అంతగానూ ఉంటుంది. ఆ రద్దీకి తట్టుకుని ఇక్కడ రికమెండేషన్ సాధించగల్గితే అక్కడ ఉద్యోగం సంపాదించి నట్టే.

ఎంత తెలివిగలవాడైనా, ఎంత యూనివర్సిటీ ఫస్టైనా, రికమెండేషన్ కోసం స్వయంగా బయల్దేరుతూంటే తనే అడ్డుపడి ఆపేడు.

ఎంత చదూకున్నా అక్షరజ్ఞానమే తప్ప వ్యవహార జ్ఞానమేముంటుంది? పైగా అభ్యర్థి రికమెండేషన్ అర్థించడానికిపోతే ఉన్న విలువకూడా పోవచ్చు కొన్ని సందర్భాల్లో. అందుకే – పిల్లాడైనంత తెలివిగా మాట్లాడి వ్యవహారం సెటిల్ చేయగలనన్న ధీమాతో వాణ్ణి ఆపేసి తను బయల్దేరేడు.

తీరా ఇది బెడిసికొడితే 'ఏదో పెద్ద సాధించుకొస్తానని బయల్దేరి ఇదా చేసొచ్చిన నిర్వాకం. నేనెళ్ళినా బాగుండేదేమో' అనేస్తే – తల తీసెక్కడ పెట్టుకోవాలి తను!

మెట్లమీద అలికిడయే సరికి సర్దుకున్నాడు.

ఫేడెడ్ జీన్స్‌లో ఉన్న పద్దెనిమిదేళ్ళ అమ్మాయి చెంగు చెంగున దిగుతూ వొచ్చింది. వాలకాన్ని బట్టి చూస్తే కాలేజికి వెడుతున్నట్టుగా ఉంది.

అందమూ, ఐశ్వర్యమూ ఆడా మగా తేడాని కన్పించనీయవేమో అన్పించింది శివరావుకి ఆ పిల్లనూ చూస్తుంటే.

ఒకే వూపున దూసుకెళ్ళిపోతూన్నా చటుక్కున ఆగి మర్యాదగా అడిగింది.

'మమ్మీ కోసమా'

అవునన్నట్టు తలాడించేడు.

'జస్ట్ మినిట్. మెడిటేషన్‌లో ఉంది.'

'నేను చెప్పేడు.'

'ఓ కే. దెన్, ప్లీజ్ రిలాక్స్'

పంచకళ్యాణిలా ఛెంగున దిగురూ వెళ్ళిపోయింది. శివరావుకి ముచ్చటేసింది ఆ పిల్లని చూస్తుంటే. దేనికి కొదవలేని జీవితాలిలాగే ఉంటాయికాబోలనిపించింది.

'ఠంగ్' మంది గోడ గడియారం పాలో చనల్ని తుంచేస్తూ. ఆగకుండా అలాగే తొమ్మిది సార్లు కొట్టింది.

'వొచ్చి పావుగంటైందన్నమాట' అనుకున్నాడు శివరావు. ఓసారి ఎదురుగా ఉన్న రెండు ద్వారాలకేసి చూసేడు, 'ఆవిడ' వొచ్చే సూచన లేమన్నా ఉన్నాయేమోనని.

వాడి ఉద్యోగం కాదుగానీ తనకి ఇంటర్వ్యూలాగా ఉంది మనః పరిస్థితి. జీవితంలో ఎవరి ముందూ ఏ విషయకంగానూ

మునిసిపల్ చెత్తనుండి ఆల్కహాల్!

జపానులోని ఆటమిక్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ వారు ఒక అపూర్వ విజయాన్ని సాధించినట్లు ప్రకటిస్తున్నారు.

పట్టణ వీధులలోని చెత్తకుప్పను పోగుచేసి 'గ్లూకోస్'ను తయారు చేస్తారట. ఈ 'గ్లూకోస్'ను ఆధారంగా చేసుకుని ఆల్కహాలును తయారు చేయవచ్చునట.

చెత్త చెదారంలో వుండే సెల్యులోజ్ మెటీరియల్‌కు ఒక ఎంజిమ్ సంపర్కంతో రేడియో యాక్టివ్ కిరణ ప్రయోగాన గ్లూకోస్‌గా మారుతుంది. 30 గంటల ప్రయోగ కాలంలో ఈచెత్త అంతా గ్లూకోజ్‌గా మారటం జరిగింది. ఎంజిమ్ మాత్రం మారలేదు. ఈ సరికొత్త ఆల్కహాల్ 'న్యూ ఎనర్జీ సోర్స్'గా ఉపయోగించ వచ్చని శాస్త్రవేత్తలు అభిప్రాయ పడుతున్నారు. నూతన శకానికి ఇది నాంది ప్రస్తావన అవుతుందని ప్రకటిస్తున్నారు.

చేజారి విరగడు తను. కానీ వాడి ఉద్యోగం కుటుంబానికి ఆధారం కాబట్టి ఈ సిఫారసు యాచన కోసం పూనుకోక తప్పలేదు. అడగడానికి అభిమానంగా ఉన్నా తప్పదు.

కొందరికి అభ్యర్థించడంగూడా వెన్నతో పెట్టిన విద్య. అంతవారు ఇంతవారు అని పొగిడో, కాళ్ళావేళ్ళాపడో మొత్తానికి అనుకున్నది సాధిస్తారు.

తను అలా కాదు.

ఎవర్నన్నా ఏవన్నా అడగాల్సొస్తే వాళ్ళు కాదనరన్న ధైర్యంవుంటేనే బయటపడతాడుకానీ, లేదనిపించుకోవాల్సొస్తుందని లేశమాత్రం అనుమానం కలిగినా చాలు మనసులోనే ఆ కోర్కెకి శాశ్వత సమాధి కట్టేస్తాడు. అంతేగానీ నిరాకరింపబడి అవమానంపాలు కావడం తన తత్వానికే విరుద్ధం.

అటువంటిది ఇవేళ — ఒకరిముందు — అందునా ముక్కూమొహం తెలీని ఒక అపరిచితురాలి ముందు - దేహీ - అవడానికొచ్చేడు. దైవమేంచేయనున్నాడో!

శివరావుకి ఓ పక్క దిగులుగా ఉన్నా మరోపక్క తనను తను సమాధాన పరచుకోడానికి ప్రయత్నిస్తున్నాడు.

పరిచయస్తులచేత లేదనిపించుకుంటే బాధపడాల్సొస్తుంది. కానీ అపరిచితులచేత కాదనిపించుకుంటే మళ్ళీ జన్మలో వాళ్ళ మొహం చూడక్కర్లేదుకదా- బాధ కల్గినా తాత్కాలికం — వాళ్ళని మనమూ మర్చిపోతాం— మనని వాళ్ళూ మర్చిపోతారు. తెల్లారిలేస్తే మన్లాంటి వాళ్ళెంత మందో

పగిలిన మంచు

వాళ్ళకి. మనం గుర్తుంటాం గూడానా! కాబట్టి మన గౌరవానికేం భంగం వాటిల్లదు.

'రమ్మంటున్నారయ్యా'

ప్రశ్నార్థకంగా చూసేడు నౌకర్ని.

'ఎక్కడికి రావడం? అమ్మగారిక్కడికి రారా' అన్నట్టు.

'ఆఫీసు గదిలో ఉన్నారు. ఆ ఎదురుగా ఉన్న గదే. వెళ్ళండి.'

శేఖరం భవిష్యత్తు కోసం మనసులో ఇష్టదేవతా ప్రార్థనచేసి, నౌకరు చూపించిన గదిలోకి అడుగెట్టేడు.

ఏదో ఫైల్ చూస్కుంటున్నదల్లా తలెత్తి చూసిందావిడ.

'నమస్కా...' మాట ఆగిపోయింది.

ఎత్తిన రెండు చేతులూ మధ్యనే ఆగిపోయేయి.

అడుగు పడక ఉన్నచోటే బొమ్మైపోయేడు శివరావు. 'సీత' అన్న రెండక్షరాలుచ్చరించింది గుర్తుకొచ్చిన గతం.

'మిస్- మేడమ్ లక్ష్మీదేవి అన్నారు—!' అన్నాయి ఆశ్చర్యపోయిన ఆలోచనలు అనుమానం తీరక.

వెంటనే జవాబిచ్చేయి మరుగునపడ్డ జ్ఞాపకాలు.

'పూర్తిపేరు సీతామహాలక్ష్మి కదా!'

* * *

ముప్ఫై యేళ్ళ క్రిందటి- ఇంకా స్వాతంత్ర్యం రాని రోజులవి.

బందర్లో అప్పుడు శివరావు తండ్రి తాసీల్దారుగా ఉండేవాడు. వాళ్ళింటి పక్కనే సీతావాళ్ళిల్లు. అప్పట్లో రామ నరసింహం గారు- సీత తండ్రి- ప్రముఖ గాంధేయ వాది. పేరుమోసిన ప్లీడరు.

తెల్లవాళ్ళ కింద పనిచేస్తున్నాడని శివరావు కుటుంబమంటే సీత తండ్రికి చిన్నచూపు ఉండేది. ఇరుగు పొరుగు అవడం మూలాన రాకపోకలూ, యిచ్చిపుచ్చుకోడాలూ మామూలుగా వేఉన్నా అంతఃకరణాలూ ఆప్యాయతలూ మాత్రం అంతంత మాత్రంగానే ఉండేవి, కుటుంబ యజమానుల పద్ధతుల్ననుసరించి.

శివరావు అప్పటికే డిగ్రీ కంప్లీట్ చేసి ఏం చెయ్యాలో తోచక నిరుద్యోగ పర్వంలో గడుపుతూన్న రోజులవి. ఊసుపోక పాకెట్ మనీ కోసం ట్యూషన్స్ చెప్తూన్న రోజులవి.

సీతకప్పుడు పదిహేనేళ్ళుంటాయేమో. మరో కుటుంబంలో ఐతే ఏ ఆడపిల్లయినా ఆ పాటికి ఇద్దరు పిల్లల తల్లి అయ్యుండేది. కానీ సీత తండ్రి అభ్యుదయ భావాలుగల వాడు గనుక సీత ఇంకా అలాగే వుంది, అరవిరసిన మందారంలా. ఆనాటి సంఘ నియమాన్ని ఉల్లంఘించి, సీతను కేంబ్రిడ్జి పరీక్షకు కూర్చోబెట్టి సంగీత సాహిత్యాల్లో కృషి చేయిస్తూ, నరసింహంగారు సీతనెంతోగారాబంగా పెంచేవారు.

శివరావుకి మంచి గాత్రం వుండేది. సీతకి సాహిత్యం పట్ల మక్కువ గూడా వుండేది. ఈ సంగీత సాహిత్యాల సంగమమే తీరిక సమయాల్లో వాళ్ళిద్దరూ చేరువ కావడానికి దోహదం చేసింది.

* * *

శివరావుని చూసి లక్ష్మీదేవి గూడా ఆశ్చర్యపోయింది.

కాలగర్భంలో మూడు దశాబ్దాలు కలిసిపోయేయి.

ఐనా 'శివం' రూపం ఆమెకు గుర్తే

అప్రయత్నంగా లేచి నిలబడింది.

శివం!

నువ్వా!!

ఇన్నాళ్ళకి!!!

మాటలు మనసులో విరిసిపడుతున్నా పెదవి దాటటల్లేదు. ఇద్దరూ అలా నిలబడిపోయేరు ఫ్రీజ్‌షాట్‌లా. ఒక్క క్షణం... రెండువిముషాలు.. కాదు కొన్నియుగాలు ...

★ వార

29-2-1980 శుక్రవారం మొదలు 6-3-1980 గురువారం వరకు

మేషం : మీ గోచారగ్రహ సంపదలో కొంత మార్పు సంభవించింది. అందుచేత, వ్యాపార విస్తరణ కార్యక్రమంలో మునుపటికంటే అధిక లాభదాయక ఫలాలుంటాయి. షష్ఠమంలోని శనిగ్రహం! అనంత సత్ఫలదాయకుడు. ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాల్లో వృత్తిలో ప్రగతిగలదు. స్త్రీలకు : సర్వ రంగాలలో ముఖ్యంగా కళా రంగంలో ప్రఖ్యాతి లభిస్తుంది.

వృషభం : ప్రయత్నాలు చేయండి, కృషి జరుపండి, విస్తారంగా వ్యవహారాలలో జోక్యం గలుగజేసికోండి, వ్యాపార వృత్తులలో ప్రగతి సాధించటానికి ప్రయత్నించండి. అన్నీ అనుకూలమే. ఏమైనా అడ్డంకులుంటే తొలగిపోయే, అనుకూల గ్రహ సంపదకు లోపంలేదు. వృత్తిలో ఇబ్బందులున్నా, ఆపద సంభవించదు. ధనలాభమున్నది. స్త్రీలకు : లాభం, గౌరవం, కార్యానుకూలం, గృహానందం సంభవం.

మిథునం : మీకు అనేక విధాల నూతన పరిచయాలు ఏర్పడనున్నవి. మీ ప్రయత్నాలు ఫలవంతం. మీ కార్యకలాపాలు నిర్విఘ్నంగా, ప్రశాంతంగా, హాయిగా సాగిపోతాయి. దైవకార్యాలు బాగుంటాయి. పలు విధములైన అవకాశాలు చిక్కి, ధనాదాయం వృద్ధికాగలదు. క్రయ విక్రయాలు బాగుంటాయి. స్త్రీలకు : అనేక నూతన విషయాలలో, పెద్దల పరిచయంతో వారం గడిచిపోతుంది.

కర్కాటకం : మీ రచనా విధానంలో ప్రగతి కనిపిస్తుంది. మీ కృషి ఫలవంతం కావటంతో మీకు ఆనందం సంభవం. గ్రంథకర్తలకు కళోపాధి గల వారికి, గాయకులకు, కళా రంగంలో చేయి తిరిగిన వారికి అఖండ ఖ్యాతి సంభవమయ్యే సమయం. ఉద్యోగ వృత్తులు బాగుంటాయి. ఉత్తరాల మూలాన ముఖ్య విషయాలగూర్చి బంధువులతో చర్చలుంటాయి.

సింహం : ఆరోగ్యం ఎంత శ్రద్ధగా గమనిస్తే అంత మంచిది. చేయిజారిపోయిన ద్రవ్యం చేజిక్కే అవకాశం కనిపించదు. మిత్రులు బంధువులు నిష్ఠూ

రాలాడే సమయం. అతిగా దేనిలో జోక్యం పుచ్చుకోకండి. 'అతి సర్వత్రా వర్జయేత్' అనిగదానానుడి. స్త్రీలకు : రాబడిలో, వృత్తిలో, ఉద్యోగంలో నిరుత్సాహజనకమైన వారం. గమనించాలి.

కన్య : మీరు చేసే కృషిలో, లోపం లేకపోతే, మీ కార్యక్రమానికి ఏలాటి ఆటంకాలుండవు. భూములు, నగలు, వాహనాలు ఎలాగైనా సంపాదించుకోవాలనే తాపత్రయముంటుంది. కొంతలో కొంత నెరవేరే సూచన కూడా కలదు. బాగా సన్నిహితులైన మిత్రులతోనో, ఆత్మీయులతోనో సంఘర్షణ లుండగలవు. వారం చివరి రోజులు చికాకు కలిగిస్తాయి. స్త్రీలకు: గృహ కార్యభారంతో, ప్రయాసతో, అధిక ప్రయత్నంతో సామాన్యలబ్ధి ఉంటుంది.

పగిలిన

'సీతా !—' అనబోయేడు శివరావు.

అంతలోకే తమాయించుకున్నాడు.

ఇప్పుడామె 'సీత' కాదు.

మేడమ్ లక్ష్మీదేవి.

మాజీ వెల్‌ఫేర్ మినిష్టర్. ప్రస్తుతం ఎం. ఎల్. ఏ. ప్రముఖ సోషల్ వర్కర్... బోలెడు సంస్థల్లో బోలెడు ఆనరరీ పొజిషన్సు, సంఘంలో బోలెడు గౌరవం ... ప్రతిష్ఠ...పరపతి...ఆస్తి అంతస్తు...

తనో! కేవలం ఒక బడిపంతులు. ఉద్యోగంలో చేరినప్పటినుంచీ ఈనాటి వరకూ ఎదుగూ బొదుగూ లేని బడిపంతులు.

పూర్వపు పరిచయం ఉన్నంతమాత్రాన చటుక్కున 'సీతా' అనేస్తే ఏంమర్యాద ? ఏంసంస్కారం ? పైగా తమ కార్యార్థియై వచ్చేడు. నోరు జారితే ఇంకేమన్నా ఉందా?

'శివం' అంది ఈలోపు లక్ష్మీదేవి ఆశ్చర్యం నుంచి తేరుకుని. కల్లోగూడా అనుకోలేదు ఆమె, మళ్ళీ యిద్దరూ కలవడం జరుగుతుందని.

ఆ పిలుపు శివరావుని మళ్ళీ ముప్పై శిశిరాల వెనక్కి తీసికెళ్ళింది. అప్పటి పిలుపు ఇలానే ఉండేది. ధైర్యం వచ్చింది. ఫరవాలేదు. మనిషి మారలేదన్నమాట.

ఐనా 'సీతా !' అనే కపోయేడు. అనాలని ఉన్నా, అనదగ్గ చనువున్నా, ఆమె పిలుపు ననుకూర్చిన ధైర్యం ఉన్నా సాహసించలేక పోయేడు ఇద్దరి అంతరాలూ దృష్టిలో ఉంచుకుని

'ఎన్నాళ్ళకి- ఇన్నేళ్ళకి—' ఇలా కావాలనే టెలిగ్రాఫ్ భాష వాడేడు. అంత ఎత్తున ఉన్న ఆమెని నువ్వనాలో, మీరనాలో తోచలేదు.

'కూర్చో' అంది, లక్ష్మీదేవి తను కూర్చుంటూ

కూర్చున్నాడు. మనసంతా కంగారుగా ఉంది. అసలే జంకుతూ వచ్చేడు దానికి తగ్గట్టు ఎదురైంది పాతనేస్తం. పోర్షన్ తెలీకుండా బలవంతాన స్టేజి ఎక్కవలసొచ్చిన వాడిలా ఉంది పరిస్థితి.

ఆఖరికి గొంతు పెకల్చుకొని అన్నాడు, 'మీరు... ఐ మీన్... నువ్వు... నవ్వను కోలేదు'.

నవ్వింది లక్ష్మీదేవి.

అదే నవ్వు. కానీ ఇందులో అమాయకత లేదు. అభిమానం ఉంది. పసితనం, పడుచుతనం స్థానే ప్రౌఢతనం ఉంది.

'మన పేర్లలో ఉన్న కష్టాలివే చాంతాడంత పేర్లు పెడతారు. ఆనక అంట కత్తిరేసి అటు సగమో, ఇటు సగమో పిలుస్తారు. ఐనవాళ్ళూ, నీలాంటివాళ్ళూ 'సీతా' అంటే బైట ప్రపంచంలో 'లక్ష్మీదేవి'గా చెలామణి ఔతూ వస్తున్నాను. వెఱశి 'సీతా మహాలక్ష్మి'గా స్కూల్ సర్టిఫికేట్ చూస్కుంటేగానీ నాకే గుర్తురాదు.'

శివరావు కొద్దిగ రిలీవ్ ఫీలయేడు, ఆమె కలుపుగోలు తనానికి. పూర్వపు ఫ్రీనెస్సూ, చనువూ ఆ మాటల్లో ధ్వనించడంవల్ల వాతావరణం కొద్దిగ తేలికపడినట్లనిపించింది.

'బాగున్నావా' అన్నాడు.

మళ్ళీ నవ్విందామె, మల్లె దొంతరలా. 'ఆ బస్తున్నావ్‌గా. అడుగడుగునా ఐశ్వర్యం, హోదా...' ఆ గొంతులో అతిశయం బదులు నిర్వేదం.

శివరావుకి కొరుకుడు పడలేదు ఆమాటలు. ఏమిటామెకు లోపం. పొజిషనుంది. పండంటి సంతానం ఉంది. అన్నట్టు సంతానమంటే గుర్తుకొచ్చింది. ఇందాక ఎదురైన పిల్ల కాక ఇంకా ఎంతమందో ? మొగుడేం జేస్తూంటాడో?? కుతూహలం కల్గింది.

ఆడాళ్ళైతే ఇటువంటి విషయాల్ని చటుక్కున కదుపుతారు. తనలాంటి మగాడికైతే ఏబ్బెట్టోగా వుంటుంది, ప్రసంగవశాత్తు బయట పడాల్సిందేతప్ప.

'కలో, నిజమో నమ్మలేకుండా ఉన్నాను, ఆమె కంఠంలో ఒక అవ్యక్తానందం.

'ఏమిటది ?'

'అదే! నిన్ను మళ్ళీ చూడ్డం, నువ్వు నా దగ్గిరికి రావడం.'

ఫలం ★

తుల : వృత్తి ఉద్యోగాలు, లోగడ కన్నా బాగుంటాయి. అనుకోని విధంగా, ఆశ్చర్యకరంగా, మీకు ద్రవ్యానుకూలత లభిస్తుంది. అంగారక గ్రహానుకూలత వలన భూవరిష్కార మార్గాలుండ గలవు. బంధువుల, మిత్రుల రాకపోకలతో, గృహం బాగా సందడిగా ఉంటుంది. కోర్టు కచ్చేరి వ్యవహారాలున్నాయిగదా! అవి లాభదాయకంగా పరిణమించగలవు. స్త్రీలకు : పరోపకార చింతన, స్వల్పాదాయం గల వారం.

వృశ్చికం: చాల విధాల లాభదాయకమ్మైన వారం. మరీ చెప్పాలంటే ధనాదాయం కనిపిస్తుంది. శుభ కార్యప్రస్తావనలుండగలవు. కుటుంబానందంగలదు. అమూల్య వస్తు సేకరణలో

నిమగ్నులు కాగలరు. కార్యభారం, శ్రమ అధికం. విద్యా పరిశ్రమ, క్రీడా వ్యవహారం చాల మందికి విజయప్రదం. రాజకీయావకాశాలు, మీకు లభించినవి లాభదాయకమేగా ! ఉపయోగించుకోండి. స్త్రీలకు: మామూలుకన్నా అధికరాబడి, నూతనావకాశాలుండగలవు.

ధనుస్సు : డబ్బు యిబ్బంది, అనవసర కార్యాలలో శ్రమ, అధికులతో తగాదాలు, అనవసర మనస్తాపం, అనుకోకుండా వ్యవహారపు చిక్కులుండగలవు. మీ దైనందిన జీవితంలో, కొంత మార్పు కూడా గోచార గ్రహ స్థితి సూచించుచున్నది. వివాదాల జోలికి పోకండి, వ్యాపారానుకూలత అంతంతమాత్రమే. స్త్రీలకు : కళారంగ ఖ్యాతి, వివిధ రంగాలలో గౌరవార్హమ్మైన పదవులూ లభించవచ్చు.

మకరం : మీకే ఆశ్చర్యం కలిగించేవి కొన్ని సంఘటనలు ఉద్యోగంలో సంభవించవచ్చు. ఎదురులేని మీ మాటకు, ఎదురు చెప్పేవారూ ఎదురవుతారు. ఏమనుకున్నా ప్రయోజనం లేదు. వాహనాలను

గూర్చిగాని, విలువగల వస్తువులు కొనుగోలు చేయుట యందుగాని, నిమగ్నులవుతారు. రాబడికి ఏమంత ప్రోత్సాహకరమ్మైన వారంగాదు. స్త్రీలకు : రాజకీయ జీవితం, సాంఘికంగా ఉద్యోగపరంగాబాగుండగలదు.

కుంభం : బాగా విజయవంతమ్మైన వారం మీకు. మీపురోభివృద్ధికి కారకత్వము వహించిన గ్రహాలూ బాగా అనుకూలంగా. రాజకీయాలలో మీ మాట నెగ్గుతుంది. వ్యాపార విస్తరణలో మీకు అధిక అవకాశమున్నది. ఆదాయం పెరుగుతుంది.అభివృద్ధి కనిపిస్తుంది. స్త్రీలకు : ఆరోగ్యం, అభివృద్ధి,అవకాశాలు సామాన్యం.

మీనం : మీ నిర్ణయాలకు తిరుగులేని వారం. మీ అభీష్టం నెరవేరే వారం. మీ ఆలోచనలు ఫలించే కాలం. మీకు, ధన, గౌరవ, వృత్తి రూపంగా అనుకూలత, ఆదరణ, ఆప్యాయత, ఆనందం లభించే వారం. స్త్రీలకు : ఉద్యోగ వృత్తులలో, కళా రంగంలో మీ ఖ్యాతి అతిశ యిస్తుంది.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

మంచు

శివరావు ఒక్క క్షణం మాట్లాడలేదు. ఆ తర్వాత తల వంచుకొని అన్నాడు.

'నువ్వు...మవ్వేనని తెలీదు.'

'ఆ ముక్క ఇందాక అన్నావు. తెలిస్తే వొచ్చేవాడివి కాదా' చూపుల్లో తీక్ష్ణత, గొంతులో విస్ఫారం.

శివరావు కంగారుపడ్డాడు. సర్దుకున్నాడు.

'ఏ...ఏబ్బే... నా ఉద్దేశం అదికాదు. రాదర్ ఇటీజ్ సింప్లీ ఏక్సిడెంట్. మావాడి ఉద్యోగం విషయంలో వాడి ఫ్రెండ్ తండ్రి నీ పేర చిన్న లెటర్ రాసిచ్చేడు. నీ సిఫారసు కోసం, చిన్నవాడికి వ్యవహారజ్ఞానం ఉండదని నేనేవొచ్చేను. అసలు వాడేరావలసింది.'

లక్ష్మీదేవి మొహంలో విందుకో కళ తగ్గింది.

ఆ ముఖ కవళికలలో మార్పు ఇట్టే పసికట్టేడు శివరావు.

అనుకున్నంతా ఐంది. రికమెండేషన్ అనేసరికి ముహం చిన్నబోయింది. ఇటువంటి సన్నివేశం ఎదురౌతుందని అని ఊహించేవచ్చినా, అర్థించబోయిన వ్యక్తి ఎవరోకాకుండా ఒకనాటి ఆప్తురాలు కావడం మనసును గాయపరిచింది.

ఇందాకే, అసలు కర్టెన్ తొలిగించగానే ఆమె కనపడేసరికి అడుగు ముందుకి పడలేదు. రోటిలో తల దూర్చినట్టు ఎలాగో ఇంతవరకూ నెట్టుకొచ్చేడు వ్యవహారం. కానీ ఇప్పుడామె నుంచి అసంతృప్తికరమ్మైన జవాబు రాకముందే ఉన్నపళంగా అదృశ్యమ్మైపోతే బాగుండుననిపించింది.

'ఏంచదివాడు మీవాడు. విందులో విస్లై చేశాడు. దేనికప్లై చేశాడు ?'

రోజా రికమెండేషన్ కోసం వొచ్చేవాళ్ల నడిగినట్టు చాలా కాజువల్‌గా అంది.

ఉత్సాహం చచ్చిబడిపోయినా, చెప్పక తప్పదు శివరావుకి.

'బీకాం చదివేడు. యూనివర్సిటీ ఫస్టు. కలకత్తా యూనివర్సిటీ. కొద్ది ఎక్స్‌పీరియన్స్ ఉంది. హైదరాబాద్‌లో ఉన్న ఒక ఫైనాన్స్ కార్పొరేషన్ బ్రాంచ్‌లో ఎకౌంట్స్ మానేజర్ పోస్ట్‌కి విస్లై చేశాడు.'

'వూ...గవర్నమెంట్‌లో కాదన్నమాట. వివరుచెప్పారు వాళ్ళు నాకు తెల్సిని...'

'చలపతిరావుగారని కలకత్తాలో ఇంజనీర్‌గా ఉన్నారు. నేనక్కడ తెలుగుస్కూల్లో టీచర్‌గా పన్జేస్తున్నాను. మావాడు వాళ్ల బ్బాయి క్లాస్‌మేట్.'

'వూ... చలపతిగారి రికమెండేషనన్నమాట. ఏంపేరు మీవాడిది.'

"శేఖరం— పూర్తిపేరు చంద్రశేఖరం."

"అంతే ఔతుందిలే- సూర్యశేఖరం అని ఎవరు పెట్టుకుంటారు గనక. ఆల్‌రైట్, నువ్వడిగితే కాదంటా గా. నిశ్చింతగా ఉండు. మీ వాడికి ఉద్యోగం వొచ్చినట్లే''

అవడానికి అశ్వాసన్నైనా విశ్వాసాన్ని కల్గించలేక పోయేయి ఆ మాటలు.

ఐంది. మూణ్ణిమిషాల్లో వొచ్చిన పని తేలిపోయింది. ఏదో అనుకుని వస్తే ఏదో ఎదురైంది.

శివరావు చాలా ఆనీజీ ఫీలయేడు.

జీవితంలో ఊహించని సన్నివేశం ఎదురైంది. మింగుడు పడకండా ఉంది. వీలైనంత త్వరగా తప్పుకుంటే మేలు.

మంచిది. వెళ్ళొస్తానంటే బాగుంటుందా ఇంత త్వరగా. మంచీ చెడ్డా ఐనా మాట్లాడకుండా... ఏం మాట్లాడాలి ...

నౌకరు కాఫీ తెచ్చిపెట్టేడు ఎదురుగా.

సమయానికొచ్చిన కాఫీ సిట్యుయేషన్ సేవ్ చేసింది.

బాగుంది. కాలహరణానికో సాధనం. నెమ్మదిగా కాఫీ సిప్ చేయసాగేడు. కాఫీ గూడా ఐపోవచ్చింది. తప్పదు. ఏదో ఒటి మాట్లాడాలి.

'బేబీవాళ్ళ నాన్నగారు... ఐ మీన్... ఇందాక అమ్మాయిని చూశాలే... యేం చేస్తూంటారు...'

'ఇన్‌కంటాక్స్ ఆఫీసర్‌గా పన్జేస్తూంటారు. బైదవే .. అది నా కూతురుకాదు. మా అక్కయ్య కూతురు...శకుంతల నీకు తెల్సిగా...'

ఖంగుతిన్నాడు. ఏమనాలో తోచలేదు.

'అలాగా...మమ్మీ అంటుంటే' నసిగాడు.

'ఏ తప్పులేదులే. అందరూ అలానే అనుకుంటారు. చిన్నతనం నించీ నా దగ్గిరే పెరగడం మూలాన మమ్మీ అంటుంది.' మళ్ళీ మౌనం. తర్వాతి ప్రశ్నకి రిహార్సలు—ఇంటర్వ్యూ జరుగుతున్నట్టుగా నెర్వస్‌గా వుంది శివరావుకి.

ఒకటిరెండు నిముషాల నిశ్శబ్దం తర్వాత ఆమే అంది, 'నీ తికమక నాకర్థమైందిలే. నువ్వడగడం ఎలాగో తెలీక తికమకపడే ప్రశ్నకి జవాబు చెప్పేస్తాను. నాకు శ్రీవారూ లేరు, పిల్లలూ లేరు. అసలు నాకు పెళ్ళికాలేదు. అంటే నేనే చేస్కోలేదు.'

మళ్ళీ మౌనం.

ఈసారి నిశ్శబ్దం మరీ భయంకరంగా ఉంది. 'నేనే చేస్కోలేదు' అన్న ముక్కలో ధ్వనించిన భావాలు అనంతం.

'ఎందువల్ల' నోటి చివరికూ వొచ్చిన ప్రశ్న అక్కడే ఆగిపోయింది. మళ్ళీ ఏం వినాల్సొస్తుందో. ఐనా ఇప్పుడామె పొజిషన్ వేరు. ఏంమాట్లాడదామన్నా అసందర్భంగా తోస్తోంది తనకే. ఒక నిముషం ఊరుకుని

> **మనవి**
>
> మా కార్యాలయానికి వచ్చి కథలు, కార్టూన్లు ఇచ్చేవారుకూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్ళలంటించిన స్వంత చిరునామాగల కవరు వుంచడం మంచిది. వాటిని తిరిగి చేతికి అందివ్వడం సాధారణంగా జరుగదని మనవి. సం.

పగిలిన మంచు

'మరి వెళ్ళొచ్చేనా' అన్నాడు.

ఆ మాట గూడా అసందర్భంగానే తోచింది. ఐనా తప్పలేదు.

ఒకసారి అతని మొహంలోకి తీక్షణంగా చూసింది. కానీ ఆ చూపుల్లో తీక్షణత లేదు. దేన్నో వెదుకుతున్నట్టుగ ఉన్నాయి.

పేలవంగా నవ్వుతూ అన్నది. 'వెళ్ళావా ...అప్పుడే వొచ్చినపనైపోయిందిగా.'

'అదికాదు' తొట్రుపాటువల్ల శివరావు గొంతులోంచి మాట పెగల్లేదు.

'నీగురించి ఒక్కముక్క చెప్పలేదు.'

శివరావు మాట్లాడలేదు.

'ఇంకా వింతమంది పిల్లలు... ఏంకథ.' మళ్ళీ ఆమే అంది, శివరావు జంకువిపోగొట్టడానికన్నట్టు.

శివరావు సంకోచంగానే జవాబిచ్చేడు.

'ఇంకాలేదు గింకాలేదు. శేఖరం నా స్వంతకొడుకు కాదు, మా తమ్ముడికొడుకు. నాకు పిల్లల్లేరు. నాకూ పెళ్ళి కాలేదు — వింతేంటంటే నేనూ చేస్కోలేదు.'

గుక్కతిప్పుకోకుండా పాఠం వొప్పచెప్పినట్టు చెప్పాడు, మళ్ళీ ఆమె ఒక్కొక్క ప్రశ్న అడగడం తను జవాబు చెప్పడం ఇష్టంలేక.

ఆమె మొహంలో మళ్ళీ రంగులు మారేయి. ఆనేమీ పట్టించుకునే స్థితిలో లేడతను. కంగారుగా ఉంది. తొందరగా అక్కణ్ణించి వెళ్ళిపోవాలనుంది.

'ఎందువల్ల ?'

ఐంది. అనుకున్నంతా ఐంది. ఏ ప్రశ్నైతే ఆమె నుండి రాకూడదనుకొన్నాడో, ఏ ప్రశ్ననెదుర్కోకుండానే తను బైట పడదల్చుకున్నాడో, ఏ ప్రశ్న తను అడగాలనుకున్నా ధైర్యంలేక మానేసేడో ఆ ప్రశ్న రానేవచ్చింది.

అతని మౌనం ఆమె భరించలేకపోయింది.

'చెప్పకూడదా'

తన గురించి ఏదో ముఖ్యమైన విషయం తెలిసికోవాలన్న తపన. ఆరాటం.

'ప్లీజ్ చెప్పవూ'

ఆమె కంఠం ఎందుకో వొణికింది.

శివరావు ఇబ్బందిగా మొహం పెట్టేడు. ఒక అవ్యక్తమైన స్థితిలో ఉంది అతని మనసు. మొహంకేసి చూడకపోయినా ఆమె చూపులు తన హృదయాన్ని తడుముతున్నట్టుగా వుంది. కొద్ది విరామం తర్వాత ఏదో నిశ్చయించుకున్న వాడిలా ఆమెమొహంలోకి చూసేడు. తర్వాత ఆమె నుండిచూపు తప్పించి, ముప్ఫైయ్యేళ్ళ మౌనాన్ని బద్దలు జేసేడు.

'ఆ రోజుల్లో నేను నిన్ను నా భార్యగా చేస్కోవాలనుకున్నాను. నేను... నేను... నిన్ను... ప్రేమించేను. కానీ ఆ విషయం చెప్పడానికి భయపడ్డాను. కారణం, నలుగురి ముందు ప్రేమంటే నవ్వేసే సంఘంమనది... పైగా ఆ రోజుల్లో... ఆ వయసులో నాది ప్రేమ అంటే నమ్మేవాళ్ళెవరు. నిరుద్యోగినాయె. అదీగాక మీ కుటుంబానికీ మా కుటుంబానికీ ఆర్థికంగా, సాంఘికంగా చాలా వ్యత్యాసాలున్నాయి. మాకన్నా మీ స్థితి ఎన్నో రెట్లు ఎక్కువ. పైగా మీ నాన్నగారికి మీ రిద్దరే ఆడపిల్లలు. మీ వెనక ఆస్తి చూసి ప్రేమ గీమ అని పేల్తున్నాని ఎక్కడంటారోనని భయం. కాగా మా నాన్నగారు దొరల కొలువులో ఉండేవారు. మీ ఫాదరేమో ఫ్రీడం ఫైటర్. ఈ కారణాన ఇద్దరికీ పడేదికాదు.

మీ నాన్నగారి కంటికి నేనం ఆనేవాళ్ళంకాదు. ఆ పరిస్థితుల్లో నేను బైటపడి వెలితి పడ్డం తప్ప ప్రయోజన మేమీ వుండదని తర్వాత నేనూ, మా కుటుంబం బజార్న పడ్డం తప్ప ప్రయోజన మేమీ వుండదని పించి ఊరుకున్నాను. నేను మనసా వాచా కర్మణా నిన్నే కోరుకున్నాను కాబట్టే ఇంకో కర్ని పెళ్ళాడలేక పోయేను.'

ఆగేడు.

ఒక్క నిముషంపాటు గుండెల్నిండా గాలి పీల్చుకున్నాడు. అతని మనసిప్పుడెంతో తేలిగ్గా వుంది. ముప్ఫైయ్యేళ్ళ గుండె బరువుని ముప్ఫై సెకండ్లలో దించేసుకున్నాడు. ప్రాణం హాయిగా ఉంది.

ఆనేమనుకున్నాసరే. మనసులోని మాట మనసులోనే మాడి మసైపోకుండా ఆమె ముందుంచడానికి అవకాశం వచ్చినందుకతనికెంతో ఆనందంగా వుంది ఒకపక్క. మరోపక్క పాత భయం సంకోచం అలానే ఉన్నాయి, ఆమేమనుకుంటుందోనని.

చాలా సేపు మౌనం రాజ్యం చేసింది.

సీతైనంత వరకూ తలవంచుకుని తప్పు చేసినవాడికిమల్లే ఉండిపోయినా చివరికామె మొహంలోకి చూడక తప్పలేదు.

యాదృచ్ఛికంగా కలుసుకున్న చూపు ఉలికి పడింది.

రెప్ప వాల్చని ఆమె కళ్ళు ధారాపాతంగా వర్షిస్తున్నాయ్.

'సారీ! మనసులోని మాట చెప్పి నిన్ను ఐ మీన్... ఏం చెప్పాలో తోచట్లేదు... అదే... అవమానపరచలేదు కదా... నేను... నేనసలు వెళ్ళిపోయేవాణ్ణే. పెదవి కదపకంపా... నువ్వు మరీ బలవంత పెడ్తే...'

ఆమెలోని ఆనందాతిశయంతో కూడుకున్న దుఃఖం కట్టలు తెంచుకుంది.

'శివం... శివం... అప్పటికీ ఇప్పటికీ నీలో అదే సంకోచం అదే బెరుకు. ఎవరేమనుకుని పోతారోనని పెదవి విప్పక ఆనాడు నాతో ఒక్కమాట అని వుంటే ఈనాడు మన జీవితాలు వేరుగా ఉండేవి కదా. నీ నోటంట ఆ చల్లని మాటకోసం ఎంతగా ఎదురు చూసేనో తెల్సా. ఆడపిల్లని బైట పడలేక ఎంత అల్లాడి పోయేనో తెల్సా. ఈనాటికి ఇలా ఉండిపోయేనంటే కారణం ఏమిటనుకుంటున్నావు.'

శివరావు తలొంచుకున్నాడు.

'...కానీ... నా మనసు నీతో విప్పి చెప్పుకునేంత చనువులేదు అప్పటికి ప్రేమ బీజాలు అంకురిస్తున్న తరుణంలోనే మా నాన్నగారికి ట్రాన్స్‌ఫరైంది. ఆ తర్వాత ఉద్యోగ ప్రయత్నాల్లో నేను తెలుగు దేశం విడిచి వెళ్ళవల్సొచ్చింది. తిరిగి ఇటురా లేదు, వొచ్చి ప్రయోజనం ఉండదనుకొని...'

పగిలిన మంచు

ఒక్క నిముషం ఎవ్వరూ మాట్లాడ్లేదు. ఇద్దరూ ఒకరి కళ్ళలోకి ఒకరు చూస్తూండిపోయేరు.

ఉన్నట్టుండి ఇద్దరికీ ఆపుకోలేనంత నవ్వొచ్చింది. ఉలికులికిపడుతూ కళ్ళనీళ్ళొచ్చే పర్యంతమూ విరగబడి హాయిగా మనసు తేలికపడే వరకూ నవ్వుతూనే వున్నారు.

'ఎంత చిత్రమైన జీవితాలు మనవి...'

'మనసులోని మాట ఒక్కగా నొక్క మాట చెప్పుకోడానికి జడిసి ముప్ఫైయ్యేళ్ళ ఎండు జీవితం బలిదానం చేసుకున్నామా...'

స్నేహం

పాప అమ్మతో,
అమ్మ నాన్నతో,— నేస్తం.
నాన్న సంసారంతో
సంసారం నెలజీతంతో—నేస్తం.

— మెహబూబ

'పోనీ జీవితం పోతే పోయింది. వయసు పోతే పోయింది. ప్రేమ సఫలంకాక ముప్ఫైయ్యేళ్ళు వెలక్రపాయమైతే అయాయి. కానీ... కానీ... జీవితంలో ఇంతకన్నా మంచిరోజు లేదు. కనీసం ప్రేమని వెల్లడించుకుని సాక్ష్యాధారాలతో సహా నిరూపించుకునే అవకాశం వొచ్చింది, అంతే చాలు.'

'ఈ గదిలో నిన్ను చూడగానే, ఇందాక మమ్మీ అన్న పిల్ల గుర్తుకొచ్చి ఎంత కసీ, ఉక్రోషం కలిగాయో తెల్సా! నీ కోసం ముప్ఫైయ్యేళ్ళుగా తపస్సు చేస్తుంటే, నువ్వేమో హాయిగా పెళ్ళి చేసుకుని కులుకుతున్నావని—'

'నాకూ అంతే! మా వాడికి ఉద్యోగం అనగానే పీక పిసికెయ్యాలన్నంత కోపం వచ్చింది. ఛీ... ఈ మగాళ్ళంతా ఇంతే. అందుబాటులో కొచ్చిన ఆడపిల్లతో ఆడుకుంటారు. తర్వాత తమ దారి తాము చూసుకుంటారు అనిపించి..'

'బావుంది. ఒకరినొకరు ప్రేమించుకుని గూడా, ఇష్టముండిగూడా ముఫ్ఫైయ్యేళ్ళ ఎడబాటు.'

'ఈ భూమ్మీద మనవంటి వాళ్ళున్నారంటే ఎవరేనా నమ్ముతారా.'

'నువ్వు మీ తమ్ముడు గారబ్బాయిని ఎందుకు పెంచావ్.'

'నువ్వు మీ అక్కగారమ్మాయిని ఎందుకు పెంచావో అందుకే, జీవితంలో ఒంటరితనాన్ని భరించలేక.'

'దొందూ దొందే'

'కాదులే, వాడి మూలాన్నే ఇప్పుడు కలవడం జరిగింది. లేకపోతే మళ్ళీ ఇటొచ్చేవాడినా.'

కొద్ది సేపు నిశ్శబ్దం. తర్వాత హఠాత్తుగా అన్నాడు శివరావు, 'సీతా! జీవితంలో... జీవితంలో ఓసారి చేజార్చుకున్న అవకాశం మళ్ళీ వొదులుకోలేను. ప్రయత్న లోపం ఉండకూడదని అడుగుతున్నాను. ఇకమీదైనా మనిద్దరం కలిసి జీవించడానికి నీకేమైనా అభ్యంతరమా ?'

ఫక్కుమని నవ్వింది సీతామహాలక్ష్మి 'ఇప్పుడా... ఈ ముసలిదిగే వయసులోనా!'

'నాకూ ఇంకా రెండేళ్ళే ఉందిలే సర్వీసు. అదికాదు పాయింటు. కనీసం మన ప్రేమ దైహికమైంది కాదనీ, నిష్కామమైందనీ నిరూపించుకునే ఈ అవకాశాన్ని ఎందుకు సద్వినియోగ పరచుకోకూడదు.'

'కరెక్టే. నా మనసులోని మాటా అదే. నువ్వేమంటావోని అలా అన్నాను. ఇన్నాళ్ళా కళ్ళలో వొత్తులేసుకు చూచున్నది నీ సాహచర్యంకోసం కాదూ!'

'హమ్మయ్య! కాలం కరుణించింది. చిలకా గోరింకల్లా కాకపోయినా కనీసం రిటైర్డు చిలకాగోరింకల్లానైనా...'

'రిటైర్డు చిలకాగోరింకలు!!!'

మరుక్షణం ఆ గది నవ్వులతో దద్దరిల్లి పోయింది. ఇంట్లోఉన్న తక్కిన పరిజనం ఏమనుకుంటారోనన్న సంకోచం ఆ నవ్వులకు లేదు.

ముప్ఫైయ్యేళ్ళ నించీ మూసి ఉంచిన మనసుఒక్కసారిగా తెరిస్తే, జరిగేదదే.

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

వి. డి. ఆర్. — తెంగవలసే

నేను ఇద్దరమ్మాయిలను పెళ్లి చేసుకున్నాను.

పైకి అనకండి. బైగమీ చట్టం పీక్కి చూస్తారు మీకు కిట్టనివాళ్లు !

అందరికన్న గొప్పవారెవరు ?

ఎవరూ తమకంటే అధికులున్నారంటే ఒప్పుకోరు.

సంసార సాగరాన్ని సక్రమంగా యీదుకొని ఒడ్డు చేరాలంటే తీసుకునే జాగ్రత్తలు ?

ఏముంటాయి ? మోసమనే పడవ ఎక్కకుండా ఉండాలి. నమ్మకమనే తెడ్డు చేతపట్టి— గృహిణి చుక్కాని కాగా పడవ సాగనివ్వాలి.

ఆర్. బి ఎస్. - గుడివాడ

స్నేహం అంటే ఎలా ఉంటుంది ?

దానికి రంగూ, రుచీ, వాసనా ఉండదు. నిజమైన స్నేహం— కష్టంలో రెక్కలు కట్టుకు వాలాలి.

నాకు కథలు రాయాలని ఉంది. విషయం దొరుకుతుంది, కాని వ్రాయలేకపోతున్నాను.

ఏం ఫరవాలేదు. ముందు కాగితం మీద పెట్టాలి. తరువాత చదివి చూసుకోవాలి. బాగాలేదనిపిస్తే తిరగ రాయాలి సోదరీ— విన లేదా ? 'అభ్యాసము కూసు విద్య'.

జె ఆర్. ఏమ్. — సికింద్రాబాదు

డబ్బు జాగ్రత్త చేయలేకపోతున్నాను. ఇదో పెద్ద బెంగగా తయారైంది నాకు.

మూర్తిగారూ, మీ నమ్మకాన్ని డబ్బులో పెట్టడం దండగ. మీ డబ్బుని నమ్మకంలో ఉంచడం ప్రధానం. ఎంత దాచానన్న ప్రశ్న రాదు. ఎంత చేయ కలనన్న నమ్మకం అదే వస్తుంది !

బి ఎస్. ఆర్. — విశాఖపట్నం

నేటి సినిమాలలో హాల్లోకూర్చుని చూసే వారికి కొత్త కోర్కెలు పుట్టుకొస్తున్నాయి. రోడ్ల మీద బ్రోకర్ల చేతుల్లో పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. దీనికి కారణం ? సినిమాలు చూపే దుర్భాగ్యులదా? తీసిన పెద్దలదా ?

ఇద్దరిదీ కాదు. మన పడిపోతున్న సంస్కారపు విలువది. డబ్బు ఎలా వచ్చినా ఫరవాలేదు అది రావడమే ప్రధానం అనుకునే, కుహనాసంప్రదాయంది. ఇదొక విష చక్రం బదర్. దీన్ని ఎప్పటికైనా యువకులే ఛేదించకలరు. ఆ రోజు ఎప్పుడొస్తుందో తెలుసా? స్త్రీని వ్యక్తిగా గౌరవిస్తూ తమ సాటి మనిషి అయిన ఆమెని అవమానించే హక్కు ఎవరికీ లేదని— యీ నూడో, అభ్యుదయ వాదులని చెప్పి కొట్టుకల్లినప్పుడు. సెక్సు ప్రదర్శనకి కాదనీ, స్త్రీ ఒక సెక్సు సింబల్ కాదు— ఆమెలో పలు వ్యక్తులు దాగి ఉన్నారనీ, అందుకే గౌరవించాలని గ్రహించినప్పుడు. కనీసం ఆ దోరణిలో ఆలోచించడం ప్రారంభించినా, ముందడుగు వేసినట్టే.

ఎస్. ఎస్. — బాపట్ల

ఈ మధ్య ఒక ప్రఖ్యాత కవయిత్రి గారిని ప్రశ్నించాను. భార్య ఎదుట పర స్త్రీతో వ్యభిచరించే భర్తను ఏం చేయాలని? ఏముంది. వదిలేయడమేనన్నారు— చాలా బాధ్యతా రహితంగా.

ఎవరిని? అని అడిగి ఉండాలి మీరు. యీ దేశపు ఆడవాళ్లు భర్త కోసం కాకపోయిన కన్న పిల్లల కోసం నోరు మూసుకొని నరకాన్ని అనుభవిస్తుంటారు !

నేను రచయిత్రిని కాను. భావాలను కథా రూపంలో అందంగా మలచడం నాకు చేత కాదు.

అభ్యాసము కూసు విద్య, అన్న బాల శిక్ష వాక్యం తెలియదా సోదరీ? ముందు కథలాగా ఆలోచించండి. తరువాతరాసి చూడండి. మొదటిసారి బాగాలేదనిపిస్తే, మళ్లీ రాయండి. అలా చేస్తే మీకు తెలిసే లోగా మీరే రచయిత్రి అవుతారు. ఆలోచనలు మాటలుగా మారాలి. అవి వెదజల్లాలి. నిజానికి మాటలు విత్తనాల్లాంటివి. ఎంత చిన్నవిత్తు అయినా, పడవలసిన భూసారంలో పడితే తప్పక మెలకెత్తుతుంది కదా? సో, రాయడం ప్రారంభించండి— మాట్లాడందే ఏ భాషా బాగా రాదు. అలాగే, రాయక పోతే, రచనా వ్యాసంగంలోకి ఎలా దిగకలరు చెప్పండి. విష్ యు గుడ్ లక్.

వి. ఎస్. ఎల్ — విజయవాడ

మీ ప్రశ్నావళి నాకెంతో నచ్చుతుంది. మీ ఫోటో పంపుతారా?

అభిప్రాయం మార్చుకుంటారని భయంగా ఉంది శ్రీ లక్ష్మి.

ఈనాటి సమాజంలో సాహిత్యంపై మీ అభిప్రాయం ?

మనకు తగినదే మనకు లభిస్తుంది.

ప్రకాష్ — విజయనగరం

ఈసారి ఎన్నికలకు పోటీ చెయ్యకూడదూ?

ఎందుకు ప్రకాష్? గుడ్డిగుర్రం తావుగా—ఎవరో ఒకరు గెలుస్తారు కదా? మనవాడెవడేనా రాకపోతాడా? అని చూస్తాను. నామినేట్ చేయకపోతాడా? అవి చూస్తా. అప్పుడెలాగో మినిస్టర్ని చేయకపోతాడా— ఆడదాన్ని కదా! మంత్రివర్గంలో నో ఆడసభ్యురాలుండాలికద. [కాని ఒక్కటే అనుమానం— నాలాంటి నోరున్నది పనికిరాదు రాజకీయాలకని. అక్కడ ఆడాళ్ళు— అలంకారప్రాయంగానే వుండాలి కాబోలునని!]

జి. జె. — నెల్లిపూడి

హార్డువర్క్, మంచితనం యీ 20వ శతాబ్దంలో ఏ నవుడికి కూడు పెట్టవంటాను. మీ రేమంటారు.

పెట్టొచ్చు— కాస్త ఆలస్యంగా. కాని ఆ లోపల మనని నిప్పైన చేసుకుని అంతా పైకెళ్తారు!

జి. ఎస్. టి. ఎస్ — తుంగభద్రాడామ్

రామలక్ష్మిగారూ అతి చాకచక్యంగా సమాధానాలు యివ్వడం మీ ఆడవారికి వెన్నతోపెట్టిన విద్య కావచ్చునా?

కాదు. కృషితో నేర్చిన విద్య అనవచ్చును.

జి. బి. ఆర్. — ఆదోని


లౌ యీజ గ్రేట్, లౌ యీజ స్వీట్, లౌయీజ గాడ్స్ గిఫ్ట్, లౌ యీజలైఫ్స్‌మస్ట్.

దెన్, వాట్‌యీజ వైఫ్? ఆల్ ఇన్ ఆల్ ?! కాదా!

టి. ఏ ఆర్. ఏమ్. — గుడివాడ

పెళ్లయిన ఏడాదిలోనే భార్యని అనుమానించి వదిలేసే భర్తను ఏమనాలి?

మంచివాడే అందాం. ఇంకో పదేళ్లు కాపురంచేసి పిల్లలు కల్గాక యీపనిచేస్తే— ఆ భార్యకి దిక్కు కూడ వుండదు కద !



ధర్మపథం — ములుసు వెంకట రమణయ్య

మహనీయుల ఔదార్యం

సమర్థ రామదాసస్వామి ఉదార స్వభావాన్ని వెల్లడిస్తూ చిన్న కథలున్నాయి. అందులో ఇది ఒకటి.

ఆయన ఒకప్పుడు తన శిష్యులతో కూడా శివాజీ చక్రవర్తిని చూడడానికి బయలుదేరాడు. ఆయనవెంటనున్న శిష్యులు దారిలో ఒక చెరకుతోటను చూచి, జిహ్వా చాపల్యం వల్ల కొన్ని చెరకు గడలను విరచి వాటిని నములుతూ రసం త్రాగసాగినారు. ఆ తోట యజమాని ధూర్తుడు. అతను పరుగెత్తుకొని వచ్చి చేతి బెత్తంతో వారి వీపులు తట్లు తేరేటట్లు కొట్టి కోపం తీర్చుకున్నాడు. శిష్యులు చేసిన పని స్వామివారికి ఆ శిష్యులతోపాటు దెబ్బలుతిన్న తర్వాతనే తెలిసింది. జరిగిన దానికి ఆయన విచారించారు. తప్పు తమ శిష్యులదే కావడంవల్ల రామదాసస్వామి మారు మాట్లాడలేదు.


ఆయన శిష్యులతో వస్తున్నారని తెలిసి ఛత్రపతి శివాజీ ప్రభువు ఘనంగా స్వాగతం ఇచ్చాడు. కొంతసేపు ఇష్టాగోష్ఠి జరిపిన తర్వాత ఆయన స్నానాదులకు ఏర్పాట్లు జరిగాయి. ఆయన స్నానానికి దుస్తులు విప్పి వేస్తున్నప్పుడు శివాజీ, గురువుగారి వీపు పై చీరని అట్లు చూచి ఆశ్చర్యపోయి కారణం అడగ్గా, ఆయన ఏమీ చెప్పలేదు. కాని, శిష్యులవల్ల జరిగినదంతా తెలిసింది.

శివాజీ ప్రభువు మండిపడి వెంటనే ఉన్న పాటున రావలెనని చెరకుతోట యజమానికి కబురు పంపాడు. అతడు భయంతో గడగడ వణకుతూ వచ్చాడు. అప్పుడు తెలిసింది అతనికి— తనచేత దెబ్బలు తిన్నవారు రామదాసస్వామి, ఆయన శిష్యులూ అని. అతడు కొయ్యబారి పోయాడు. "స్వామీ! అపరాధి వచ్చాడు. తమరు ఏమి శిక్ష విధిస్తారో విధించండి. మీ ఆజ్ఞ ప్రకారం నడుచుకుంటాను" అని శివాజీ అన్నాడు. రామదాసస్వామి "అయితే— ఇతని చెరకుతోటకు పన్ను లేకుండా చెయ్యి, అదే నేను విధించే శిక్ష" అని అన్నాడు.

అందరూ ఆశ్చర్యపడ్డారు.

చెరకుతోట యజమాని సంతోషానికి మరి మితిలేదు. వాని ధూర్తత్వాన్ని నశింపజెయ్యడానికి అదే తగిన మార్గమని స్వామి అభిప్రాయం. ఆ క్షణం నుంచి వాడు పరమ సాత్వికుడుగా మారిపోయాడు.

భిలాయి ఉక్కు కర్మాగార ఆంధ్రులు రిపబ్లిక్ దినోత్సవాలలో తయారు చేసి పెట్టిన ప్రదర్శన వేదిక. ఈ ప్రదర్శన యితర భాషలవారి మన్నన పొందింది.



రచయితలకు మనవి

స్థానికంగా వున్న రచయితలు, కార్టూనిస్టులు కూడా మా కార్యాలయానికి వచ్చి వారి రచన అందజేస్తున్నప్పుడు వాటితోపాటు స్వంత చిరునామా గల స్టాంపులంటించిన కవరు పెట్టడం అవసరం —సం.



కల్చర్

ఎం.వి.ఎస్.ఎస్. ప్రసాద్

బస్సు వేగంగా ప్రయాణిస్తోంది. నా ఆలోచనలు అంతకన్నా వేగంగా ప్రయాణిస్తున్నాయి. మనిషి మనసును మించి వేగంగా వెళ్ళే వాహనాన్ని ఊహించడం కష్టం. నాకు మొదటి నుంచి బస్సు ప్రయాణం అందులో పగటిపూట ప్రయాణం అంటే మహా చిరాకు. కాని తప్పనిసరి అయి బయలుదేరవలసి వచ్చింది. నా భార్యకి పురిటి రోజులు. పెద్దలు ఆడదానికి మొదటి కానుపు రెండవ జన్మ అంటారు. 'ఎలా ఉందో ఏమిటో' అనుకున్నాను ఒక్కసారి. మళ్ళీ నా భయానికి నాకే నవ్వు వచ్చింది. డాక్టరుగా ఎన్నో పురుళ్ళు పోయడం చూసాను. అవసరమని పిస్తే ''సి జేరియన్'' చేసి తల్లి, బిడ్డలను వేరు చేయడం కళ్ళారా చూసాను. కాని నా భార్య దగ్గరి కొచ్చేసరికి ఎందుకో చెప్పలేని అదుర్దా నా మనస్సుని ఆవహించింది. డాక్టరుగా నా మనస్సు మొద్దుబారిపోయినా ఒక భర్తగా, కాబోయే తండ్రిగా, నా హృదయంలో ఒక భాగం ఇంకా సున్నితంగా ఉందేమో!! నా దృష్టి ముందు సీట్లో కూచున్న ఇద్దరు అమ్మాయిలమీద పడింది. పరీక్షగా చూసేసరికి వాళ్ళిద్దరూ మెడికల్ స్టూడెంట్స్ అని తెలిసింది. సభ్యత కాకపోయినా నా దృష్టి మరల్చుకోవడం కోసం వాళ్ళ మాటలు వింటూ కూచున్నాను. సినిమా తారల గురించి, రాజకీయాల గురించి, క్రికెట్ గురించి, ఫేషన్స్ గురించి ఒకటేమిటి ప్రపంచంలో అన్ని విషయాల గురించి చర్చిస్తున్నారు.

ఇంతలో ఒకఅమ్మాయి—

''అటు చూడు రాధా. ఆ గళ్ళచొక్కా అబ్బాయి మనకేసి ఎలా చూస్తున్నాడో!'' అంది.

''అవునే! నేనూ గమనించాను. ప్రతినిమిషానికి ఇటు తలతిప్పి చూస్తున్నాడు. బొత్తిగా మేనర్సు లేవనుకుంటాను.''

''మేనర్సా పాడా!? ఇంటి దగ్గరనుంచి తల్లి దండ్రులు కష్టపడి డబ్బు పంపిస్తారు. వీళ్ళేమో సినిమాలకి, సిగరెట్లకి డబ్బులు తగలేసి చదువులకు సున్నా పెడతారు. ఏదో కష్టపాళ్ళ బలవంతంమీద చదువుతున్నారు గాని వీళ్ళకి అసలు ఇంట్రస్టు ఉండి ఏడిస్తేగా.''

''ఛ ఛ! మళ్ళీ ఇటే చూస్తున్నాడు. పట్టి రోగ్‌లా వున్నాడు.''

''ఏమో పాపం! ఈ రాధాదేవిగారు అంతగా ఆకర్షించారేమో ఈ ప్రబుద్ధుడిని. పాపం ఏం చేస్తాడు. విశ్వామిత్రుడంతటి వాడికే తప్పలేదు.''

''ఏయ్ శకుంతలా పిచ్చిగా వాగకు. అవునూ బస్సులో ఇంతమంది ఉన్నారని కూడా లెక్కచేయకుండా ఏమిటతని పిచ్చి వేషాలు. బస్సు ఎక్కినప్పటినించీ ఇదేవరస''

''పైకి చూడు ఎంత అమాయకుడిలా ఉన్నాడో!! ఇటువంటి వాళ్ళేనే సభ్యత, సంస్కారం అంటూ స్టేజిమీద ఉపన్యాసాలు దంచేస్తారు. రోడ్డుమీద ఆడపిల్ల కనపడితే చాలు వెకిలిగా ప్రవర్తిస్తారు.''

''అవునే! బాగా గుర్తుచేసావు. మొన్న ఇంటర్ కాలేజియేట్ ఎలక్యూషన్‌లో సభ్యత, సంస్కారం అంటూ లెక్చర్ దంచింది ఇతనే కదూ. పట్టి కల్చర్‌లెస్ బ్రూట్.''

''అంతా హిపోక్రసీ, అయినా అంత మంచివాడులా కనిపించేవాడు ఎప్పుడూ డేంజరేనే.''

''ఆ మొహంచూడు. అచ్చు సినిమాలో విలన్ పోజూ వీడూను.''

అంతవరకూ కిటికీదగ్గర మౌనంగా కూచుని ఉన్న అమ్మాయి ''శకుంతలా మీరు కాసేపు వాగడం ఆపేస్తారా. తలనెప్పి వస్తోంది'' అంది.

"తలనెప్పివస్తే నీ స్నేహితుకో సరితమ్మ తల్లీ" అంది శకుంతల అనే అమ్మాయి నవ్వుతూ.

"ఏయ్ సీ రి య స్ గా చెపుతున్నాను. హాస్టల్‌లో నీటూ తప్పదు మీ గొడవ. ఇక్కడన్నా ఊరుకుంటే బాగుంటుంది."

"చిత్తం. రాణిగారూ" అంది శకుంతల, చిన్నగా నవ్వుతూ.

"ఏమిటే సరితా !? మేము ఊరికేనే ఊకదంపుడు మాట్లాడటంలేదు. వుయ్ ఆర్ డిస్‌కసింగ్ సర్టెన్ ఇంపార్టెంట్ ప్రాబ్లెమ్స్. ఇష్టమైతే నువ్వు గాడా పార్టిసిపేట్ చెయ్. లేక తె మానెయ్. అంతేగాని విసుక్కోవడం బాగా లేదు."

"అబ్బ! ఎక్కడలేని ప్రాబ్లెమ్స్ నీకే కావాలి రాధా. కాస్త ఈ తెలివి, తెగువ చదువులో చూపిస్తే బాగుంటుంది."

"చూడు శకుంతలా సరిత నన్ను ఎలా ఏడిపిస్తోందో ! నేను మెడిసెన్‌లో ఫెయిల్ అయ్యావనేకదా చూడు ఈసారి డిస్టింక్షను తెచ్చుకోకపోతే" అంది రాధ ఉక్రోషంగా.

"ఇదిగో సరితా మీరిద్దరూ అనవసరంగా కోపం తెచ్చుకుంటున్నారు. ఇంతకీ విషయం నువ్వూ విన్నావుగా. ఆ అబ్బాయి మనకేసి అదోలా చూడడంలా !??"

"ఏమే శకుంతలా విన్నమాట అడుగుతాను కోపం తెచ్చుకోవుగా."

"కోపందేనికి !? అడుగు."

"నువ్వు అటు చూడక పోతే అతను నీకేసి చూస్తున్నాడని నీలా తెలిసింది !?"

"ఏయ్ సరితా !... చివరికి తప్పంతా మాదేనంటావా !?"

"అనను. కాని రెండు చేతులు కలిస్తే కాని శబ్దం కాదు. ఏమంటావు !"

"సరేనే ! "ఈవ్‌టీజింగ్" చార్జిమీద ఈ మధ్య తెగ అరెస్ట్‌లు జరుగుతున్నాయి. శిక్షలు పడుతున్నాయి. మరి అవి అమలు చేసే వాళ్ళంతా తెలివి లేనివాళ్ళా, నీలా ఆలోచించే శక్తి లేనివాళ్ళా!?" రాధ అందుకుంది.

"చూడు రాధా నేనొకటి చెపుతాను. మనం తల వంచుకు పోతుంటే వికిలి వేషాలు వేసే ధైర్యం నూటికో కోటికో ఒకడికి ఉంటుంది. కాని మనం చూసే ఓరచూపులు, దొంగచూపులే వాళ్ళని ఎంకరేజ్ చేస్తాయి."

కల్చర్

సంభాషణ ఆసక్తికరంగా నడుస్తోంది. నేను సీటులో కొంచెం సర్దుకు కూచున్నాను.

"నీలాంటివాళ్ళు ఉండబట్టే మన గతి ఇలా ఉంది విన్ని "లిబ్" మూవ్‌మెంట్‌లు వస్తే ఏంలాభం: అయినా మగజాతి మీద నీకే సానుభూతి తగాదే"

"మన తండ్రి, అన్న కూడా మగవాళ్ళేనే !!..."

"సరే సరితా. మరి ఆ మాటే మగవాళ్ళెందుకు అనుకోరూ అని."

"తప్పకుండా అనుకుంటారే, కానీ మనమే అలా ఆలోచించలేకపోతున్నాం. అయినా మనం 60 సెంటీమీటర్ల గుడ్డ కూడా లేని 'ఓపెన్‌నెక్' బొత్తులూ, జీన్సు వేసుకుంటూంటే ఏవడికన్నా పిచ్చి పడుతుంది."

"నువ్వు శుద్ధ పాత చింతకాయ పచ్చడివే."

"కొత్తది రుచియైనా పాతపచ్చడే ఆరోగ్యం!! మనం మన వేషభాషల్లో వెర్రి తలలు వేస్తూ ఉన్నప్పుడు మనం ఇతరుల కామెంట్స్‌కి ప్రిపేర్ అయి ఉండాలి. వాళ్ళు చేసే కామెంట్స్‌ని గాని, వాళ్ళు ఆ విధంగా కామెంట్స్ చేయడాన్నిగాని సమర్థించను. కాని వాళ్ళకా ఛాన్సు ఎందుకివ్వాలి అని."

"నమస్కారం తల్లీ. నీతో వాదించే శక్తి నాకు లేదు. నీకు బొత్తిగా విషయాలు తెలియవు. వాదించడం అనవసరం" అంది కోపంగా రాధ.

సరిత రాధకేసి ఆశ్చర్యంగామా, జాలిగాను చూసి, కిటికీ వైపుకి తల తిప్పుకుని ప్రకృతి దృశ్యాలను చూడడం మొదలు పెట్టింది.

"అయినా ఇలాంటి వాళ్ళు ఉన్నంత కాలం లాభంలేదే. ఈ మగవాళ్ళు మరీ బరి తెగించి పోతున్నారు. "కల్చర్" అన్నది అణు మాత్రం కూడా కనిపించడం లేదు ఆ ప్రబుద్ధుడిలో. ఉండు దులిపి వస్తాను" అంది రాధ.

"ఊరుకోవే. అతను ఏం చేశాడని వెళ్ళి అడుగుతాం: అతను బ్రూట్ అనుకో. మన గొప్పతనం మనం చూపించాలిగా."

నాకు మంచి కాలక్షేపంగా ఉంది. "ఓరి దుర్మార్గుడా! ఇందాకటి నుంచి వాళ్ళ

సంభాషణ దొంగచాటుగా వింటున్నావే. నీ సంస్కారం ఎక్కడ విడిచింది'' అని నా అంతరాత్మ నన్ను నిలదీసింది. నిజమే. వాది తప్పే కాదనను. కాని కొన్ని పరిస్థితులలో మన సభ్యత, సంస్కారం పక్కన పెట్టేస్తాను. ప్రస్తుతం నేను చేసిందీ అదే. నిజానికి నాకు కూడా అతని ప్రవర్తన వింతగా తోచింది. ఆరోజు అతను మాట్లాడడం నా చెవులారా విన్నాను. 'మరి ఇతని ప్రవర్తనకు అర్థమేమిటా' అని బుర్ర బద్దలు గొట్టుకున్నా అర్థం కాలేదు!!! కాని వీళ్ల మాటలు మరీ కొత్తవుగా అనిపించాయి.

ఆ అమ్మాయిల ముందు సీట్లో ఒక ముసలాయన, 10, 12 ఏళ్ళ అమ్మాయి కూచుని ఉన్నారు. ఉన్నటుండి ఆ ముసలాయన,

"ఒరేయ్ రాజా, జ్యోతికి తల తిరుగుతున్నట్టుగా ఉందిట'' అని అరిచాడు.

ఆ అబ్బాయి ఒక్క ఉదుటున లేచి వాళ్ళ సీటు దగ్గరికి పరిగెత్తాడు. ఆ ముసలాయన, అతడు ఇద్దరూ కంగారు పడడం ప్రారంభించారు. బస్సులో అందరి దృష్టి వాళ్ళమీద పడింది. ఆ పాప ఉన్నట్టుండి మెలికలు తిరిగి పోసాగింది. తల పట్టుకొని విపరీతంగా బాధపడి పోతోంది. నేను గబుక్కున లేచి వెళ్ళి ఆ పాప చేయి అందుకున్నాను. 'పల్స్' చాలా ఒడుదుడుకుగా ఉంది. డ్రైవర్ బస్సును ఆపుచేసాడు.

"ఏమయింది పాపకి'' అని అడిగాను ముసలాయన్ను ఉద్దేశించి. కాని ఆ యువకుడే సమాధానం చెప్పాడు.

"రెండు రోజాలనుంచీ జ్వరంగా ఉందండి. తల విపరీతంగా నెప్పిఅంటోంది. మొదట్లో ఏదో నాటువైద్యం చేయించామండి. కాని లాభం లేదని హాస్పిటల్‌కి తీసుకువెడుతున్నాము'' అన్నాడతను గుడ్ల నీరు కక్కుకుంటూ.

"రామాపురంలో బస్సు ఎక్కింది మీరేనా ?'' అని అడిగాను.

"అవునుసార్. మాకా ఆస్పత్రి దగ్గర. కాని-అటు వెళ్తే బస్సు ఇంకోగంట వరకూ లేదన్నారు. అదికూడా సరిగ్గా వస్తుందో రాదు. ఆలస్యం చేయడం మంచిది కాదని ఇటు బయలుదేరాం.'' ప్రయాణాలలో ఎప్పుడూ నా మెడికల్ కిట్ దగ్గరుంచు

కల్చర్

కుంటాను. అది చాలా మంచిది అయ్యింది. స్టెత్ తీసి ఆ పాపని పరీక్షించాను. తరువాత మరగపెట్టి రెడీగా ఉంచిన సిరంజ్‌తో నా దగ్గర ఉన్న ఇంజక్షను ఒకటి ఇచ్చాను. అవడం నేను స్టడీ చేయకుండా ట్రీట్‌మెంట్ ఇవ్వడం తప్పు. కాని అప్పటి పరిస్థితులలో అంతకన్నా చేయగలిగింది ఏమీ లేదు.

"మీరు డాక్టరా బాబూ !!??" అన్నాడు ముసలాయన ఆశ్చర్యంగానూ ఆనందంగానూ.

"అవునండి. పాపని ఆ సీట్లో పడుకోబెట్టి మీరు నా సీట్లోవచ్చి కూర్చోండి" అన్నాను.

"నేను నిలుచుంటాను బాబూ. మీరు కూచోండి."

"పరవాలేదు. మీరు పెద్దవారు" అంటూ నా సీట్లో ఆయనని కూచోపెట్టాను.

"పాపం ఆ బిడ్డ మనస్సు బస్సెక్కిన దగ్గర్నుంచీ కూడా స్థిమితంగా లేదండి. ఇక్కడ కూచున్నా దృష్టి పాపమీదేనండి" "అహా" అంటూ పాప చేయి అందుకున్నాను. 'పల్స్' బాగా నేఉంది. పాప మెల్లిగా నిద్రలోకి జారుకోవడం చూసి సంతృప్తిపడ్డాను.

"పరవాలేదులెండి ఇప్పుడు బాగానేఉంది. నేను అక్కడ డాక్టరుకి మిమ్మల్ని పరిచయం చేస్తాను. కంగారు పడవలసిన పనేమీలేదు. ఒకటి రెండు రోజులలో పూర్తిగా కోలుకుంటుంది." ఆ యువకుడి కళ్ళల్లో కృతజ్ఞతా పూర్వకమైన అశ్రువులు కనిపించాయి.

"చాల థేంక్సు డాక్టరుగారూ. మీ మేలు ఈ జన్మలో మరవలేను." అన్నాడు చేతులు జోడిస్తూ.

"నోనో! నేను చేసిందేముంది !? ఏదో సమయానికి దగ్గర ఉన్న ఇంజక్షను ఇచ్చానంతే. బైడిబై డాక్టర్ సుకుమార్ అని స్పెషలిస్టు ఉన్నాడు. ఆయన దగ్గరికి వెడదాం. నేను కూడా వస్తాను."

"మా తల్లి తండ్రి దాని చిన్నప్పుడే పోయారండి. నా చిన్నారి చెల్లాయి లేకపోతే నేను బతకలేనండి" అతని కంఠం బొంగురుపోయింది.

"నోనో! దేరీస్ నథింగ్ టు వర్రీ షివిల్ బి పెర్‌ఫెక్ట్లీ ఆల్‌రైట్"

"మీరు నా సీట్లో కూచోండి డాక్టర్" అన్నాడతను.

"పరవాలేదు. నేను పాపని చూస్తూ ఉంటాను. మీరేమి గాబరా పడకండి. మీ సీట్లో వెళ్ళి కూచోండి" అంటూ పక్కన ఉన్న రాడ్‌కి ఆనుకుని నిలబడ్డాను.

శకుంతల, రాధ అనే అమ్మాయిల మొహంలో కత్తివాటుకి నెత్తురు చుక్కలేదు. సహజం.

సరిత, "మాడవేరాధా, సభ్యత, సంస్కారం అని లెక్చరు దంచావే. ఇప్పుడు తెలిసింది మీలో "కల్చర్" ఎంతుందో. నాగరికత, సంస్కృతి లాంటి ఏ ఒక్కరి సొంతం కావని తెలుసుకోండి. రేపు మీరు డాక్టర్లు కాబోతున్నారు. కొంచెం విశాలంగా ఆలోచించడం నేర్చుకోండి" అంది కోపంగా. నిజం చెప్పాలంటే నా మనస్సులో ఉన్న మాట సరిత చెప్పింది. బస్సు బయలుదేరింది.

ఆ పాపని హాస్పిటల్‌లో చేర్పించి, నేను ఇంటికెళ్ళేసరికి మా మరదలు విద్యను చూస్తూ గేటు దగ్గరఉంది. "హలో బావా. ఏమిటి ఇంత ఆలస్యం ? ! కంగ్రాట్యులేషన్స్ !! ఆడపిల్ల" అంది నవ్వుతూ.

"థాంక్యూ" అన్నాను లోపలికినడుస్తూ. "పుట్టింది 'సరిత'లా అవుతుందో లేక 'రాధ'లా అవుతుందో" అనుకున్నాను మనస్సులో.

సామ్యం

సంఘం నిలకడకు
చట్టం అవసరం—
మనిషి మనుగడకు
మనిషి అవశ్యకం—
సంఘ విద్రోహులను
అణచలేని చట్టం,
మతవరాలను పొర్మదోలలని
వేసుకున్న ప్యానువ ట్టిది;
మనిషి మనిషిని దోచుకునే ఆశ
మంచం తెరలను పట్టి
వ్రేలాడుతున్న దోమలాంటిది.

— సూర్యప్రకాష్

అవీ ఇవీ అన్నీ

శ్రీ రంగనాధ శతకము

రచన : శ్రీ వల్లభనేని కాశీవిశ్వనాధం. 24 పేజీలు వెల : తెలియదు. ప్రతులకు : ప్రజాప్రచురణలు ఏలూరు.

"గ్రంథ చౌర్యాలు"

"గ్రంధ చౌర్యాలు జాగ్రత్త దుర్గానంద" అన్న పుస్తకం మా కార్యాలయం చేరింది. వెల : మూడు రూపాయలు. ప్రతులకు: సాహిత్యనవపంథ 7—7—7 గుట్టలబజారు, ఖమ్మంకి వ్రాయవచ్చును.

వసంత వల్లరి

గేయసంపుటి. రచన : శ్రీ వారణాసి వెంకటావు. 96 పేజీలు, వెల : 5 రూపాయలు. ప్రతులకు : ప్రశాంతి పబ్లిషర్స్, కేరాఫ్ శ్రీ జి. కృష్ణమోహన్, పున్నమ్మతోట, విజయవాడ—10.

శ్రీరామచంద్ర, శ్రీవెంకటేశ్వర స్తోత్రములు

రచన : శ్రీ అన్నంభొట్ల వేంకటసూర్యనారాయణ. 16 పేజీలు, వెల : తెలియదు. ప్రతులకు : రచయిత పేర 67, ఎస్. బి. ఐ. స్టాఫ్ కాలనీ, న్యాయకారం, గాంధినగర్, హైదరాబాద్— 500380.



అడ్వర్టయిజింగ్ ఏజన్సీస్ అసోసియేషన్‌కు అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ ఎస్. ఆర్. అయ్యర్. (మేనేజింగ్ డైరెక్టర్, ఒజిల్వి బెన్సన్ అండ్ మాదర్ ప్రై. లిమిటెడ్)

ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ యితర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ—520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరు మీద శీర్షిక పేరు పేర్కొవడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి— హామీ పత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు మంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని తిప్పి పంపబడాలని కోరుకునే వారు— వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్లు అంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం విచారించడం మంచిది. రచనల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు కాని—తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయవలసివస్తే రచయితలు— రచన పేరు— అది పంపిన తేదీ, వివరంగా వ్రాయండే, వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ అంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతి కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి.

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్ల కవర్సుపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ కార్టూన్ల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పడ్డ' వారికి తప్ప తతిమ్మా అందరికి; అవి పడ్డ "ప్రతు"లను— కాలక్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు టపాలో పోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు. సం.



అవీ...ఇవీ...అన్నీ

ఓం శ్రీ సాయిబాబా

రచన, ప్రచురణ : శ్రీ అన్నంభొట్ల వేంకట సూర్యనారాయణ. 76పేజీలు, వెల: 5రూపాయలు. ప్రతులకు : రచయిత పేర 67, ఎస్. బి. ఐ. స్టాఫ్‌కాలనీ, న్యూబకారం, గాంధినగర్, హైదరాబాద్—500380.

కలిసి వచ్చిన కలిమి

పిల్లల కథలు. రచన : శ్రీ నరిసేపల్లి లక్ష్మీనారాయణ. 50 పేజీల, వెల 2 రూ.లు. ప్రతులకు: రచయితపేర, 15/265 రోషన్న వీధి, గుంతకల్లు—2కి వ్రాయాలి.

ఈ కథకు ముగింపు లేదు

కథా సంకలనం. రచన : శ్రీమతి బాలాంత్రపు శారదారావ్, 52 పేజీలు. ఈ పుస్తకంలో మొత్తం 6 కథలు ఉన్నాయి. వెల : 5 రూ.లు, ప్రతులకు:. తెలుగు వెలుగు ప్రచురణలు, అమలాపురం, తూ. గో. జిల్లా.

కలం గీసిన చిత్రాలు

మెదకు మండల రచయితలసంఘం వారు ప్రచురించిన సంకలనము. ఇందులో వివిధ రచయితలు వ్రాసిన 27 కవిత లున్నాయి. 48 పేజీలు, వెల : 2 రూ.లు. ప్రతులకు: మెదక్ మండల రచయితల సంఘం, సదాశివపేట— 502291.

విద్యార్థి నీతిమాల.

పద్యకావ్యం. రచన: శ్రీ డి. సుబ్రహ్మణ్యం. 34 పేజీలు, వెల రు: 1—25 పై.లు. ప్రతులకు రచయితపేర, టీచరు, కుప్పసపల్లి, కడవనత్తం పోస్టు, పలమనేరు తాలూకా, చిత్తూరుజిల్లాకు వ్రాయాలి.

కొత్త దోమల మందు

రిపెల్లా 70, అని దోమలనుపారద్రోలే "స్ప్రే" మందు మాత్రలను, హెర్రింజర్—పూనా కంపెనీ వారు మార్కెట్‌లోకి విడుదలచేశారు. శ్రీ సుఖాత్మే అనే క్రిమికీటకశాస్త్రవేత్త దీన్ని, క్రోచెల్లా—70 అనే మరో బొద్దెంకల మందునుకూడా తయారు చేశారు. వీటికి మంచి సువాసన కూడా ఉంటుంది.


ప్రపంచ పుస్తక ప్రదర్శన

నేషనల్ బుక్‌ట్రస్టు [ఇండియా] వారు ఏర్పాటు చేస్తున్న 4వ ప్రపంచ పుస్తక ప్రదర్శన ఫిబ్రవరి 29 నుంచి మార్చి 9 వరకూ న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరుగుతుంది. దేశవిదేశాల ప్రతినిధులు ఇందులోపాల్గొంటారు. ప్రత్యేకఆకర్షణలలో పిల్లల పుస్తకాలు కూడా ఉంటాయి. సెమినార్లు, సింపోజియంలు, వర్క్‌షాప్‌లను నిర్వహిస్తారు. ●

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street
Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.

బొమ్మల మహాభారతం — అజ్ఞాత వాసం — మండపాక సీతారామాంజనేయులు

(గత సంచిక తరువాయి)




నాన్నారి కారు నేనే రిపేర్ చేసేశా.
టింకూలాంటి బాబు మీకు ఉన్నప్పుడు మురికి బట్టలు ఒక నిత్య సమస్య. అయినా ఫరవాలేదు. రీగల్ యిచ్చే శక్తివంతమైన నురుగు ఎంతటి మురికినైనా మటుమాయం చేస్తుంది.
Regal
DETERGENT CAKE
రీగల్‌కు గల అధిక నురుగునిచ్చే శక్తి బట్టలలోనికి చొచ్చుకొనిపోయి ఎంతటి మురికినైనా తొలగిస్తుంది. రీగల్‌కు గల అధిక తెల్లదనాన్నిచ్చే శక్తి మీ బట్టలను తళతళలాడే తెలుపుతోను, వెలుగుతోను మెరిసేలా చేస్తుంది. రీగల్‌కు గల పొదుపు శక్తి ఏ యితర డిటర్జెంట్ సబ్బుకన్న ఎక్కువ ఉతుకులు యిస్తుంది. రీగల్‌ను మీ కుటుంబపు డిటర్జెంట్ సబ్బుగా చేసుకోండి.
రీగల్
ఇండియాలో అత్యధిక శక్తిగల డిటర్జెంట్ బట్టల సబ్బు
Rediffusion/DIL/1002 TL